



# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com






సంపుటి : 19 | సంచిక : 02 | వెల : 4 | శనివారం 14 డిసెంబర్ 2024 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12




# నిధుల విడుదలలో కేంద్రం చొరవ చూపాలి

● పెండింగ్ లో ఉన్న రూ. 1800 కోట్లు తక్షణమే ఇవ్వండి ● ఏపీ నుండి వచ్చే రూ.408 కోట్లను ఇప్పించండి ● రూ. 2,547.07 కోట్ల రికవరీ ఆదేశాలు ఏకపక్షంగా ఉన్నాయి ● మరోసారి సమీక్షించి కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలి ● నిర్మలా సీతారామన్‌ను కోరిన సీఎం రేవంత్ రెడ్డి ● తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని వినతి ● కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ

**న్యూఢిల్లీ,డిసెంబర్13:** తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని కేంద్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులను కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో కేంద్రం చొరవ చూపాలని సీఎం ప్రత్యేకంగా కేంద్రాన్ని కోరారు. రాజస్థాన్ పర్యటన పూర్తి చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు.

మిగతా 2లో...

# అల్లు అర్జున్ అరెస్ట్



**/హైదరాబాద్,డిసెంబర్ 13:** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్టు అయ్యారు. పుష్ప 2 సినిమా బెన్ ఫిట్ షో సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో ఓ మహిళ మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆమె కుమారుడు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై సంధ్య థియేటర్ ఓనర్, అల్లుఅర్జున్ పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటికే సంధ్య థియేటర్ ఓనర్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. తాజాగా అల్లుఅర్జున్ ను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం ఆయనను చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో స్టేషన్ వద్ద భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు, తనపై నమోదైన కేసును కొట్టివేయాలని ఇటీవల అల్లుఅర్జున్ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

# ఫార్ములా ఈ-కారు రేసు నిర్వహణలో కేటీఆర్‌పై అవినీతి ఆరోపణలు

● కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ ఆమోదం



**/హైదరాబాద్,డిసెంబర్ 13:** తెలం గాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకోనుంది. ఫార్ములా ఈ-కారు రేసులో అవినీతి ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. దీంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఆయనను విచారించేందుకు సన్నద్ధం అవుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ వేదికగా గతేడాది ఫిబ్రవరిలో ఫార్ములా ఈ-కారు రేస్ జరిగిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఫార్ములా ఈ-కారు రేసు నిధుల కేటాయింపులలో భారీ అవినీతి జరిగినట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ సంస్థ ఏసీబీకి ఫిర్యాదు చేసింది. దీంతో ఈ కేసులో ఇప్పటికే ఉన్న ఇద్దరు పురపాలక శాఖ అధికారులతో పాటు అప్పట్లో

మిగతా 2లో...



వివరాలు 2లో

# రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదు

● ఎందరో మహానుభావుల అనుభవసారం

● నెహ్రూ పేరునే ఎన్నటికీ చెరిపేయలేరు

● లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చలో ప్రియాంక

# అల్లు అర్జున్ అరెస్టు ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనం: కిషన్‌రెడ్డి




**/హైదరాబాద్,డిసెంబర్ 13:** సినీ హీరో అల్లు అర్జున్ అరెస్టు ప్రభుత్వ బాధ్య తారాహిత్యానికి నిదర్శనమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు సంబంధిత అధికారులకు ముందుగానే సమాచారం ఇచ్చినప్పటికీ అరెస్టు చేయడం ఉద్దేశపూర్వకంగా జరిగినట్లు అర్థమవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమ వేదిక వద్ద భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసులదని, కానీ అది చేయకుండా వ్యక్తిగతంగా అల్లు అర్జున్‌ను టార్గెట్ చేయడం సరికాదని అన్నారు. రాష్ట్రంలో సినీ నటులను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేస్తున్నార నేది మరోసారి నిరూపితమైందని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ అరెస్టును, పాలకుల అధికార దుర్వినియోగాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నానని అన్నారు. **అల్లు అర్జున్ అరెస్టులో పోలీ సుల తీరు దారుణం: బండి సంజయ్...**

మిగతా 2లో...

# మోహన్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురు

● ముందస్తు బెయిల్ పిటిషన్ వాయిదా

● జర్నలిస్టుపై దాడి ఘటనలో కేసు నమోదు



**/హైదరాబాద్,డిసెంబర్ 13:** నటుడు మోహన్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురైంది. జర్నలిస్టుపై దాడి ఘటనలో మోహన్‌బాబు వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయ స్థానం తిరస్కరించింది. జల్‌పల్లిలోని మోహన్ బాబు ఇంటి వద్ద జరిగిన ఘర్షణపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ కేసులో పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా, తనను అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ఆయన పిటిషన్ వేశారు. అయితే మోహన్‌బాబు అభ్యర్థనను ఉన్నత న్యాయస్థానం తిరస్కరించింది. పిటిషన్‌పై తదుపరి విచారణను న్యాయస్థానం గురువారానికి వాయిదా వేసింది.

# తెలుగు రాష్ట్రాల్లో చంపేస్తోన్న చలి పులి

## తగ్గిన ఉష్ణోగ్రతలు.. వణుకుతున్న జనం



**/హైదరాబాద్,డిసెంబర్ 13:** తెలుగు రాష్ట్రాలనూ మంచు ముంచేస్తోంది. చలితీవ్రత రోజురోజుకు పెరుగుతుంది. అటు దట్టమైన మంచుతో వాహనాలు, విమానాల రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో భారీగా పొగ మంచు కురు స్తోంది. పొగమంచుతో విమానాల రాకపోకలపై ప్రభావం పడుతోంది. బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ వెళ్లే విమానాలు ఆలస్యం అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో పొగమంచు ప్రభావం రోజురోజుకీ ఎక్కువవుతోంది. ఇక మంచు ఎక్కువగా ఉండటంతో విమానాల రాకపోకలకు సైతం ఆటంకం కలుగుతోంది. ఆదిలాబాద్, అల్లూరి జిల్లాల్లో కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రెండు రాష్ట్రాల్లోనూ కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువగా నమోదయ్యాయి. అటు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగులలో అత్య ల్పంగా 10 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాను న్న రోజుల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో

మిగతా 2లో...




# ఎర్రకోటను అప్పగించాలని మొఘల్ వారసుల పిటిషన్

● పిటిషన్‌ను కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ,డిసెంబర్13:** ఎర్రకోటను తమకు అప్పగించాలని కోరుతూ మొఘల్ వారసులు వేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ఎర్రకోటను తమ పూర్వీకులు నిర్మించారని, దానిని ప్రభుత్వం తమకు ఇచ్చేయాలంటూ మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్-2 మునిమనుమడి భార్య సుల్తానా బేగం ఢిల్లీ హైకోర్టులో 2021లో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు దానిని కొట్టివేసింది. గతంలో బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ తమ పూర్వీకుల నుంచి అక్రమంగా తీసుకున్న ఎర్రకోటను తమకు అప్పగించాలని అందులో పేర్కొన్నారు. మొదటి స్వాతంత్ర్య యుద్ధం అనంతరం మొఘలుల ఆస్తులు, ఎర్రకోట వంటి కట్టడాలను బ్రిటిష్ వారు ఆక్రమించుకున్నారని, దీంతో దేశం విడిచి వెళ్లిపోయిన నాటి మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్-2 1862లో మృతి చెందినట్లు పిటిషన్‌లో తెలిపారు.

మిగతా 2లో...

# భారత రాజ్యాంగం ప్రతీ పౌరుడికి దిక్సూచి : రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్



వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నిధుల విడుదలలో కేంద్రం చొరవ చూపాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రధానంగా తెలంగాణ నిధులు, రైల్వే ప్రాజెక్ట పూర్తి, పలు అంశాలపై సీఎం రేవంత్ సుధీర్ఘ చర్చలు జరిపారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ కాగా, పెండింగ్ లో ఉన్న రైల్వే ప్రాజెక్ట్ లపై సీఎం చర్చించారు. అందులో కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, వికారాబాద్ – కృష్ణ స్టేషన్ల మధ్య పూర్తిగా రైల్వే శాఖ వ్యయంతో నూతన రైలుమార్గం నిర్మించాలని కోరారు.అనంతరం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తో భేటీ కాగా కీలక అంశాలపై చర్చ సాగింది. వెనక బడిన జిల్లాలకు పునర్విభజన చట్ట ప్రకారం ఇవ్వాల్సిన నిధులను వెంటనే తెలంగాణకు విడుదల చేసేలాచూడాలని కేంద్ర మంత్రికి సీఎం సూచించారు. నాలుగేళ్ల నుండి పెండింగ్‌లో ఉన్న రూ. 1800 కోట్లు తక్షణం విడుదల చేయా లన్నారు. ఉమ్మడి సంస్థల నిర్వహణ వ్యయం రూ.408 కోట్లను ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పించాలని కేంద్రాన్ని కోరారు.విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య రుణాల పంపిణీ విషయంలో తెలంగాణ నుండి ఏకపక్షంగా రూ. 2,547.07 కోట్ల రికవరీకి కేంద్రం ఏకపక్ష ఆదేశాల పై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు సీఎం. అలాగే ఈ విషయంలో మరోసారి సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలని వినతి పత్రాన్ని కూడా సీఎం అందజేశారు. అయితే కేంద్రాన్ని సీఎం కోరగా, సానుకూల స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా తెలంగాణ పట్ల వివక్షత చూపకుండా, రాష్ట్రానికి రావాల్సిన నిధులు త్వరితగతిన అందేలా చూడాలని సీఎం కోరారు.

## ఫార్ములా ఈ-కారు రేసు నిర్వహణలో కేటీఆర్‌పై అవినీతి ఆరోపణలు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేఖ రాసింది. స్పందించిన ప్రభుత్వం ఇద్దరు అధికారులపై విచారణకు అనుమతించింది. అలాగే ప్రజా ప్రతి నిధిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు కోసం అనుమతి ఇవ్వాలని గవర్నర్‌ను కోరింది. దీనిపై న్యాయ సలహా మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కేటీఆర్‌ను విచారించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

## తెలుగు రాష్ట్రాల్లో చంపేస్తోన్న చలి పులి

(మొదటి పేజీ తరువాయి)

కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.ఉత్తర, ఈశాన్య భారతం మీదుగా వీస్తున్న గాలుల ప్రభావంతో రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాసులను చలి వణికిస్తోంది. రోజురోజుకూ పడిపోతున్న ఉష్ణోగ్రతల కారణంగా జిల్లా వ్యాప్తంగా మంచు కమ్మేసింది. ఆదిలాబాద్‌లో కనిష్ఠంగా 7.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. చలికి తోడు గాలులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మరోవైపు హైదరాబాద్‌లో చలిపంజా విసురుతోంది. దీంతో నగర వాసులు బయటకు వచ్చేందుకు వణుకుతున్నారు.. ఉదయం 9 దాటినా చలి తీవ్రత కొనసాగుతోంది.

## ఎర్రకోటను అప్పగించాలని

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. తమ ఆస్తిని తిరిగి ఇప్పించాలని కోరారు. ఆస్తిని తమకు అప్పగించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేకుంటే అందుకు పరిహారం ఇప్పించాలని కోరారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం... ఆమె అప్పీల్‌ను తోసిపుచ్చింది.

## భారత రాజ్యాంగం ప్రతీ పౌరుడికి దిక్సూచి : రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 13: భారతరాజ్యాంగం ప్రతి పౌరుడికి ఒక దిక్సూచి అని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా పార్లమెంట్‌లోని ఉభయ సభల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక చర్చ జరగనున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా లోక్‌సభలో శుక్రవారం ఉదయం జీరో అవర్ ముగిసిన తర్వాత చర్చ ప్రారంభమైంది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దిగువ సభలో రాజ్యాంగంపై చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. దేశాన్ని ఐక్యంగా, ప్రజాస్వామ్యంగా, స్వావలంబనగా ఉంచేందుకు రాజ్యాంగం ఓ రోడ్‌మ్యాప్‌గా ఉపయోగపడుతుందని తెలిపారు.

# అల్లు అర్జున్ అరెస్టు ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనం:కిషన్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ నటుడు అల్లు అర్జున్ అరెస్టు సందర్భంగా పోలీసులు వ్యవహరించిన తీరును కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా ఖండించారు. ఎక్స్ వేదికగా ఆయన శుక్రవారం ఈ అరెస్టును ఖండిస్తూ బట్టలు మార్చుకోవడానికి సమయం ఇవ్వకుండా బెడ్ రూమ్ నుంచి నేరుగా అరెస్టు చేసి తీసికెళ్లడాన్ని ఆయన తప్పుబట్టారు. ఒక జాతీయ అవార్డు గ్రహీతను, ప్రముఖ హీరో పట్ల ఈ రకంగా అమర్యాదగా వ్యవహరించి అవమానించి అగౌరవపరిచిన తీరు ఎంత మాత్రం సమర్థనీయం కాదని అన్నారు. తన నటనతో భారతీయ సినిమాకు ప్రపంచ గుర్తింపు తెచ్చిన ఓ నటుడు పట్ల పోలీసులు మర్యాదగా వ్యవహరించి ఉండాల్సిందని తెలిపారు. సంధ్య థియేటర్లో జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ మరణించడం చాలా దురదృష్టకరం, అయితే ఇది భారీ జనసందోహాన్ని నిర్వహించడంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని మాత్రమే ఈ ఘటన నొక్కి చెబుతుందని తెలిపారు. ఇందుకు ప్రభుత్వం, పోలీసులే బాధ్యత వహించాలన్నారు. **తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ తప్పు లేదు: రాజాసింగ్...** తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ తప్పు లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆత్మపరిశీలన చేసుకోవాలని గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ వ్యాఖ్యానించారు.. అల్లు అర్జున్ అరెస్ట్‌పై ట్విట్టర్ వేదికగా స్పందించిన రాజాసింగ్ ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేశారు. ఈ విషాదకరమైన తొక్కిసలాట ఘటన పోలీసు శాఖ వైఫల్యమేనని, జాతీయ అవార్డు గెలుచుకున్న అల్లు అర్జున్ కాదని అన్నారు. అలాగే అల్లుఅర్జున్ తన విజయాలతో తెలుగు రాష్ట్రాలకు ఎనలేని గర్వం తెచ్చారని తెలిపారు. ఆయన నేరుగా బాధ్యత వహించని దానికి అతనిని జవాబుదారీగా ఉంచడం అన్యాయం, అసమంజసమైనదని వ్యాఖ్యానించారు.

# రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదు

- ఎందరో మహానుభావుల అనుభవసారం
- నెహ్రూ పేరునే ఎన్నటికీ చెరిపేయలేరు
- లోక్‌సభలో రాజ్యంగంపై చర్చలో ప్రియాంక

న్యూఢిల్లీ,డిసెంబర్13: భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరుగుతోంది. జమిలిపైనా ప్రభుత్వం ముందుడుగు వేయడంతో వాడీవేడీగా చర్చ సాగింది. ఎందరో మహానుభావుల అనుభవ సారం మన రాజ్యాంగం అని అన్నారు. ఇందులో విపక్షాల తరపున కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా చర్చను ప్రారంభించారు. ఎంపీగా ఇటీవలే పార్లమెంట్‌లో అడుగుపెట్టిన ఆమె.. లోక్‌సభలో ప్రసంగం చేయడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార భాజపా, ఆరెస్సెస్‌పై విమర్శలు చేశారు. రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదని ఆర్ఎస్ఎస్‌ను ఉద్దేశించి దుయ్యబట్టారు. భాజపా ఎల్లప్పుడూ గతం గురించే మాట్లాడుతుంది. కానీ, దేశ ప్రగతి కోసం ఇప్పుడేం చేస్తున్నారో వారు మాట్లాడాలన్నారు. దేశంలో జరిగే అన్నిటికీ నెహ్రూనే కారణమా? నెహ్రూ పేరును, ఆయన ప్రసంగాలను మీరు పుస్తకాల నుంచి తొలగించగలరేమో.. కానీ, స్వతంత్య్ర పోరాటంలో, జాతి నిర్మాణంలో ఆయన పాత్రను చెరిపేయలేరు‘ అని ప్రియాంక కౌంటర్ ఇచ్చారు.. ఈ సందర్భంగా 2017లో జరిగిన ఉన్నావ్ అత్యాచార ఘటనను ఆమె ప్రస్తావించారు. ఇలాంటి ఘటనల్లో బాధితులకు పోరాడే హక్కును రాజ్యాంగమే కల్పించిందన్నారు. ఈ సందర్భంగా అదానీ వ్యవహారంపై కాంగ్రెస్ ఎంపీ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ‘ఒక్కరిని కాపాడటం కోసం 142 కోట్ల మంది భారతీయుల ప్రయోజనాలను విస్మరిస్తున్నారు. సంపద, రోడ్లు, పోర్టులు, గనులు అన్నీ ఆయనకే ఇస్తున్నారు‘ అని మండిపడ్డారు. ప్రజల తరఫున పోరాడే ప్రతిప క్షాల గళాన్ని అణచివేసేందుకు తప్పుడు కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేసి విపక్ష నేతలపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఇతర దేశాలతో పోలిస్తే మన స్వాతంత్య్ర పోరాటం ప్రత్యేకమైనది. సత్యం, అహింస అనే పునాదులపైనే మనం పోరాడాం. మన స్వాతంత్య్ర ఉద్యమం ప్రజాస్వామ్య గళం. దాన్నుంచి ఉద్భవించినదే రాజ్యాంగం. ఇది కేవలం డాక్యుమెంట్ కాదు.. అంబేడ్కర్, మౌలానా ఆజాద్, రాజగోపాలచారి, నెహ్రూ వంటి ఎంతోమంది నేతలు ఎన్నో ఏళ్ల పాటు తమ జీవితాలను అంకితం చేసి దీన్ని రూపొందించారు. ప్రజా హక్కులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తే శక్తిని రాజ్యాంగం మనకు



కల్పించింది. ఇది దేశ ప్రజలను కాపాడే ’సురక్షా కవచం’లా ఉంది. అయితే దీన్ని బద్దలుకొట్టేందుకు అధికార ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసింది. గత పదేళ్లలో ఈ రక్షణ కవచాన్ని బలహీనపర్చింది. లేట్రల్ ఎంట్రీ, ప్రైవేటీకరణ వంటి చర్యలతో రిజర్వేషన్లను బలహీనపర్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీ వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చాలని ఎన్డీయే భావించింది. అది జరగకపోవడంతో ఆ ప్రతిపాదనలపై వెనక్కి తగ్గింది. ఇది సంవిధాన్.. సంఘ్ రూల్ బుక్ కాదు‘ అని కాంగ్రెస్ ఎంపీ దుయ్యబట్టారు. కులగణన జరగాలని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని తెలిపారు.

# చేసే పనులన్నీ చేసి అధికారులను బలపశువు చేస్తున్నారు

- రేవంత్‌రెడ్డి నిజస్వరూపం ప్రజలకు తెలిసిపోయింది
- రైతులంటే కాంగ్రెస్ గౌరవం లేదు : మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్,డిసెంబర్ 13: రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి గౌరవం లేదని, అందుకే దాడులు, అక్రమ అరెస్టు పనులన్నీ రహస్యంగా చేయించి, ఇప్పుడు కెమెరాల ముందు దొరికిపోగానే అధికారులను బలిపశులను చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. నీ నిజ స్వరూపం రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ తెలిసిపోయిందని తెలిపారు. భూమి ఇయ్యను అన్నందుకు గిరిజన రైతులను జైలు లో పెట్టడం ఓకేనట.. జైలులో వారిని చిత్రహింసలు పెట్టడం ఓకేనట.. వారి కుటుంబసభ్యులను అర్ధరాత్రి ఇండ్ల మీద దాడిచేసి భయపెట్టడం, బెదిరించడం ఓకేనట.. నెల రోజులుగా వారికీ చెయ్యని నేరానికి బెయిల్ కూడా రాకుండా అడ్డుపడటం ఓకేనట.. గుండె జబ్బుతో ఉన్న పేషెంటుకు బేడీలు వేయించటం కూడా ఓకేనట అని కేటీఆర్ విమర్శించారు. చేసే దరిద్రపు పనులన్నీ రహస్యంగా చేయించి, ఇప్పుడు కెమెరాల ముందు దొరికిపోగానే అధికారులను బలిపశులను చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. నీ



నిజ స్వరూపం రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ తెలిసిపోయిందని తెలిపారు. ఇకనైనా క్షమాపణలు చెప్పి కేసులు రద్దు చేయాలని, రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లగచర్ల ఘటనలో రిమాండ్ అయిన హీర్యానాయక్‌కు కంది జైలులోనే బుధవారం మధ్యాహ్నం స్వల్పంగా గండెనొప్పి వచ్చింది. దీంతో జైలు వైద్యులు పరీక్షలు చేశారు. అక్కడే ఈసీజీ తీసి చికిత్స కోసం బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ వైద్యశాలకు తరలించారు. సంగారెడ్డి దవాఖానలో ఈసీజీ ఇతర పరీక్షలు చేసిన వైద్యులు మందులు రాసి పంపించారు. బుధవారం రాత్రి మరోమారు హీర్యానాయక్‌కు గండెనొప్పి రావటంతో తిరిగి సంగారెడ్డి దవాఖానకే తీసుకురాగా వైద్యులు చికిత్స చేసి పంపించారు. గురువారం ఉదయం హీర్యానాయక్ గండెనొప్పితో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. జైలు సిబ్బంది అతడిని అంబులెన్స్‌లో కాకుండా జైలు వాహనంలోనే చేతికి బేడీలు వేసి సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తీసుకొచ్చారు. సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్‌కుమార్ నేతృత్వంలో వైద్యులు అశోక్, మజీద్‌ఖాన్ ఈసీజీ, 2డీ ఈకో పరీక్షలు చేయగా ఆసమయంలోనూ రైతుకు బేడీలు తీయలేదు. పరీక్షలు ముగిసిన తర్వాత మెరుగైన చికిత్స కోసం పంజాగుట్టలోని నిమ్స్‌కు తరలించాలని సూపరింటెండెంట్, వైద్యులు నిర్ణయం తీసుకున్నారు. హీర్యానాయక్ చాలారోజులుగా ఛాతి నొప్పితో బాధపడుతున్నట్టు వైద్యులు తెలిపారు. 2డీ ఈకో పరీక్ష చేయగా గుండె బలహీనంగా ఉన్నట్టు గుర్తించామని చెప్పారు. సంగారెడ్డిలో కాథల్యాబ్ లేనందున నిమ్స్‌కు రిఫర్ చేయాలని నిర్ణయించినట్టు వివరించారు. అండర్ ట్రయల్‌లో ఉన్న ఖైదీలకు సంకెళ్లు వేయ వద్దని గతంలో కోర్టులు చెప్పినా అవేమీ పట్టించుకోండా కంది సెంట్రల్ జైలు పోలీసులు హీర్యానాయక్‌కు సంకెళ్లు వేసి దవాఖా నకు తరలించటం తీవ్ర విమర్శలకు దారితీసింది. జైలు అధికారుల తీరును గిరిజన, రైతు సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

# హైడ్రాతో స్థానికుల్లో ఆందోళన

- చావులకు రేవంత్‌రెడ్డి బాధ్యుడు : కేటీఆర్



హైదరాబాద్, డిసెంబర్ 13: మూసీ పరివాహక ప్రాంతంలో కూల్చివేతల భయంతో ఆటో డ్రైవర్ రవీందర్ హఠాన్మరణం చెందిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చావుకు కారణం నువ్వు.. నీ హైడ్రా బుల్డోజర్లు కారణం కాదా అని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. హైడ్రాతో పేదల్లో భయం నింపింది.. పేదల గూడులను కూల్చమన్నది నువ్వు కాదా అని నిలదీశారు. డీపీఆర్ లేదంటూనే ఇళ్ల మీద మార్కింగ్‌లు వేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది నువ్వు కాదా అని సీఎం రేవంత్‌రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. బుచ్చమ్మ అకాల మరణానికి బాధ్యుడివి నువ్వే.. రవీందర్ గుండెను ఆపింది నీ హైడ్రా బుల్డోజర్లే అని మండిపడ్డారు. అమాయకులను బలితీసుకుని.. వారి బతుకులను ఛిద్రం చేసి, వాళ్ల కుటుంబాలను చిన్నాభిన్నం చేసి, వారి గుండెలను ఆపేసిందన్నారు. తన ఇంటిని కూల్చివేస్తారని దిగులు చెందిన ఆటోడ్రైవర్ గుండెపోటుతో మృతి చెందిన ఘటన రామంతాపూర్‌లో చోటు చేసుకున్నది. బాధితుల కథనం ప్రకారం.. రామంతాపూర్ లక్ష్మీనారాయణకాలనీకి చెందిన రవీందర్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మూసీ కూల్చివేతల్లో భాగంగా తమ ఇంటిని కోల్పోతామని కొద్దిరోజులుగా దిగాలుగా ఉన్నట్టు కుటుంబసభ్యులు తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యేతో సహా నలుగురికి ఈడీ నోటీసులు



/హైదరాబాద్, డిసెంబర్ 13: భూదాన్ భూముల వ్యవహారంలో ఓ మాజీ ఎమ్మెల్యే సహా నలుగురుకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16న విచారణకు రావాలంటూ అందులో పేర్కొంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్‌కుమార్‌ను ఈడీ ఇప్పటికే విచారించిన విషయం తెలిసిందే. తాజాగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేతోపాటు వంశీరాం బిల్డర్స్ సుబ్బారెడ్డి, మరో ఇద్దరికి నోటీసులు ఇచ్చింది. ఐఏఎస్ అమోయ్‌కుమార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పిగ్లీపూర్ రెవెన్యూ పరిధిలోని 17వ సర్వే నంబర్‌లో 386 ఎకరాల ప్రభుత్వ భూమిలో కొంత అన్యాక్రాంతమైనట్టు ఆరోపణలు వచ్చాయి. ఇదే సర్వేనంబర్‌లోని ప్రైవేట్ భూమి 26 ఎకరాల్లో మెరుగు గోపాల్ యాదవ్ వెంచర్ వేసి సీలింగ్ ల్యాండ్‌ను కూడా కలుపుకున్నాడు.

# వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలి

**-అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఎ.ఐ.పీ.కే.ఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి**




**నర్సంపేట:** దేశంలోని రైతాంగం పట్ల, వ్యవసాయ రంగ అభివృద్ధి పట్ల కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్రన్నలు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.శుక్రవారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో ఏ.ఐ. పీ.కే.ఎస్. వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం మైదంపాణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కెచ్చల రంగారెడ్డి, చంద్రన్నలు మాట్లాడుతూ రాష్ట్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఒక క్వింటల్ వరి ధాన్యానికి తరుగు పేరిట 5 నుండి 7 కిలోల చొప్పున తీస్తూ రైతులను నిలువున దోచుకుంటున్న అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, పోడుభూమి పట్టాలు లేని రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా అనేక ఆంక్షలు విధిస్తూ పోడు రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి ప్రకటించిన 500 రూపాయల బోనస్ ను దొడ్డు ధాన్యానికి కూడా వర్తింప చేయాలని అన్నారు. వరి, పత్తి ,మొక్కజొన్న, మిర్చి, ఇతర అన్ని రకాల పంటలకు పంట బీమా పథకాన్ని, అలాగే రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అలాగే రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 15,000 వేల రూపాయలు ఇస్తానని చెప్పిన హామీని వెంటనే అమలు చేయాలని, లేకపోతే రైతు కూలీలంతా సంఘటితమై ఢిల్లీ తరహాలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏ.ఐ.పి.కె.ఎస్. వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి, జిల్లా నాయకులు ధార లింగన్న,కత్తుల కొమురయ్య, గటికొప్పుల రవి, కుమార్,యాకన్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వేను పూర్తి చేయాలి





**హనుమకొండ :** ఈ నెలాఖరు లోగా ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వేను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య సర్వే అధికారులకు ఆదేశించారు. శుక్రవారం హసన్పర్తి మండలంలోని భీమారం, పెంబర్తి గ్రామాలలో సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూమి ఉండి గృహ నిర్మాణం కోసం సమగ్ర సర్వే ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా సర్వే నిర్వహిస్తున్న ప్రత్యేక బృందాల పనితీరును, లబ్ధిదారుల వివరాలను పొందుపరచు తీరును సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు గృహ నిర్మాణానికి అవసరమైన స్థలంతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డును పరిశీలించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. రేషన్ కార్డు లో తప్పనిసరిగా లబ్ధిదారుల పేరును ఉండేలా చూడాలని తెలిపారు. అదేవిధంగా సర్వేలో పూర్తిగా సేకరించిన లబ్ధిదారుల వివరాలను యాప్ ద్వారా నమోదు చేయాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే త్వరితగతిన పూర్తయ్యేలా తగిన ప్రణాళికలు రూపొందించాలని సర్వే అధికారులను ఆదేశించారు. నమోదు ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. దరఖాస్తుదారులు ఒకచోట నివసిస్తూ ఉండి వారికి వేరొక ప్రదేశంలో స్థలం ఉన్నట్లయితే అటువంటి దరఖాస్తులను తీసుకొని వివరణలో తగిన వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రతి దరఖాస్తు వివరాలు యాప్ లో నమోదు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్,
2 బిహెచ్కెనోడల్ అధికారి రాజేంద్రప్రసాద్, తహసిల్దార్ ప్రసాద్, మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్, ఎంపిఓ కరుణాకర్ రెడ్డి, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పెరట్లో గంజాయి పెంపకం చేస్తున్న వ్యక్తి అరెస్ట్





**శాయంపేట :** సులభంగా డబ్బు డబ్బు సంపాదన కోసం ఇంటి వాకిట్లో సిరిమల్లె చెట్టు అనే తరహాలో ఒక వ్యక్తి తన ఇంటి పెరట్లో గంజాయి మొక్కల పెంపకం చేపట్టిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు . వివరాల్లోకి వెళ్ళితే సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో లోని శాయంపేట ప్రాంతంలో నివాసం వుంటున్న అట్ల వెంకట నర్సయ్య (72), వ్యవసాయంకూలీగా పనిచేస్తూనే మరింత సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇది కోసం వెంకట నర్సయ్య తన ఇంటి పెరట్లో ఐదు అడుగుల గంజాయి మొక్కలు పెంపకం చేపట్టి వాటిలో కొన్ని మొక్కలను ఎండబెట్టి విక్రయించేందుకు సిద్ధమైనాడు. నిందితుడు గంజాయి మొక్కలను పెంపకం చేపట్టినట్లుగా యాంటీ డ్రగ్స్ కంట్రోల్ టీం కు సమాచారం రావడంతో ఇన్స్ స్పెక్టర్ సురేష్, ఆర్. ఐ శివ కేశవులు గంజాయి పెంపకం చేస్తున్న ఇంటిలో యాంటీ డ్రగ్స్ కంట్రోల్ బృందం తనిఖీ చేయడంతో ఇంటి పెరట్లో గంజాయి మొక్కను గుర్తించి. సదరు మొక్కలను పెంపకం చేపట్టిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని.. సుబేదారి పోలీసులకు అప్పగించడమైంది. నిందితుడి పై పోలీసులు కేసు నమోదు చేసారు.ఈ తనిఖీల్లో ఆర్. ఎస్.ఐలు పూర్ణ, మనోజ్,నాగరాజు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పరకాల నియోజకవర్గాన్ని సమిష్టిగా అభివృద్ధి చెద్దాం

### సోలార్ పవర్ ప్లాంట్ , డైరీ ఫాం, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో మహిళలకు శిక్షణ ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేయాలి

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి




**వరంగల్ జిల్లా డిసెంబర్ 13,2024.** వరంగల్ జిల్లా కలెక్టరేట్లో శుక్రవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారు నిర్వహించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై వరంగల్,హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద,పి.ప్రావీణ్య గార్లతో కలిసి రెండు జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించడమైనది. ఈ సమీక్ష సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రివూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గం అభివృద్ధి పదంలో నడిపించుటకు సమిష్టి గా రెండు జిల్లాల కలెక్టర్లు మరియు సంబంధిత జిల్లా అధికారుల కృషి ఎంతో అవసరమని వారు అన్నారు. జిల్లాల్లో మహిళా సాధికారతతో చేపట్టే కార్యక్రమాలను మెక్మా, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మహిళలను ఉపాధి అవకాశాలు పెంచుటకు నియోజకవర్గ అభివృద్ధికి సోలార్ పవర్ ప్లాంట్, డైరీ ఫామ్ ఏర్పాటు, అదేవిధంగా కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో మహిళలకు కుట్టు శిక్షణ ఇస్తూ ఉపాధి అవకాశాలు కల్పించుటకు ఏర్పాట్లు చేయవలసినదిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి గారు రెండు జిల్లాల కలెక్టర్లను కోరారు.ప్రజా పాలన ప్రభుత్వం మహిళా సాధికారత లక్ష్యంగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మహిళలకు సముచిత స్థానం కల్పించుట కు మహిళా సాధికారత సాదించుటలో భాగంగా డైరీ ఫామ్ ఏర్పాటుకు దిశ నిర్దేశం చేయవలసిందిగా జిల్లా కలెక్టర్లను కోరారు.శాసన సభ్యులు మాట్లాడుతూ పరకాల నియోజక వర్గ అభివృద్ధికి మండలానికో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ భూములను గుర్తించుటకు తహసీల్దార్లు పురమాయించాలని జిల్లా కలెక్టర్లను కోరారు.ప్రస్తుత పరిస్థితుల్లో పాల ఉత్పత్తి ఎంతైనా అవసరం అని ప్రజలకు నాణ్యమైన పాలు అందించుటకు,మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు డైరీ ఫాం అవసరముందని అందుకు కావలసిన ఏర్పాట్లు చేయవలసినదిగా జిల్లా కలెక్టర్లను కోరడమైనది.ఉకల్,సంగెం,కాపుల కనపర్తి సొసైటి సభ్యులతో ములుకనూర్ డైరీ ని సంధర్శించడమైనదని,అందులో దాదాపు 20 వేల మంది మహిళలు విజయవంతంగా డెయిరీ ఫాంను నడిపిస్తూన్నారని,తద్వారా రోజుకు దాదాపు 60 నుండి 70 వేల పాలు ఉత్పత్తి చేసి హైద్రాబాదు తరహాలో వివిధ ప్రాంతాలకు పాలు సరఫరా చేయగలుగుతున్నారని అదే తరహా లో నియోజక వర్గం అభివృద్ధి కి జిల్లా కలెక్టర్ల తో పాటు జిల్లా యంత్రాంగం కృషి చేయాలని వారు అన్నారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జనవరి 7న కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించుటకు గానూ చైతన్యం, ఉత్సాహవంతులైన మహిళలను ఎంపిక చేయుటకు పరకాల నియోజకవర్గంలోని మండలాల వారిగా 500 మందిని ఎంపిక చేసి నివేదికలను త్వరగా సమర్పించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించడమైనది.ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య మాట్లాడుతూ మండలాల వారిగా
డైరీ అభివృద్ధికి ఇంట్లో ఉపాధి అవకాశాలు పెంపొడించుటకు జిల్లాలో పాడి గేదల నివేదికలను సేకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించడం అయినది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ , వరంగల్, హనుమకొండ డిఆర్ డి ఓ పి డి లు కౌసల్యాదేవి,యం శ్రీనివాస్, ఎల్ డి ఎం రాజు, శ్రీనివాసులు, టి జి ఐ ఐ సి జోనల్ మేనేజర్ స్వామి,రెండు జిల్లాల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి





**కాజీపేట:** కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కేవలం కాజీపేట వాసుల కల మాత్రమే కాదని, యావత్ తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమని, దాన్ని సాకారం చేయడంలో కేంద్రం ముందుకు రావాలని కోరారు. రాష్ట్ర ఎంపీలతో కలిసి సీఎంగారు అశ్వనీ వైష్ణవ్ గారిని కలిశారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటును పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. కాజీపేటలో పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ (పీవోహెచ్) వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించిందని గుర్తుచేస్తూ ఆ తర్వాత సైతం కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోరుతూ తాను లేఖ రాశానని చెప్పారు.అలాగే, వికారాబాద్ - కృష్ణా స్టేషన్ మధ్య పూర్తిగా రైల్వే శాఖ వ్యయంతో నూతన రైలు మార్గం నిర్మించాలని, తద్వారా ఇరు ప్రాంతాల మధ్య రవాణాకు 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని చెప్పారు. ఆ మార్గం నిర్మిస్తే దక్షిణ తెలంగాణలో మారుమూల వెనుకబడిన పరిగి, కొడంగల్ తదితర ప్రాంతాలన్నీ సిమెంట్ క్లస్టర్, ఇతర పరిశ్రమలు అభివృద్ధికి అవకాశం ఉంటుందని వివరించారు. కల్వకుర్తి-మాచర్ల మధ్య నూతన రైలు మార్గం మంజూరు చేయాలని సీఎం కోరారు. కల్వకుర్తి నుంచి వంగూరు-కందుకూరు-దేవరకొండ-చలకుర్తి-తిరుమలగిరి మీదుగా మాచర్ల వరకు తాము ప్రతిపాదించే నూతన మార్గం ప్రతిపాదిత గద్వాల-డోర్నకల్, ఇప్పటికే ఉన్న మాచర్ల మార్గాలను అనుసంధానిస్తుందని సీఎం వివరించారు. డోర్నకల్-మిర్యాలగూడ (పాపటపల్లి-జాన్ పహాడ్), డోర్నకల్-గద్వాల ప్రతిపాదిత రైలు మార్గాలను పునఃపరిశీలించాలని సీఎంగారు విజ్ఞప్తి చేశారు. ఈ రెండు మార్గాల అలైన్‌మెంట్‌ను పునఃపరిశీలించాలని కేంద్ర మంత్రిని కోరారు. ముఖ్యమంత్రి గారి వెంట ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ గారు, మల్లు రవి గారు, సురేష్ శెట్కర్ గారు, పొరిక బలరాం నాయక్ గారు, చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు, గడ్డం వంశీ గారు, కడియం కావ్య గారు, రామసహాయం రఘురామిరెడ్డి గారు, కుందూరు రఘువీర్ గారు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు, మాజీ ఎంపీ హన్మంతరావు గారు ఉన్నారు.

# రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న విధంగా తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు పెండింగ్‌లో ఉన్న రూ.1,800 కోట్ల గ్రాంటును వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి కి విజ్ఞప్తి



రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న విధంగా తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు పెండింగ్‌లో ఉన్న రూ.1,800 కోట్ల గ్రాంటును వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి గారు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి nsitharama కి విజ్ఞప్తి చేశారు. 9 జిల్లాలకు సంబంధించి 2019 నుంచి 2024 వరకు ఏటా రూ.450 కోట్ల చొప్పున గ్రాంటు విడుదలకు అంగీకరించిన అంశాన్ని వారి దృష్టికి తెచ్చిన ముఖ్యమంత్రి గారు ఆ నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు.ముఖ్యమంత్రి గారు ఎంపీలతో కలిసి పార్లమెంట్ లో నిర్మలా సీతారామన్ గారిని వారి చాంబర్ లో కలిసి రాష్ట్రానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న పలు అంశాలపై వినతిపత్రాలను అందజేశారు. రాష్ట్ర పునర్విభజన తర్వాత హైదరాబాద్‌లోని హైకోర్టు, రాజ్ భవన్, లోకాయుక్త, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, జ్యుడీషియల్ అకాడమీ సహా ఇతర ఉమ్మడి సంస్థల నిర్వహణను తెలంగాణ ప్రభుత్వమే భరించిన విషయాన్ని తెలియజేశారు. ఆయా సంస్థల విభజన పూర్తయ్యే వరకు నిర్వహణకు రూ.703.43 కోట్లను తెలంగాణ భరించిందని, అందులో ఆంధ్రప్రదేశ్ వాటా కింద రూ.408.49 కోట్లను తెలంగాణకు చెల్లించాల్సి ఉందని చెప్పారు. ఆ మొత్తం చెల్లించడానికి ఆంధ్రప్రదేశ్ సమ్మతి తెలిపినప్పటికీ ఇప్పటివరకు చెల్లించలేదన్నారు. ఆ విషయంలో కేంద్ర హోం శాఖ సైతం ఆ ఏపీకి లేఖలు రాసినట్టు గుర్తుచేశారు. వడ్డీతో సహా ఆ మొత్తం తెలంగాణకు చెల్లించేలా కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని సీఎంగారు కోరారు.ఉమ్మడి రాష్ట్రంలో విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి ఏపీ, తెలంగాణల మధ్య రుణాల పంపిణీ విషయంలో తెలంగాణ నుంచి రూ.2,547.07 కోట్ల రికవరీకి కేంద్రం ఏకపక్షంగా ఆదేశాలు ఇచ్చిందని, ఆ విషయంపై మరోసారి సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలని సీఎంగారు కోరారు.

??2014-15 లో కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన నిధులను కేంద్రం కేవలం ఏపీకి మాత్రమే కేటాయించిందని గుర్తుచేశారు. జనాభా ప్రాతిపదికన ఆ మొత్తంలో ఏపీ నుంచి తెలంగాణకు రూ.495.20 కోట్లు సర్దుబాటు చేయాల్సి ఉందని, నిధులు ఇప్పించేలా ఆ విషయంలో జోక్యం చేసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు.ముఖ్యమంత్రి గారి వెంట కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు ఎం. అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ కడియం కావ్య, కుందూరు రఘువీర్ గారు, మాజీ ఎంపీ వి.హనుమంతరావు పాల్గొన్నారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## క్రిస్మస్ వేడుకలను పకడ్బందీగా నిర్వహించాలి

### పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ డిసెంబర్ 13 :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 2024 క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించాలని శుక్రవారం హనుమకొండ జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డిఈ సందర్భంగా క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లపై క్రైస్తవ పాస్టర్లు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకల కోసం తగిన ఏర్పాట్లను ప్రణాళికాబద్ధంగా రూపొందించు కోవాలన్నారు. క్రిస్మస్ పండుగను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా శాంతియుతంగా జరుపుకోవాలని, పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పకడ్బందీగా అనుసరించాలని సూచించారు. అనంతరం పాస్టర్స్ మత ప్రబోధకులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మురళీదర్ రెడ్డి, పాస్టర్ ఐజాక్ హనుమకొండ, పరకాల ఆర్డీఓ లు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, అన్ని మండలాల తహసీల్దార్ లు, క్రైస్తవ పాస్టర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.ద

## లింగా నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నిషేధం

### - మూడు సంవత్సరాలు జైలు శిక్ష
### - జిల్లా వైద్య అధికారి డా. అన్నప్రసన్న కుమారి



**మంథని / పెద్దపల్లి, డిసెంబర్ -13, (న్యూస్ 9):** కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందరంలో జిల్లాలోని స్కానింగ్ సెంటర్ లు నిర్వహిస్తున్న గైనకాలజిస్ట్, రెడియాలజిస్టుల తో జిల్లా వైద్య అధికారిని సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. అన్నప్రసన్న కుమారి మట్లాడుతూ..... పిసి %డ% పి ఎన్ డి టి రిజిష్ట్రేషన్ సర్టిఫికేట్ కలిగి ఉండాలి, ధరల పట్టిక, వైద్యుల పేర్లు మరియు సేవల వివరాలు ప్రజలకు అగుపడే విదంగా ప్రదర్శించాలి. రిసెప్షనిస్ట్ మర్యాద పూర్వంగా వ్యవహరించాలి. ధరల మరియు సేవల గురించి వివరంగా స్కానింగ్ కొరకు వచ్చె వారికి చెప్పాలి. రికార్డులు మెయింటెన్ చేయాలి. సంబంధిత రిపోర్ట్స్ ను నెల నెల సరియైన తేది లోపు ఈ కార్యాలయంలో ఇవ్వాలి. లింగ నిర్ధారణ పరీక్షలు చేయుట చట్ట రీత్యా నేరం. ఇచ్చట పుట్ట బోయే బిడ్డ అడ, మగ అని చెప్పబడదు అని బోర్డులు వీలు అయినన్ని స్కానింగ్ కేద్రాలలో ప్రదర్శించాలి అని అన్నారు. ఏదైనా స్కానింగ్ సెంటర్ లలో లింగ నిర్ధారణ చేయడం పిసి పిఎన్డిటి -1994 ప్రకారం నేరం, వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ. 10,000/-ల జరిమానా విదించడం జరుగుతుందని అని అన్నారు. ఈ సమావేశంలో డా. వి. వాణిశ్రీ, ప్రోగ్రామ్ ఆఫీసర్ (యం. హెచ్. ఎన్), శ్రీ వెంకటేశ్వర్లు, డిప్యూటి డెమా మరియు జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల 18 మంది గైనకాలజిస్ట్ లు, ముగ్గురు రెడియాలజిస్ట్ లు పాల్గోన్నారు.

## రామగుండం, ఎన్టిపిసి లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### - అలరించిన సైన్స్ ఫెయిర్ - విద్యార్థులకు పౌష్టికాహారమైన ఆహారాన్ని అందించాలి
### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**మంథని / పెద్దపల్లి , చేరాలరవీందర్ డిసెంబర్-13, (న్యూస్ 9):** ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం ఎన్టిపిసి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను కలెక్టర్ ఆసక్తిగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,... సైన్స్ ఫెయిర్ లో ఆసక్తిగా పాల్గొన్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలకు విద్యార్థులకు మధ్యాహ్నం నాణ్యమైన ఆహారం భోజనంగా అందించాలని, ఎటువంటి పొరపాట్లు జరగదానికి వీలులేదని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాఠశాలల్లో విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన వినోదం ఉండాలని, సైన్స్ ఫెయిర్ నిర్వహణ, పర్యాటక ప్రాంతాల చదవాల్సిన వంటి కార్యక్రమాలను ప్లాన్ చేయడం చాలా మంచిదని కలెక్టర్ తెలిపారు. అనంతరం రామగుండం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ , విద్యార్థులకు అందుతున్న ఆహారాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, జిల్లా సైన్స్ అధికారి రఘునందన్ రావు, మండల విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**మంథని, డిసెంబర్ -13, (న్యూస్ 9):** మంథని మండలం గుంజపడుగు గ్రామంలో కన్నం రాజ్ కుమార్ ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్. ఆయన వెంట తగరం శంకర్ లాల్, ఏగోలపు శంకర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## మోసం చేసిన మంత్రిపై చీటింగ్ కేసు పెట్టాలి...

**- ముత్తారం వేదికగా ఇచ్చిన బెల్టేషాప్ ల మాట ఏమైంది - చదువుకున్నవ్యక్తి సంస్కారం ఏంటో గమనించాలి - తనను దూషించడం కాదు అభివృద్ధిపై ఆలోచన చేయాలి**
**- ఏడాదిలో అభివృద్ధి చేయలేని అసమర్థుడు మంథని ఎమ్మెల్యే లిలిప్రెస్ మీట్ లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్**



**మంథని / పెద్దపల్లి, డిసెంబర్ -13, (న్యూస్ 9)**మానిఫెస్టో కమిటి చైర్మన్గా ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిన మంత్రి శ్రీధర్‌బాబుపై 420చీటింగ్ కేసు నమోదు చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఇచ్చిన హమీలన్నీ నెరవేరుస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఒక్క హమీని అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. ఆనాడు ఎన్నికల ప్రచారంలో బాగంగా ముత్తారం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో బెల్టేషాప్‌లను తొలగించాలని మహిళల అభ్యర్థన మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన వెంటనే తమ అధిష్టానానికి ఈ విషయం చెప్పి బెల్టేషాప్‌లు లేకుండా చేస్తామని ముత్తారం వేదికగా మహిళలకు ఇచ్చిన వాగ్దానం ఎటు పోయిందని ఆయన ప్రశ్నించారు. అలాగే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ హమీ ఇచ్చిన క్రమంలో ఓ మీడియా అడిగిన ప్రశ్నకు ఎవరు చెప్పాదంటూ సమాధానం ఇవ్వడాని, ఇదేనా చదువుకున్న వ్యక్తి సంస్కారం అని ఆయన అన్నారు. మంథని ఎమ్మెల్యే సామాజిక వర్గానికి చెందిన ఓ వ్యక్తి మాట్లాడుతూ చదువురాని నాయకుడి మూలంగా మంథని అభివృద్ధిలో వెనుకబడిపోయిందని ఎద్దేవా చేశారని, కానీ ఉన్నత చదువులు చదివాడని గొప్పలు చెప్పే మంథని ఎమ్మెల్యే సంస్కారం గురించి ఆలోచన చేయాలన్నారు. గత 40ఏండ్లుగా ఒకే కుటుంబానికి ఓట్లు వేసి అధికారం అప్పగిస్తే ఏం అభివృద్ధి పనులు చేశారో, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లలో ఎంత అభివృద్ధి జరిగిందో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. తాము ప్రభుత్వ పనితీరును వైఫల్యాలను ప్రశ్నిస్తే కింది స్థాయి నాయకులతో దూషించేలా మాట్లాడించడం, తన సామాజిక వర్గ నాయకులతోనే తనపై దాడులు చేయించడం సరికాదని, మంథని అభివృద్ధిపై ఆలోచన చేయాలని ఆయన హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో చిన్నకాళేశ్వరం పూర్తి చేస్తామని మాట్లాడిన మంత్రి ఎమ్మెల్యేగా ఇరిగేషన్ అధికారులతో సాధారణంగానే రివ్యూచేశారని, ఆ ప్రాజెక్టు పేరుతోనే తాము అధికారంలోకి వస్తామని మాట్లాడలేదా అని ఆయన ప్రశ్నించారు. ఓడేడు వంతెనపై ఆనాడు ప్రభుత్వంపై నిందలు మోపిన మంత్రి ఈనాడు తమ ప్రభుత్వం అధికారంలోనే ఉంది కదా ఇప్పుడు ఒడేడ్ బ్రిడ్జి ఎందుకుపూర్తిచేయించడం లేదన్నారు. అలాగే కిషన్‌రావుపల్లి నుంచి భూపాలపల్లి వరకు రహదారి నిర్మాణం కోసం కేవలం రూ.4కోట్ల నిధులు మంజూరీచేయలేకపోతున్నారని, ఈ రహదారి నిర్మాణంతో భూపాలపల్లి వెళ్లేందుకు దూరభారం తగ్గుతుందని ఆయన వివరించారు. ఏదాది కాలంలో అనేకం చేస్తామని మభ్యపెట్టి ఒక్క అభివృద్ధి పనిచేయలని అసమర్థుడు మంథని ఎమ్మెల్యే అని ఆయన విమర్శించారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన మంత్రి శ్రీధర్‌బాబుపై 420కేసు నమోదు చేయాలని పోలీసులకు రిజిష్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేయడం జరుగుతుందని పోలీసులు స్పందించకపోతే కోర్టును ఆశ్రయిస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ సమావేశం లో తగరం శంకర్ లాల్, ఏగోలపు శంకర్ గౌడ్,బీ ఆర్ ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు,బీ ఆర్ ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు అన్నదానం

### - కొత్తూరు నవ్య - విష్ణువర్ధన్



**మంథని, చేరాల రవీందర్ , డిసెంబర్ -13( న్యూస్ 9)**మంథని పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణానికి చెందిన స్వర్గీయ గట్టు చంద్రయ్య స్మారకార్థం అమెరికాలో టెక్సాస్ లో నివాసం ఉంటున్న అతని మనుమరాలు కొత్తూరు నవ్య - విష్ణువర్ధన్ కళాశాల విద్యార్థులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... విద్యార్థులకి తాత పేరు మీద ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థినులు బాగా చదువుకుని ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, కుటుంబ సభ్యులు గోదావరిఖని టూ టౌన్ ఎస్ఐ గట్ల శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు పెండ్యాల రామ్ కుమార్, గట్ల శ్రీకాంత్ అధ్యాపకులు శ్రీధర్ రావు,యూసిఫ్, తిరుపతి ,తిరుమల్, శశాంక్, నగేష్, ఎల్ ఆర్ కె రెడ్డి, శ్రీదేవి, కొమరయ్య, మానస, దీప రాణి, వనిత కుమారి, సిబ్బంది బియ్యా బాని, రాజన్న, సుజాత ,అనసూర్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

### - 2 లక్షల 50 వేలు ఎల్ వో సి మంజూరు చేయించిన మంత్రి



**మంథని, పెద్దపల్లి, డిసెంబర్ -13, (న్యూస్ 9):** పేద ప్రజలకు, అనారోగ్య బాధితులకు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అండగా నిలుస్తున్నారు. మంథని నియోజకవర్గం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహ ముత్తారం మండలం మీనాజీ పేట గ్రామానికి చెందిన గంగ వేణి శ్రీనివాస్ అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంత్రి శ్రీధర్ బాబుకు తెలపగా వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2 లక్షల50 వేలు బాధితుడికి తన సహాయకునితో శుక్రవారం హైదరాబాద్ ఎమ్మెల్యే క్వాంప్ కార్యాలయ%శ%లో పత్రాలు అందజేశారు. మంత్రికి వారి కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## దగ్గరుండి గ్రామంలో డ్రైనేజీలల్లో పూడికలు పారిశుద్ధ పనులు చేయించిన గ్రామ సర్పంచ్ గెడ్డం సుధ







ఆత్రేయపురం.దగ్గరుండి పారిశుద్ధ పనులు చేయించిన గ్రామ సర్పంచ్ సుధ గ్రామంలో ఎక్కడిక్కడ డ్రైనేజీలు పూడుకు పోయిన సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు ఆత్రేయపురం గ్రామ సర్పంచ్ గెడ్డం సుధ. దగ్గరుండి మరి పారిశుద్ధ కార్మికుల చేత డ్రైనేజీలలో పూడికలు తీయించి పరిశుభ్రంగా చేయించారు రానున్న నూతన సంవత్సరం సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని ఆమె ఆధ్వర్యంలో శుక్రవారం నాడు గ్రామంలోని పలు వీధుల్లోని చెత్తాచెదారాలను తొలగించి దగ్గరుండి డ్రైనేజీలల్లో పేరుకుపోయిన పారిశుద్ధ్య పనులను చేపట్టి పరిశీర ప్రాంతాలను పరిశు భ్రంగా చేసి సమస్య పరిష్కారం కోసం కృషి చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ సుధ మాట్లాడుతూ ప్రతి ఇంటి ఆవరణలో శుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ ఆయా ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండే విధంగా అందరూ సహకరించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తు పాటుపడాలన్నారు

## భారత రాజ్యాంగం గొప్పది

### - గిరిజన మహిళ భారత రాష్ట్రపతిగా
### - చాయ్ వాలా భారత ప్రధానమంత్రి - ఆటో వాలా ముఖ్యమంత్రి
### - ఇది భారత రాజ్యాంగం యొక్క గొప్పదనం
### - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో రాజ్యాంగంపై అద్భుత ప్రసంగం




భారత రాజ్యాంగం ఎంతో గొప్పదని, ప్రపంచానికే భారత రాజ్యాంగం ఆదర్శంగా నిలిచిందని, అన్ని వర్గాలకు రాజ్యాంగం రక్షణగా నిలిచిందని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆలోచన అద్భుతం అని, ఆయన నేతృత్వంలో రాసిన భారత రాజ్యాంగం వెలకట్టలేనిదని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం లోక్ సభలో భారత రాజ్యాంగంపై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విశ్లేషనాత్మక ప్రసంగం చేశారు. మన రాజ్యాంగం వల్లే నేడు గిరిజన మహిళ భారత ప్రథమ పౌరురాలుగా ( రాష్ట్రపతిగా ) చాయ్ వాలా భారత ప్రధానమంత్రి గా, ఆటోవాలా యూపీ ముఖ్యమంత్రిగా కాగలిగారు అంటే భారత రాజ్యాంగం యొక్క గొప్పదనం అని లోక్ సభలో బైరెడ్డి శబరి వివరించారు. గత వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందని ఆమె ఆరోపించారు.

## లగిచర్ల రైతుకు బేడీలు వేసినందుకు నిరసనగా కరీంనగర్లో రేవంత్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



భూ నిర్వాసిత లగిచర్ల రైతు హీర్యా నాయక్ కు బేడీలు వేసినందుకు నిరసనగా బిజెపి నాయకులు కరీంనగర్ లో కమాన్ వద్ద బీజేపీ కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రేవంత్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ప్రైవేట్ ఫార్మాసిటికల్ పరిశ్రమ కోసం నిరుపేద దళిత గిరిజన రైతుల భూములు సేకరించడమే కాకుండా వద్దని వేడుకున్న రైతులను అక్రమ కేసులు బనాయించి జైల్లోకి తోసి సామాన్య గిరిజన రైతు హీర్యా నాయక్ ను అనుమతికి బేడీలు వేసి తీవ్రవాది, దేశద్రోహ నక్సలైట్ మాదిరిగాతీసుకు వెళ్లడాన్ని నిరసిస్తూ బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు రేవంత్ రెడ్డి ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం మిర్చి మార్కెట్లో మిర్చి రైతులకు బేడీలు వేసి అవమానపరిస్తే నేడు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముఖ్యమంత్రి అల్లుడి ఫార్మా పరిశ్రమ కోసం భూమిని కోల్పోయిన గిరిజన రైతు హీర్యా నాయక్ కు బేడీలు వేసి తీవ్రవాది లాగ మరో నక్సలైట్ లాగ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం మరొకసారి నిరూపించుకున్నదని దుయ్యబట్టారు మాట మాట్లాడితే తన తాతకు 3000 ఎకరాలు ముత్తాతకు 5000 ఎకరాలు ఉందని తండ్రి పోలీస్ పటేల్ తాత పోలీస్ పటేల్ అని చెప్పుకునే రేవంత్ రెడ్డి తన అల్లుడి ఫార్మా పరిశ్రమ కోసం తనకున్న తన సొంత భూముల్లో ఏర్పాటు చేసుకోకుండా దళిత నిరుపేద గిరిజన రైతుల భూములు లాక్కోవడం ఎందుకో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. తక్షణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని లగిచెర్ల రైతులపై పెట్టిన కేసులనువెనక్కి తీసుకోవాలని సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడునాంపల్లి శ్రీనివాస్ , రెండవ టౌన్ కన్వీనర్ గుంజేటి శివకుమార్ జోనల్ కన్వీనర్లుఅవుదుర్తి శ్రీనివాస్, పురం హరిశంకర్, తటుకు సాయి కృష్ణ, సెంట్రల్ జోన్ కో కన్వీనర్ కలకోట మోహన్, మాచర్ల కోటేశ్, ఈస్ట్ జోన్ కో కన్వీనర్లు పొరెడ్డి శ్రీధర్ రెడ్డి, మానం గణేష్, లద్దు ముందడా, కొలిపాక శ్రీనివాస్ ,తోట సతీష్, గుర్రం సమర సింహారెడ్డి, గుండె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఘోరం.. బేగంబజార్‌లో భార్యా కుమారుడి హత్య.. ఆపై భర్త ఆత్మహత్య

**హైదరాబాద్:** హైదరాబాద్ బేగంబజార్‌లోని తోప్‌ఖానాలో నివాసం ఉంటున్న సిరాజ్ అనే వ్యక్తి భార్యాకుమారుడిని దారుణంగా హత్య చేశాడు. రెండు రోజుల క్రితమే యూపీ నుంచి కుటుంబాన్ని హైదరాబాద్ తీసుకొచ్చాడు. గత ఆరేళ్లుగా నగరంలోని పాతబస్తీ గాజుల తయారీలో సిరాజ్ పనిచేస్తున్నాడు. సొంతూళ్లో ఉంటున్న భార్యా కుమారులను ఇటీవల నగరానికి తీసుకువచ్చి తోప్‌ఖానాలో కాపురం పెట్టాడు. హైదరాబాద్‌లో కాపురం పెట్టినప్పటి నుంచి భార్యభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున భార్యను గొంతు కోసి చంపేసిన సిరాజ్ చిన్న కుమారుడు హైదర్‌ను గొంతు నులిమి చంపుతుండగా లేచిన పెద్ద కుమారుడు భయంతో కేకలు వేస్తూ ఇంటి నుంచి బయటకు పరుగులు తీశాడు. భార్య గొంతు కోసిన తర్వాత కుమారుడు హైదర్ గొంతు నులిమి హత్య చేశాడు. తల్లి రక్తపు మడుగులో ఉండటం, తమ్ముడిని గొంతు నులుముతుండటంతో భయపడిన సిరాజ్ పెద్ద కుమారుడు గట్టిగా కేకలు వేస్తూ ఇంటి బయటకు పారిపోయాడు. అతని అరుపులతో అప్రమత్తమైన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. భార్యా కుమారుడిని చంపిన తర్వాత సిరాజ్ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు ఘటనా స్థలం చేరుకునే సరికి ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. క్లూస్ టీమ్ ఘటనా స్థలం నుంచి ఆధారాలు సేకరించింది. మృతదేహాలను గాంధీ ఆస్పత్రికి తరలించారు.



# హెడ్ కానిస్టేబుల్ భర్త సజీవ దహనం... జగిత్యాల జిల్లాలో దారుణం

**హైదరాబాద్:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం మ్యాడంపల్లి లో నివాసం ఉండే తిరుపతి సజీవ దహనం అయ్యాడు. తిరుపతికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య హెడ్ కానిస్టేబుల్ కావడంతో కొడిమ్యాల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నారు. గ్రామంలో వ్యవసాయ పనులతో పాటు ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేసే తిరుపతి ఒంటరిగా ఉంటున్నాడు. రాత్రి పడుకున్న తిరుపతి ఇళ్ళు దగ్ధమై సజీవ దహనం అయ్యారు. ఉవ్వెత్తున ఎగిసిపడిన మంటలను చూసి స్థానికులు ఫైర్ ఇంజన్ కు సమాచారం ఇవ్వగా అగ్ని మాపక సిబ్బంది వచ్చేలోగా ఇళ్ళు పూర్తిగా ఖాళీ కూలిపోయింది. అందులో ఉన్న తిరుపతి సజీవ దహనం అయ్యారు. షార్ట్ సర్క్యూటే ప్రమాదానికి కారణమా?



తిరుపతి నివాసం ఉంటున్న ఇల్లు దగ్ధమై సజీవ దహనం కావడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి సజీవ దహనం అయినట్లు స్థానికులు భావిస్తున్నారు. భార్య పిల్లలు ఉండగా ఒక్కడే ఇంట్లో ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది. విధి నిర్వహణలో భార్య పిల్లలతో ఉండగా గ్రామంలో వ్యవసాయ పనులు చేస్తూ డ్రైవర్ గా జీవనం సాగిస్తూ తిరుపతి ఒక్కడే ఉంటున్నాడని స్థానికులు తెలిపారు. మద్యం తాగే అలవాటు ఉండడంతో రాత్రి మద్యం తాగి ఇంట్లో పడుకోవడంతో షార్ట్ సర్క్యూట్ మంటలు చెలరేగి పెంకుటిల్లు దగ్ధమై గాఢ నిద్రలో ఉన్న తిరుపతి ఆ మంటల్లోనే సంజీవ దహనం అయినట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు.

విచారణ చేపట్టిన పోలీసులు...ఇల్లు దగ్ధమై మహిళ హెడ్ కానిస్టేబుల్ భర్త తిరుపతి సజీవ వాహనం కావడంతో పోలీసులు విచారణ చేపట్టారు. కుటుంబ సభ్యులు తమకు ఎలాంటి అనుమానాలు లేవని.. కరెంటు షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి ఆ మంటల్లో తిరుపతి చిక్కుకుని సజీవ దహనం అయినట్లు భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. నిజంగానే కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి సజీవ దహనం అయ్యాడా లేక ఒంటరిగా ఉంటున్న తిరుపతి మరేమైనా కారణాలు ఉన్నాయా తీస్తున్నారు.

# జెప్టో కెఫే, స్విగ్గీ బోల్ట్ లకు పోటీగా బ్లింకిట్ 'బిస్త్రో' యాప్‌బీ 10 నిమిషాల్లో ఫుడ్ డెలివరీ..

**హైదరాబాద్:** జొమాటోకు చెందిన క్విక్ కామర్స్ ప్లాట్ఫామ్ బ్లింకిట్ కేవలం 10 నిమిషాల్లోపే ఫుడ్ డెలివరీలను అందించేలా రూపొందించిన బిస్త్రో అనే కొత్త యాప్ ను లాంచ్ చేసింది. జెప్టో కేఫ్, స్విగ్గీ బోల్ట్ వంటివి ఇప్పటికే ఈ సెగ్మెంట్ లో సేవలను అందిస్తున్నాయి. ప్రస్తుతానికి ఈ యాప్ ద్వారా గురుగ్రామ్ పరిసర ప్రాంతాల్లో మాత్రమే సేవలను అందిస్తున్నారు. బిస్త్రో ఎలా పనిచేస్తుందిఆల్రెడీ మార్కెట్లో ఉన్న ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇచ్చే ఉద్దేశంతో పక్కా ప్రణాళికతో బ్లింకిట్ ఈ బిస్త్రోను రంగంలోకి దింపింది. వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన తమ వంటగదుల్లో తయారుచేసిన భోజనం, స్నాక్స్, పానీయాలను బిస్త్రో అందిస్తుంది. ప్రస్తుతం ఈ యాప్ టెస్టింగ్ దశలో ఉందని, గురుగ్రామ్ లోని ఎంపిక చేసిన ప్రాంతాల్లో మాత్రమే అందుబాటులో ఉందని తెలుస్తోంది. క్విక్ ఫుడ్ ఆప్షన్ కోసం చూస్తున్న యూజర్ల అవసరాలను తీరుస్తుందని ఈ యాప్ గురించి గూగుల్ ప్లే స్టోర్ లో యాప్ వివరణ ఇచ్చారు. ఈ యాప్ ద్వారా స్నాక్స్, భోజనం, పానీయాలతో సహా అనేక ఇతర ఫుడ్ వెరైటీలను కేవలం 10




నిమిషాల్లో అందిస్తామని ఇది హామీ ఇస్తుంది. "మీరు చిరుతిండి లేదా భోజనం కోసం ఆరాటపడుతున్నప్పుడు 10 నిమిషాల్లోనే మీకు బిస్త్రో ఆ ఆహారాన్ని నేరుగా మీ ఇంటికి తీసుకువస్తాడు, వేగంగా" అని ఉంది. బ్లింకిట్ డెలివరీ నెట్వర్క్బిస్త్రో యాప్ కోసం బ్లింకిట్ కు ప్రస్తుతం ఉన్న డెలివరీ నెట్వర్క్ ను ఉపయోగించనున్నారు. ఇందులో డార్క్ స్టోర్స్, ఇతర లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఉన్నాయి. ఇది బిస్త్రోకు దాని ఇతర పోటీదారుల కంటే అధిక ప్రయోజనాన్ని ఇస్తుంది. ఈ వనరులను ఉపయోగించుకోవడం ద్వారా, బ్లింకిట్ వేగంగా డెలివరీ చేయగలదు. బిస్త్రో యాప్ డిసెంబర్ 6, 2024 న గూగుల్ ప్లేలో అందుబాటులోకి వచ్చింది. కానీ ఆపిల్ ఐఓఎస్ స్టోర్లో ఇంకా లిస్ట్ కాలేదు. క్విక్-డెలివరీ ఫుడ్ సెక్టార్ లో ప్రజాదరణ పొందిన జెప్టో కేఫ్ కోసం ప్రత్యేక యాప్ ను ప్రవేశపెట్టనున్నట్లు మరో క్విక్-కామర్స్ సంస్థ జెప్టో ప్రకటించిన మరుసటి రోజే ఇది ప్రారంభమైంది. బిస్త్రో వర్సెస్ జెప్టో కేఫ్జెప్టో కేఫ్ ఇంకా తమ ఔట్ లెట్ ల సంఖ్యను పెంచుకునే దశలో ఉంది. మరోవైపు, బిస్త్రో మోడల్ దాని 10 నిమిషాల డెలివరీ వాగ్దానాన్ని నెరవేర్చడానికి క్లౌడ్ కిచెన్లు, ఆప్టిమైజ్డ్ ప్రక్రియలపై ఆధారపడుతుంది. స్విగ్గీ బోల్ట్ తో పాటు బిస్త్రో, జెప్టో కేఫ్ రెండూ కాఫీ, శాండ్ విచ్ లు, పేస్ట్రీలు, పిజ్జాలు, సమోసాలు వంటి శీఘ్ర ఆహార మెనూను అందిస్తాయి. త్వరితగతిన ఫుడ్ డెలివరీని అందించేందుకు జొమాటచేస్తున్న తొలి ప్రయత్నం ఇది కాదు. గతంలో జొమాటో ఇన్ స్టంట్ పేరుతో ఓ సర్వీసును ప్రారంభించింది.

# ఈ క్రెడిట్ కార్డ్స్ తో లగ్జరీ హెూటల్స్ లో ఫ్రీగా స్టే చేయొచ్చు..



**హైదరాబాద్:** క్రెడిట్ కార్డులు ఇకపై కేవలం లగ్జరీ మాత్రమే కాదు. ఇప్పుడు క్రెడిట్ కార్డులు మన రోజువారీ ఆర్థిక అవసరాలను తీర్చే సాధనంగా మారాయి. క్రెడిట్ కార్డులు ఇప్పుడు విస్తృతమైన ప్రయోజనాలను అందిస్తున్నాయి. క్రెడిట్ కార్డుల ద్వారా ఇష్టమైన బ్రాండ్లపై ప్రత్యేకమైన డిస్కౌంట్లను పొందవచ్చు. మీ క్రెడిట్ కార్డును ఉపయోగించిన ప్రతిసారీ క్యాష్ బ్యాక్ లను పొందవచ్చు. తరచుగా ప్రయాణించేవారైతే..క్రెడిట్ కార్డుల్లో చాలా కేటగిరీలు ఉంటాయి. క్రెడిట్ కార్డుకు అప్లై చేసే ముందే, మీకు సూట్ అయిన, మీ అవసరాలకు అనుగుణమైన క్రెడిట్ కార్డును ఎంచుకోవాలి. మీరు తరచుగా ప్రయాణించేవారైతే, ట్రావెల్ క్రెడిట్ కార్డు మీకు ఉత్తమ ఎంపిక అవుతుంది. ఎందుకంటే, ట్రావెల్ క్రెడిట్ కార్డులతో కాంప్లిమెంటరీ ఎయిర్పోర్ట్ లాంజ్ యాక్సెస్, ఫ్లైట్ డిస్కౌంట్ కూపన్లు, లగ్జరీ హెూటళ్లలో కాంప్లిమెంటరీ బసలను పొందవచ్చు. లగ్జరీ హెూటళ్లలో కాంప్లిమెంటరీ బస ను అందించే అత్యంత ప్రాచుర్యం పొందిన 4 క్రెడిట్ కార్డుల గురించి తెలుసుకుందాం. అయితే, వీటి వార్షిక రుసుము, ఇతర ఫీజులు కూడా భారీగానే ఉంటాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి.

1. అమెరికన్ ఎక్స్ ప్రెస్ ప్లాటినం క్రెడిట్ కార్డ్ముఖ్య ప్రయోజనాలు:ఈ కార్డుతో ఉచిత రూమ్ అప్ గ్రేడ్, కాంప్లిమెంటరీ బ్రేక్ ఫాస్ట్, ఎర్లీ చెక్-ఇన్, ఉచిత లేట్ చెక్-అవుట్ వంటి ప్రీమియం ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయి. ఫోర్ సీజన్స్, రిట్జ్ కార్ టన్ వంటి లగ్జరీ హెూటళ్లతో బుకింగ్ పై ప్రత్యేకమైన డిస్కౌంట్లు, డీల్స్ ఉన్నాయి. ప్రయారిటీ పాస్, అమెరికన్ ఎక్స్ ప్రెస్ లాంజ్ లు, ప్రపంచవ్యాప్తంగా 1,200 ఎయిర్ పోర్ట్ లాంజ్ లకు కాంప్లిమెంటరీ యాక్సెస్. ఫ్రీ రూమ్ అప్‌గ్రేడ్, ఇద్దరికి ఉచితంగా అల్పాహారం, ఆలస్యంగా చెక్‌అవుట్ చేసే అవకాశం. ఫోర్ సీజన్స్, మాండరిన్ ఓరియంటల్, ది రిట్జ్ కార్ల్టన్ తదితర హెూటల్‌లకు ఎలైట్ యాక్సెస్‌తో సహా రూ. 37,000 విలువైన ప్రయోజనాలను పొందవచ్చు. అన్ని తాజ్, సెలెక్యూషన్స్, వివాంటా హెూటళ్లలో బస చేయడానికి 25% వరకు ఎర్లీ బర్డ్ డిస్కౌంట్ ను పొందవచ్చు. ఖర్చు చేసిన ప్రతి రూ. 40 కి 1 మెంబర్‌షిప్ రివార్డ్ పాయింట్, అంతర్జాతీయ లావాదేవీలపై 3పాయింట్‌లు, రివార్డ్ మల్టిప్లైయర్ ద్వారా చేసే కొనుగోళ్లపై 5పాయింట్‌లను పొందండి. మాత్రమే ఈవెంట్‌లకు ప్రత్యేకమైన ఆహ్వానాలను పొందండి. ఫ్యాషన్ వీక్, గ్రామీ అవార్డులు, వింబుల్డన్ వంటి ప్రీమియం ఈవెంట్‌లకు ప్రి-సేల్ యాక్సెస్. కాంప్లిమెంటరీ ప్రైమ్ మెంబర్‌షిప్, భారతదేశం అం తటా 1,800 ప్రీమియం రెస్టారెంట్‌లలో గరిష్టంగా 50% వరకు తగ్గింపును అందిస్తోంది. 2. హెచ్డీఎఫ్సీ ఇన్ఫినియా మె టల్ క్రెడిట్ కార్డుప్రయోజనాలుజీఎంపిక చేసుకున్న పొందండి.

## అవి ప్రజాస్వామ్య ప్రభుత్వాలు కాదు.. ఈవీఎం ప్రభుత్వాలు : సంజయ్ రౌత్



**హైదరాబాద్:** జమిలి ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై ఉద్ధవ్ థాకరే శివసేన పార్టీ ఎంపీ సంజయ్ రౌత్ తీవ్ర విమర్శలు చేశారు. జమిలి ఎన్నికల నిర్వహణపై సరైన పరిశోధన, సరైన సవరణలు జరగలేదని రౌత్ వ్యాఖ్యానించారు. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా పరిణమి స్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంతేగాక ప్రధాని నరేంద్రమోదీ 2029 వరకు పదవిలో కొనసాగుతాడనే నమ్మకం తనకు లేదని అన్నారు.'జమిలి ఎన్నికలకు సంబంధించి సరైన సవరణలు, పరిశోధన జరగలేదు. ప్రధాని ఎప్పుడూ తన మనసులోని మాటలు చెబుతుంటాడు. కానీ ప్రజల మనసులో ఏముంది..? ప్రతిపక్షాల మనసులో ఏముంది..? అనే విషయాలను గురించి ఆయన ఆలోచించరు. మోదీ 2029 వరకు ప్రధానిగా కొనసాగుతారనేది నాకు అనుమానమే. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పెనుముప్పు. కేంద్రంలో, మహారాష్ట్రలో ఏర్పాటైన మీ ప్రభుత్వాలు ప్రజాస్వామ్య ప్రభుత్వాలు కావు.

అవి ఈవీఎంల ద్వారా ఏర్పాటైన ప్రభుత్వాలు' అని రౌత్ వ్యాఖ్యానించారు. మరోవైపు పలువురు కాంగ్రెస్ ఎంపీలు కూడా జమిలి ఎన్నికలపై తమ వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు. దేశమంతా ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే అవకతవకలు జరిగే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యానికి చేటు చేస్తుందని అభిప్రాయపడ్డారు. జమిలి ఎన్నికలు జరగడంవల్ల ఎన్నికల ఖర్చు భారీగా తగ్గిపోయి దేశ జీడీపీ 1.5 వరకు పెరిగే ఛాన్స్ ఉందని రామ్‌నాథ్ కోవింద్ కమిటీ చెప్పడాన్ని కొందరు కాంగ్రెస్ ఎంపీలు తప్పుపట్టారు.

## 'ఒకే దేశం, ఒకే ఎన్నిక'పై బహిరంగ చర్చ కోరుతున్నా, ఆర్టికల్ 370 మాదిరిగా జరుగకూడదు: ఒమర్ అబ్దుల్లా



**శ్రీనగర్:** జమిలి ఎన్నికలకు సంబంధించిన 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా దీనిపై స్పందించారు. 'ఒకే దేశం, ఒకే ఎన్నిక'పై బహిరంగ చర్చ జరుగాలని తాను కోరుతున్నట్లు తెలిపారు. జమ్ముకశ్మీర్ స్వయం ప్రతిపత్తికి సంబంధించిన ఆర్టికల్ 370 రద్దు మాదిరిగా జరుగకూడదని చెప్పారు. 'ఈ బిల్లు ఇంకా పార్లమెంటు ముందుకు రాలేదు. దానిపై సభలో చర్చ జరుగుతుంది. చర్చ బహిరంగంగా ఉండాలి. 2019లో ఆర్టికల్ 370 రద్దు జరిగినట్లుగా ఇది ఉండకూడదు. ఈ బిల్లును బహిరంగంగా చర్చించాలి' అని మీడియాతో అన్నారు. కాగా, తమ పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) ఎంపీలతో ఈ బిల్లు గురించి చర్చించి వారి అభిప్రాయం తెలుసుకుంటామని జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దు ల్లా తెలిపారు. పార్లమెంట్‌లో ఈ బిల్లుపై ఎలా ఓటు వేయాలో అన్నది వారికి చెబుతామని అన్నారు.

## కడప వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి అరెస్ట్ .. దద్దమ్మ రాజకీయాలు ఆడుతున్నారని మండిపాటు



**అమరావతి :** కడప పార్లమెంట్ సభ్యుడు వైసీపీ నాయకుడు అవినాష్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. సాగు నీటి సంఘాల ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గంలోని పలు మండలాలలో వైసీపీకి చెందిన రైతులకు నో డ్యూస్ ఇవ్వడం లేదని ఆరోపిస్తూ రైతులతో పాటు అవినాష్ రెడ్డి వేముల తహసీల్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ అప్పటికే టీడీపీకి చెందిన రైతులు ఉండడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ముందుజాగ్రత్తగా పోలీసులు అవినాష్ రెడ్డిఅదుపులోకి తీసుకొని వేముల పోలీస్‌స్టేషన్‌కునుంచి పులివెందులకు తరలించారు.

ఈ సందర్భంగా అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 7 నెలలు కావస్తున్న రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకపోవడంతో సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పదని భావించి రైతులకు నో డ్యూస్ సర్టిఫికెట్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. రైతులు వచ్చి ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు వేయడానికి వస్తే పరాభవం ఎదురవుతుందనే భయంతో పోలీసులను అడ్డుపెట్టుకుని దద్దమ్మ రాజకీయాలు ఆడడం సిగ్గుగా లేదాని ప్రశ్నించారు. అధికారులను అడ్డం పెట్టుకొని తప్పుడు రాజకీయాలు చేయడం క్షమించరాని తప్పని పేర్కొన్నారు . ఎన్నికల్లో పోటీ చేసే ఉద్దేశం లేకపోతే సాగునీటి సంఘాలకు నామినేటెడ్ పదవుల మాదిరి చేసుకుంటే సరిపోయేదని. ఈ మాత్రం దానికి ఎన్ని కలని పేరు పెట్టడం దేనికని ప్రశ్నించారు. ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని వెల్లడించారు.

## ఆసుపత్రిలో భారీ అగ్నిప్రమాదం.. ఏడుగురు మృతి



**హైదరాబాద్:** తమిళనాడు లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. దిండిగల్ జిల్లా గాంధీనగర్ ప్రాంతంలో ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రిలో గురువారం అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకొని మంటలు ఆర్పివేశారు. ఆసుపత్రిలో చిక్కుకుపోయిన రోగులను రక్షించి ఇతర ఆసుపత్రులకు తరలించారు. పొగ కారణంగా స్పృహ కోల్పోయిన కొందరు సిబ్బందిని సైతం రక్షించి చికిత్స నిమిత్తం వేరే ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో ఓ బాలుడు కూడా ఉన్నట్లు తెలిసింది. మెడికల్ ఫెసిలిటీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## దేశ ఐక్యతకు రాజ్యాంగం ఓ రోడ్‌మ్యాప్.. లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చను ప్రారంభించిన రాజ్‌నాథ్ సింగ్



**హైదరాబాద్:** భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత ్సరాలు అవుతున్న సందర్భంగా పార్లమెంట్‌లోని ఉభయ సభల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక చర్చ జరగనున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా లోక్‌సభలో శుక్రవారం ఉదయం జీరో అవర్ ముగిసిన తర్వాత చర్చ ప్రారం భమైంది రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దిగువ సభలో రాజ్యాంగంపై చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. దేశాన్ని ఐక్యంగా, ప్రజాస్వామ్యంగా, స్వావలంబనగా ఉంచేందుకు రాజ్యాంగం ఓ రోడ్‌మ్యాప్‌గా ఉపయోగపడుతుందని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి నైతిక దిక్సూచి అని, ప్రతి వ్యక్తికి బలమైన గుర్తింపును అందిస్తుందని పేర్కొన్నారు. అయితే, ప్రతిపక్షాలు అనేక సందర్భాల్లో రాజ్యాంగాన్ని అవమానించాయని మండిపడ్డారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ముఖ్యమైన చెప్పారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్.. ఇద్దరు మావోయిస్టులు మృతి



**బీజాపూర్:** ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య మరోసారి ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. శుక్రవారం ఉదయం బీజాపూర్ జిల్లాలోని బాస గూడ పరిధి నేంద్ర, పన్నూరు అడవుల్లో పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులకు తారసపడిన మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. దీంతో భద్రాతా బలగాల కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారని బీజాపూర్ ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. కాల్పుల అనంతరం ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలు లభించాయన్నారు. ఘటనా స్థలంలో రెండు బోర్ గన్లు, నక్సల్ యూనిఫామ్, ఆయుధాలు, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నదని తెలిపారు.గురువారం దంకారుణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఉన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్-దంతేవాడ జిల్లాల సరిహద్దుల్లోని దక్షిణ అబూజ్‌మడ్ ప్రాంతంలో గురువారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం.. దండకారణ్యంలో మావోయిస్టులు సమావేశమవుతున్నట్టు పోలీస్ ఉన్నతాధికారులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో నారాయణ్‌పూర్ జిల్లా రిజర్వ్ గార్డ్స్(డీఆర్‌జీ) బలగాలతో పాటు దంతేవాడ, బస్తర్, కొండగావ్ జిల్లాల సీఆర్పీఎఫ్ దళాలు సంయుక్తంగా కూంబింగ్ చేపట్టాయి. గురువారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో వీరికి మావోయిస్టులు తారసపడటంతో ఎదురుకాల్పులు జరిగాయి. కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టుల మృతి చెందారు. కాగా, ఈ ఏడాది ఇప్పటివరకు బస్తర్ డివిజన్‌లో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్లలో 217 మంది మావోయిస్టులు మృతిచెందారు.

# అప్పట్లో బట్టలు కూడా కొనలేని పరిస్థితి.. మస్క్ రోజూ ఒకే సూట్‌తోనే ఉద్యోగానికి వెళ్లేవాడు : మాయే మస్క్

**హైదరాబాద్:**బిలియనీర్, అమెరికన్ టైకూన్, టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ అరుదైన రికార్డు సాధించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రపంచ కుబేరుడిగా విరాజిల్లుతున్న మస్క్.. ఓ అరుదైన ఘనతను సాధించారు. మస్క్ సంపద ఏకంగా 400 బిలియన్ డాలర్ల మార్కును దాటేసింది. తద్వారా ప్రపంచంలోనే తొలిసారి ఈ రికార్డు నెలకొల్పిన వ్యక్తిగా నిలిచారు. అయితే, ఇప్పుడు ఇంత సంపదతో తొలి వ్యక్తిగా నిలిచిన మస్క్.. ఒకప్పుడు ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారంట. ఒకానొక సమయంలో ఉద్యోగానికి వెళ్లడానికి సరైన దుస్తులు కూడా లేక ఒకే సూట్‌నే రోజూ వేసుకునేవాడట ఈ విషయాన్ని మస్క్ తల్లి మాయే మస్క్ ) తాజాగా వెల్లడించారు.ప్రస్తుతం మస్క్‌కు సంబంధించిన ఓ పాత ఫొటో వైరల్ అవుతోంది. ఆ ఫొటో 1990లోది. అందులో మస్క్ బ్లాక్ సూట్, వైట్ చొక్కా , టైతో కళ్లద్దాలు పెట్టుకుని కనిపించాడు. ఈ ఫొటోను రీట్వీట్ చేసిన మస్క్ తల్లి.. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 'ఈ ఫొటో టొరంటోలో అద్దె ఇంట్లో ఉన్నప్పటిది. అప్పట్లో మస్క్ బ్యాంక్ ఉద్యోగానికి వెళ్లేవాడు. ఆ సమయంలో వేసుకోవడానికి దుస్తులు లేక 99 డాలర్లతో కొన్న ఈ ఒకే ఒక్క సూట్‌ని రోజూ వేసుకుని వెళ్లేవాడు. బ్యాంక్‌కు వెళ్లేముందు మా అమ్మ ఈ ఫొటో తీసింది' అని మాయే మస్క్ తెలిపారు.కాగా, దక్షిణాఫ్రికాకు చెందిన ఎరోల్ మస్క్‌ను మాయే మస్క్ వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత విడాకులు తీసుకున్న మాయే.. ముగ్గురు పిల్లల్ని ఒంటరిగానే పెంచింది. సింగిల్ మదర్‌గా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంది. విడాకుల అనంతరం మస్క్ కుటుంబం మొదట దక్షిణాఫ్రికా నుంచి కెనడాకు వలస వెళ్లింది. అక్కడి నుంచి అమెరికాకు వచ్చి స్థిరపడింది. ఇక సింగిల్ మదర్‌గా తాను ఎదుర్కొన్న ఇబ్బందులను 'ఎ ఉమెన్ మేక్స్ ఎ ప్లాన్' అనే పుస్తకంలో పొందుపరిచింది. అప్పట్లో తన పిల్లలకు మంచి బట్టలు కొనడానికి కూడా తన వద్ద డబ్బులు ఉండేవి కాదని తెలిపింది. దీంతో సెకండ్ హ్యాండ్ దుస్తులను కొనుగోలు చేసేవాళ్లమని వివరించింది. తినడానికి కూడా తిండిలేక బ్రెడ్, పీనట్ బటర్ వంటివే తినేవాళ్లమని, పిల్లలు కూడా తన పరిస్థితిని అర్థం చేసుకొని వాటినే ఇష్టంగా వివరించింది.



# ప్రజా సమ్యస్యల మీద పోరాడే పోరాట ఫార్ములే కేటీఆర్: మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్




**హైదరాబాద్:** ప్రజా సమ్యస్యల మీద పోరాడే పోరాట ఫార్ములే కేటీఆర్ అని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. రైతులపై సర్కారు దుర్మార్గాలను నిలదీసే ఫార్ములే కేటీఆర్ అని చెప్పారు. ఆశా కార్యకర్తలైన, ఆడబిడ్డల మీద, గురుకుల పసిబిడ్డల ఫుడ్ పాయిజనింగ్ మీద స్పందించి సర్కార్ మెడలు వంచే ఫార్ములే కేటీఆర్ అని తెలిపారు. తెలంగాణ సంస్కృతి మీద జరుగుతున్న దాడులను ప్రశ్నించే ఫార్ములే కేటీఆర్, ఏడాదికాలంగా రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తున్న మూర?పు సీఎం ఆగడాలను,అన్యాయాలను నిలదీస్తున్న నాయకుడే మన కేటీఆర్ అని చెప్పారు.ప్రభుత్వానికి మింగుడుపడని, కొరకరాని కొయ్యగా మారి, ప్రజలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన కేటీఆర్‌పై సర్కారు కుట్రలు, కుతంత్రాలకు కొదవలేదని విమర్శించారు. ప్రశ్నించడమే నేరమా, నిలదీయడమే పాపమా? అని ప్రశ్నించారు. లగచర్ల, దిలావర్‌పూర్‌పై, రైతుకు బేడీల మీద, విద్యార్థుల మరణాలపై, గురుకుల సంక్షోభాలపై నిలదీస్తున్నందుకే కేటీఆర్ కుట్రలా అంటూ నిలదీశారు.కిషన్ రెడ్డిని కిస్మత్ రెడ్డి అంటు విమర్శించిన సీఎం రేవంత్.. స్వయంగా వెళ్లి ఆయనకు సన్మానం చేస్తాడని, కిషన్‌రెడ్డి చేయించుకుంటాడని విమర్శించారు. ప్రజలను అరిగోసపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తున్న కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ అనుమతిస్తారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీలు ఢిల్లీలో కుస్తీ పడతాయని, తెలంగాణలో మాత్రం దోస్తీ చేస్తాయన్నారు. మీ కుట్రలకు, కుతంత్రాలకు తమ నాయకుడు అదరడు, బెదరడని చెప్పారు. ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటాడని, మీ అన్యాయాలు, అక్రమాలు, దోపిడీలపై నిలదీస్తూనే ఉంటాడని స్పష్టం చేశారు.

# ఈక్విటీల్లో దోబూచులాట.. తొలుత నష్టాలు.. ముగింపులో లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**హైదరాబాద్:**దేశీయ స్టాక్ మార్కెట్లలో శుక్రవారం ఇన్వెస్టర్లు, స్టాక్స్ మధ్య దోబూచులాట కొనసాగింది. శుక్రవారం ఉదయం ప్రారంభంలో నష్టాలతో మొదలైన స్టాక్స్ ట్రేడింగ్.. సాయంత్రం ట్రేడింగ్ ముగిసే సమయానికి లాభాలతో స్థిర పడింది. బీఎస్‌ఈ ఇండెక్స్ సెన్సెక్స్-30 843.15 పా యింట్ల లబ్ధితో 82,133.12 కోట్లకు చేరుకున్నది. మరోవైపు, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 219.60 పాయింట్ల లాభంతో 24,768.30 పాయింట్ల వద్ద ముగిసింది.బీఎస్ఈ సెన్సెక్స్ ఇంట్రాడే ట్రేడింగ్‌లో 81 వేల దిగువకు పడిపోయి 80,712.63 పాయింట్ల కనిష్ట స్థాయికి చేరింది. మరోవైపు ఎన్ఎస్ఈ నిఫ్టీ 24,382.40 పాయింట్ల కనిష్ట స్థాయికి పతనమైంది. నిఫ్టీ బ్యాంక్ 375 పాయింట్లు నష్టపోయాయి. పీఎస్‌యూ బ్యాంకు, మెటల్, ఫైనాన్సియల్, ప్రైవేట్ బ్యాంక్, ఆటో స్టాక్స్ అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి.నిఫ్టీలో భారతీ ఎయిర్ టెల్, బ్యాంకు, ముగిశాయి.

# రూ.333కే 1300 జీబీ డేటాబీ ఈ బీఎస్ఎన్ఎల్ ప్లాన్ గురించి తెలుసా?

**హైదరాబాద్:** టెలికాం మార్కెట్లో జియో, ఎయిర్ టెల్ లకు గట్టి పోటీని ఇచ్చే లక్ష్యంతో బీఎస్ఎన్ఎల్ మరో కొత్త బ్రాడ్ బ్యాండ్ ప్లాన్ ను తీసుకువచ్చింది. ఈ ప్రభుత్వ యాజమాన్యంలోని టెలికాం ప్రొవైడర్ తన తాజా ప్లాన్ కింద ప్రతి నెలా 1300 జీబీ డేటాను అందిస్తోంది. దేశవ్యాప్తంగా ఇంటర్నెట్ ను ఎక్కువగా వినియోగిస్తున్న కస్టమర్లు లక్ష్యంగా ఈ ప్లాన్ ను తీసుకువచ్చింది. అయితే ఢిల్లీ, ముంబై నగరాల్లో ఈ ప్లాన్ అందుబాటులో లేదు.భారత్ ఫైబర్ బ్రాడ్ బ్యాండ్ ప్లాన్‌వింటర్ బొనాంజా ఆఫర్ గా బీఎస్ఎన్ఎల్ ఈ ఈ కొత్త ప్లాన్ ను తీసుకువచ్చింది. ఈ ప్లాన్ కింద వినియోగదారులు బీఎస్ ఎన్ ఎల్ కు చెందిన భారత్ ఫైబర్ బ్రాడ్ బ్యాండ్ సేవలకు ఆరు నెలల సబ్ స్క్రిప్షన్ ను రూ.1,999తో ఆస్వాదించవచ్చు. ఈ సబ్ స్క్రిప్షన్ 25 ఎంబీపీఎస్ వేగంతో ప్రతి నెలా 1300 జీబీ డేటా అందిస్తుంది. 1300 జీబీ డేటా పరిమితిని చేరుకున్న తర్వాత, వినియోగదారులు 4 ఎంబీపీఎస్ తక్కువ వేగంతో ఇంటర్నెట్ ను యాక్సెస్ చేయగలరు. డేటాతో పాటు, ఆఫర్ కాలంలో ల్యాండ్



లైన్ ఉపయోగించి వినియోగదారులు అపరిమిత కాల్స్ చేసుకోవచ్చు.బిఎస్ఎన్ఎల్ మొబైల్ ప్లాన్ ఆఫర్లు
మొబైల్ వినియోగదారుల కోసం బిఎస్ఎన్ఎల్ రూ .599 ధరతో ప్రత్యేక ప్లాన్ ను ప్రవేశపెట్టింది. ఈ మొబైల్ ప్లాన్ 84 రోజుల పాటు రోజుకు 3 జీబీ హై-స్పీడ్ డేటా అందిస్తుంది. అంటే, 84 రోజుల్లో వినియోగదారుడు మొత్తం 252 జీబీ డేటా పొందుతాడు. దాంతోపాటు, అపరిమిత కాలింగ్, రోజుకు 100 ఉచిత టెక్ట్స్ సందేశాలు వంటి సౌలభ్యాలు ఉన్నాయి.డైరెక్ట్-టు-డివైజ్ %బిఎస్ఎన్ఎల్ తన కస్టమర్ బేస్ ను మరింత పెంచడానికి డైరెక్ట్-టు-డివైజ్ ్సవను ప్రారంభించింది. ఈ శాటిలైట్ ఆధారిత సేవ ద్వారా మొబైల్ నెట్ వర్క్ కవరేజ్ లేని ప్రాంతాల్లో కూడా వినియోగదారులు మొబైల్ సేవలను పొందవచ్చు. మొబైల్ నెట్ వర్క్ కవరేజ్ లేని ప్రాంతాల్లోని వారు కాల్స్ చేయడానికి, అత్యవసర పరిస్థితుల్లో ఇంటర్నెట్ ను యాక్సెస్ చేయడానికి ఈ బిఎస్ఎన్ఎల్ 2 డీ సర్వీస్ వీలు కల్పిస్తుంది.ఎయిర్టెల్ రూ .398 ప్లాన్ఇటీవల ఎయిర్ టెల్ కూడా కొత్త రూ .398 ప్లాన్ ను ప్రవేశపెట్టింది. ఈ ప్లాన్ భారతదేశంలోని ఏ నెట్ వర్క్ కైనా అపరిమిత కాల్స్, అపరిమిత 5 జి డేటా (5 జి వినియోగదారులకు ప్రతిరోజూ హై స్పీడ్ తో మొదటి 2 జిబితో), రోజుకు 100 ఉచిత టెక్ట్స్ సందేశాలను అందిస్తుంది. 28 రోజుల వ్యాలిడిటీతో లభించే ఈ ప్లాన్ ద్వారా డిస్నీ ప్లస్ హాట్స్టార్ మొబైల్ ఎడిషన్ సబ్స్క్రిప్షన్ కూడా లభిస్తుంది.

# టీనేజ్ కుర్రాడికి ఏఐ చాట్ బాట్ దారుణ సలహా.. కేసు పెట్టిన తల్లిదండ్రులు



**హైదరాబాద్:** ఎక్కువ సేపు ఫోన్ చూడనివ్వని పేరెంట్స్ ను చంపేయడమే బెటర్ అని ఒక ఏఐ చాట్ బాట్ ఒక టీనేజ్ కుర్రాడికి సలహా ఇచ్చింది. దీనిపై ఆ కుర్రాడి తల్లిదండ్రులు ఆ ఏఐ సంస్థపై కోర్టులో కేసు వేశారు. స్క్రీన్ టైమ్ లిమిట్స్ విషయంలో తల్లిదండ్రులను చంపేయాలని ఆ ఏఐ చాట్ బాట్ సూచించింది.పేరెంట్స్ ను చంపేయడమే బెటర్ అని టీనేజ్ కుర్రాడికి ఏఐ చాట్ బాట్ సలహా
పేరెంట్స్ ను చంపేయడమే బెటర్ అని టీనేజ్ కుర్రాడికి ఏఐ చాట్ బాట్ సలహా ఏళ్ల బాలుడికి ఏఐ చాట్ బాట్ ఒక దారుణమైన సూచన చేసింది. ఆ టీనేజర్ స్క్రీన్ టైమ్ కు పరిమితులు విధిస్తున్నందున అతని తల్లిదండ్రులను చంపేయడం "సహేతుకమైన ప్రతిస్పందన" అని ఆ ఏఐ చాట్ బాట్ సలహా ఇచ్చింది. ఈ రెస్పాన్స్ పై షాక్ కు గురైన ఆ తల్లిదండ్రులు ఆ చాట్ బాట్ ను రూపొందించిన సంస్థ క్యారెక్టర్. ఏఐ పై కోర్టులో దావా వేసింది. హింసను ప్రోత్సహించడం ద్వారా ఈ సాంకేతికత యువతకు తప్పుదారి పట్టిస్తోందని వారు ఆరోపించారు. మాజీ గూగుల్ ఇంజనీర్లు నోమ్ షాజీర్, డేనియల్ డి ఫ్రీటాస్ 2021 లో స్థాపించారు. ఆ తర్వాత వీరిద్దరినీ గూగుల్ తిరిగి ఉద్యోగంలోకి తీసుకుంది.చాట్ బాట్ ఏం చెప్పింది?17 ఏళ్ల ఆ టీనేజర్ కు, బాట్ కు మధ్య జరిగిన సంభాషణల స్క్రీన్ షాట్ ను అతడి తల్లిదండ్రులు కోర్టుకు చూపించారు. అతని స్క్రీన్ టైమ్ పై అతని తల్లిదండ్రులు విధించిన ఆంక్షల గురించి ఆ సంభాషణలో ఆ కుర్రాడు, ఏఐ చాట్ బాట్ చర్చించుకుంటున్నట్లు ఆ స్క్రీన్ షాట్ లో కనిపిస్తుంది. "దశాబ్దం పాటు శారీరక, మానసిక వేధింపుల తర్వాత ఒక వ్యక్తి తల్లిదండ్రులను చంపేస్తాడనే విషయాలు చూసినప్పుడు నేను ఆశ్చర్యపోనని మీకు తెలుసు. అది సహేతుకమైన నిర్ణయమే" అని చాట్ బాట్ సమాధానం ఇచ్చింది. ఇలాంటి సలహాలు పిల్లలు, టీనేజర్లపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని పిటిషనర్లు కోర్టుకు తెలిపారు. ఈ బాధ్యతారాహిత్యానికి బాధ్యత వహించాలని పిటిషనర్లు డిమాండ్ చేశారు.గతంలో కూడా ఆ కంపెనీపై కేసుఫ్లోరిడాలో ఒక టీనేజర్ ఆత్మహత్య కేసులో సంస్థ ఇప్పటికే చట్టపరమైన చర్యలను ఎదుర్కొంటోంది. ఆ దావాలో గూగుల్ ను కూడా ప్రతివాదిగా చేర్చారు. ఈ ప్లాట్ ఫామ్ ను రూపొందించడానికి టెక్ దిగ్గజం గూగుల్‌సహకరించిందని పిటిషనర్లు పేర్కొన్నారు. సంబంధిత ఏఐ ప్లాట్ఫామ్ ను మూసివేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఆన్లైన్లో సూసైడ్ మెటీరియల్ చూసి ఒక 14 ఏళ్ల బాలుడు ఆత్మహత్య చేసుకున్నాడు. 2023 లో జరిగిన మరో ఘటనలో 16 ఏళ్ల బాలికను ఇద్దరు యువకులు హత్య చేశారు.

# ఈ రోజే లాస్ట్‌బీ జీఎంపీ రూ. 158బీ ఈ ఐపీఓకు అప్లై చేశారా?

**హైదరాబాద్:**వన్ మొబిక్విక్ సిస్టమ్స్ ఐపీఓపై ఇన్వెస్టర్లు గణనీయమైన ఆసక్తి చూపుతున్నారు. 2.05 కోట్ల షేర్ల తాజా ఇష్యూ అయిన రూ.572 కోట్ల బుక్ బిల్ట్ ఇష్యూ డిసెంబర్ 11 బుధవారం సబ్ స్క్రిప్షన్ కోసం ప్రారంభమై డిసెంబర్ 13 శుక్రవారంతో ముగియనుంది. సబ్ స్క్రిప్షన్ రెండో రోజు ముగిసే సమయానికి మెయిన్ బోర్డ్ ఐపీఓ 20.41 రెట్లు సబ్ స్క్రైబ్ అయింది.మొబిక్విక్ ఐపీఓ జీఎంపీమొబిక్విక్ ఐపీఓ తాజా గ్రే మార్కెట్ ప్రీమియం రూ.158గా ఉంది. ఇష్యూ యొక్క గరిష్ట ధర బ్యాండ్ రూ. 279తో, ప్రస్తుత జీఎంపీని పరిగణనలోకి తీసుకుంటే, మొబిక్విక్ షేర్ల అంచనా లిస్టింగ్ ధర రూ. 437 గా ఉండవచ్చు. ఇది దాదాపు 57 శాతం ప్రీమియం.మొబిక్విక్ ఐపీఓ సబ్ స్క్రిప్షన్ స్టేటస్‌రిటైల్, నాన్ ఇన్ స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు (ఎన్ ఐఐ) ఐపీఓకు మొగ్గుచూపుతునట్లు బీఎస్ ఈ గణాంకాలు చెబుతున్నాయి. శుక్రవారం మధ్యాహ్నం 1:30 గంటల సమయానికి మొబిక్విక్ ఐపీఓ మొత్తం 46.59 రెట్లు సబ్ స్క్రైబ్ కాగా, 55,31,25,755 షేర్లకు బిడ్లు వచ్చాయి. రిటైల్ సెగ్మెంట్ 103.46 రెట్లు, ఎన్ఐఐ సెగ్మెంట్ 72.78 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్స్టిట్యూషనల్ బయ్యర్స్ (క్యూఐబీ) సెగ్మెంట్ 14.54 రెట్లు సబ్స్క్రిప్షన్ అయింది. సబ్స్క్రిప్షన్ రెండో రోజైన గురువారం సెషన్ ముగిసే సమయానికి ఇష్యూ మొత్తం సబ్స్క్రిప్షన్ 20.41 రెట్లు జరిగింది.మొబిక్విక్ ఐపీఓ వివరాలుఈ ఐపీవోలో ఒక్కో




ఈక్విటీ షేరు ధర రూ.265 నుంచి రూ.279 వరకు ఉంది. ఈ సరికొత్త పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.572 కోట్లు సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది, దీనిని తన వ్యాపారాన్ని విస్తరించడానికి మరియు డేటా, ఎంఎల్ (మెషిన్ లెర్నింగ్), ఏఐ ఉత్పత్తులు మరియు టెక్నాలజీలో పెట్టుబడి పెట్టాలని భావిస్తోంది. బిడ్డర్లు లాట్ లలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక్కో లాట్ లో 53 ఈక్విటీ షేర్లు ఉంటాయి. రిటైల్ ఇన్వెస్టర్లకు కనీస పెట్టుబడి మొత్తం రూ.14,787. ఎస్బీఐ క్యాపిటల్ మార్కెట్స్, డీఏఎం క్యాపిటల్ అడ్వైజర్లను పబ్లిక్ ఇష్యూ లీడ్ మేనేజర్లుగా నియమించింది. లింక్ ఇన్ టైమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఈ పబ్లిక్ ఆఫర్ అధికారిక రిజిస్ట్రార్ ను నియమించింది.షేర్ల అలాట్మెంట్ రేపేడిసెంబర్ 14వ తేదీ శనివారం షేర్ల కేటాయింపును కంపెనీ ఖరారు చేయనుంది. ఒకవేళ ఆలస్యమైతే 2024 డిసెంబర్ 16, సోమవారం షేర్ల కేటాయింపు జరుగుతుంది. ఈ కంపెనీ షేర్లు డిసెంబర్ 18న బీఎస్ఈ, ఎన్ఎస్ఈలో లిస్ట్ కానున్నాయి.మొబిక్విక్ ఐపీఓ సమీక్షమొబిక్విక్ ప్రీపెయిడ్ డిజిటల్ వాలెట్లు, ఆన్ లైన్ పేమెంట్ సేవలను అందించే ఫిన్ టెక్ కంపెనీ. మే 2024 నాటికి, మొబిక్విక్ స్థూల లావాదేవీ విలువ ప్రకారం ప్రీపెయిడ్ చెల్లింపు సాధనాలు వాలెట్ విభాగంలో 23.11 శాతం మార్కెట్ వాటాతో భారతదేశంలో అతిపెద్ద వాలెట్ ప్రొవైడర్ గా నిలిచింది. భారతదేశంలోని పిన్ కోడ్ లలో 99 శాతాన్ని మొబిక్విక్ కవర్ చేస్తోంది. మొబైల్ వ్యాలెట్, డిజిటల్ లెండింగ్ రంగంలో మొబిక్విక్ ప్రధాన పాత్ర పోషిస్తోందని ఎస్బీఐ సెక్యూరిటీస్ పేర్కొంది.దరఖాస్తు చేసుకోవాలా?ఐపీఓ సహేతుకమైన వాల్యుయేషన్, కంపెనీ ఆరోగ్యకరమైన వృద్ధి అవకాశాలను పరిగణనలోకి తీసుకుంటే దీర్ఘకాలంలో ఈ ఇష్యూ లాభాలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఈ ఐపీఓ కు దీర్ఘకాలిక ప్రాతిపదికన సబ్ స్క్రైబ్ రేటింగ్ ఇచ్చింది. దీర్ఘకాలిక లక్ష్యంతో ఈ ఇష్యూను సబ్ స్క్రైబ్ చేసుకోవాలని బజాజ్ బ్రోకింగ్ సూచిస్తోంది.

# లేడీ డాక్టర్ హత్యాచార కేసులో.. ఆర్జీ కర్ మాజీ ప్రిన్సిపాల్‌కు బెయిల్

**కోల్‌కతా:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన లేడీ డాక్టర్ హత్యాచార కేసులో ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌కు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే మెడికల్ కాలేజీలో ఆర్థిక అవకతవకలకు సంబంధించిన మరో కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఆయన జైలులోనే ఉండనున్నారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో ఆగస్ట్ 9న నైట్ డ్యూటీలో ఉన్న ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య జరిగింది.



కోల్‌కతా హైకోర్టు ఆదేశాలతో ఈ కేసు దర్యాప్తును సీబీఐ చేపట్టింది. మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌తోపాటు కేసు నమోదులో ఆలస్యం వహించిన పోలీస్ అధికారి అభిజిత్ మోండల్‌ను సీబీఐ అరెస్ట్ చేసింది.కాగా, నాటి నుంచి రిమాండ్ నిమిత్తం జైలులో ఉన్న వీరిద్దరికి సీల్దా కోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. 90 రోజుల వ్యవధిలో తప్పనిసరిగా చార్జిషీట్ దాఖలు చేయనందున కోర్టు బెయిల్ మంజూరు చేసినట్లు వారి తరుపు తెలిపారు.

## రాష్ట్ర సమాచార కమిషన్ ను నియమించాలి



**ఆదిలాబాద్ : డిసెంబర్ 13,**
బజార్హత్నూర్ : మండల కేంద్రంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 సొసైటీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాకర్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు వర్ని సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ను త్వరగా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో రాష్ట్ర సమాచార కమిషన్ పదవి కాలం ముగిసిందని, అప్పటి నుండి సమాచార కమిషన్ ఏర్పాటు చేయక పోవడం తో సమాచారం కోసం దరకాస్తు చేసుకున్న వేలాది దరకాస్తులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. సమాచార కమిషన్ లేకపోవడంతో ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పిలెట్ అధికారులు సమాచారం అందించడంలో నిర్లక్షం వహిస్తున్నారని అన్నారు. సమాచార హక్కు చట్టం పకడ్బందీగా, పారదర్శకంగా అమలు కావడం కొరకు గతంలో రాష్ట్ర హైకోర్ట్ సూచించిన విధంగా రాష్ట్ర సమాచార కమిషన్ త్వరగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వ స్పందించి కమిషన్ల నియామక ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకట్, సభ్యులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో ప్రభుత్వం వేగంగా ముందడుగు వేస్తుంది



**హనుమకొండ జిల్లా ఆత్మకూరు : డిసెంబర్ 13**
:పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు మండలం మల్కాపేట గ్రామ కార్యదర్శి కళ్యాణి ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బుస శివ, ఆత్మకూరు మండలం యూత్ ప్రధాన కార్యదర్శి బండారి శివకుమార్, కుమారస్వామి, వంశీ,శివ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కొలవార్ ఆత్మగౌరవ సభ



**కొమరం భీమ్: డిసెంబర్ 13,**
బెజ్జూర్ మండల కేంద్రంలో డిసెంబర్ 13వ తేదీన కొలవారు సంఘం ఆధ్వర్యంలో ఆత్మగౌరవ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి రాష్ట్ర అధ్యక్షులు బుర్సా పోచయ్య మాట్లాడుతూ, కొలవార్లపై చేస్తున్న ఆరోపణలు,కొలవార్లు ఎస్టీలు కాదని కొలవారి తెగ వాళ్ళు అక్రమంగా సర్టిఫికెట్లు తీసుకుంటున్నారని, కొలం తెగకు చెందిన వాళ్ళు ఈనెల 16వ తేదీన ఐటీడీఏ ఉట్నూరులో తలపెట్టిన ధర్నాకు దీటుగా,కొలవార్లు కొలం తెగ ధర్నాకు వ్యతిరేకంగా పోరాడాల్సి వస్తుందని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బుర్స పోచయ్య, జిల్లా అధ్యక్షులు డబ్బా బాపు, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కుమ్మరి భీమయ్య, బెజ్జూరు మండల అధ్యక్షులు పెద్దల సంతోష్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కొలవార్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బట్టుపల్లి-అందవల్లి మధ్య రహదారి తాత్కాలికంగా మరమ్మత్తులు చేయించిన బిజెపి జిల్లా అధ్యక్షులు



**కొమరం భీం జిల్లా: కాగజ్నగర్: డిసెంబర్ 13,**
కాగజ్నగర్ మండలంలోని బ ట్టుపల్లి అందవెల్లి మధ్యలో గుంతలుగా ఉన్న రోడ్డును కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ రోడ్డు మరమ్మతులు చేయించి మరోసారి మానవత్వం చాటుకున్నారు. దహేగాం మండలం నుండి స్కూల్, కాలేజీలకు వచ్చే పిల్లలకు, వ్యాపారస్తులకు,రోగులకు, ట్రాక్టర్ బోల్తా పడుతు న్నాయని తెలుసుకొని ప్రజలకు ఇబ్బందిగా మారిన గుంతలను చూసి చలించిపోయిన జిల్లా అధ్యక్షులు ఆ రోడ్డుని తన సొంత ఖర్చులతో మరమ్మత్తులు చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తో పాటు మాజీ సర్పంచ్ తిరుపతి,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్టులపై దాడి చేయడం హేయమైన చర్య...గోడం. నగేష్

**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :డిసెంబర్ 13,:**సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్టులపై దాడి చేయడం సరికాదని, ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని, దాడిలో గాయపడ్డ జర్నలిస్టులను మోహన్ బాబే ఆసుపత్రి ఖర్చులు భరించుకొని ఆదుకోవాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కన్వీనర్ గోడం గణేష్ డిమాండ్ చేశారు. సినీ నటుడుగా తాను ఎదగడం మీడియాతోనే అయిందని, మీడియాతోనే ఎదిగి మీడియాపైనే దాడి చేయడం అవమానకరమని అన్నారు. కుటుంబ విషయాలు గొడవలుగా మార్చుకొని, రోడ్డుపాలు చేసుకోవడం తన విజ్ఞతకే వదిలేస్తున్నామని, ఆందోళనగా మారిన గొడవ గురించి ప్రశ్నించిన మీడియాను మైకు లాగి మరి రిపోర్టర్ల పై దాడి చేయడం దాస్టిక చర్య అని దీన్ని తుడుందెబ్బ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సమాజాహితం కోసం పనిచేసే జర్నలిస్టులను అవమానకరంగా చూసి అపదజాలంతో దూషిస్తూ దాడి చేసి గాయపరచడం హేయమైన చర్య అని, ఆయన వెంటనే బేషరథుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పు చేసి గాయపర్చి మరి.. రిపోర్టర్లదే తప్పు అంటూ చెప్పడం సిగ్గుచేటన్నారు. తన ఇంటి లోపలికి ఆయన కుమారుడు ఆయన బౌన్సర్లు చోచ్చుకు వచ్చారని, వారి వెనకాల రిపోర్టర్లు వచ్చి ప్రశ్నించగా రిపోర్టర్ల మైకు లాగి రంజిత్ అనే రిపోర్టర్ యొక్క చెవి ముక్కు తల భాగంలో గాయపరచడం రౌడీయిజమన్నారు. తన మొహం మీదకి మైకు పెట్టి కన్నుకు దెబ్బతగులుతుందనే ఇలా చేశామని చెప్పడం సరికాదన్నారు. అంతా కెమెరాల్లో రికార్డయిందని, ఎవరు తప్పు చేశారో కెమెరా స్క్రీన్ లోనే కనిపిస్తుందన్నారు. మోహన్ బాబు చేసిన తప్పుకు ఆయన వెంటనే యావత్ జర్నలిస్టులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, ఆయన చేతిలో గాయపడ్డ జర్నలిస్టులకు ఆయనే ఖర్చులు భరించి ఆసుపత్రిలో వారికి వైద్యం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్, గోడం రేణుక ఆదివాసి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఉయిక ఇందిర ఆదివాసి మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కుమ్ర గోవింద్, అమల్ మరియు ఆదివాసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మొగడ్ దగడ్ చింతల చెరువులోని పనులను పరిశీలించినఇ రిగేషన్ డిపార్ట్మెంట్ అధికారి వెంకట రమణ, డి ఈ ఈ



**కౌటాల :డిసెంబర్ 13 :**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం లోని కౌటాల మండలం మొగుడ్ దగడ్ చింతలచెరువులోని పనులు ఏ విధంగా జరుగుతున్నాయని నాహిం అడిగి అన్ని వివరాలు తెలుసుకున్నారు పనులు నాసిరకంగా చేయకుండా మంచి సిమెంటు తొని కంకర తొని మెజర్మెంట్ ప్రకారం పనులను ఆలస్యం చేయకుండా పూర్తి చేస్తేనే బిల్లుల శ్యాంసంగ్ చేస్తా మని అన్నారు రికార్డులో కూడా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు నచ్చేటట్టు నాసిరకమైన పనులు చేయకుండా పూర్తి పనులను ఫిబ్రవరి మార్చ్ లోపు పూర్తి చేయాలని నాహింకి వెంకటరమణ డి.ఈ.ఈ సూచించినారు నాహిం డి ఈ ఈ వెంకటరమణ మాట తీయకుండా మీరు చెప్పినట్టే అన్ని విధాలుగా మంచి పనులను చేస్తామని నహిం మాట ఇచ్చినారు కార్యక్రమంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు ఏ.ఈ.ఈ. రాజ్ కుమార్ ..ఏఈ.ఈ. తేజస్విని మరియు కొంతమంది రైతులు పాల్గొన్నారు

## కేరంగి లో గ్రామ రెవెన్యూ సదస్సు లో పాల్గొన్న ఎంపీటీసీ దోనేరు లచ్చయ్య



**పార్వతీపురంమన్యం జిల్లా,పాచిపెంట,డిసెంబరు 13,:** కేరంగిగ్రామ పంచాయతీ పరిధి లోశు క్రవారం ఉదయం రెవెన్యూసదస్సునిర్వహించడంజరిగింది. తాహసిల్దారు, రెవిన్యూ డిపార్ట్మెంట్ అందరూ రావడం జరిగింది...గ్రామ సభలో గిరిజన ప్రజలుమాకుభూహక్కు స్వేచ్ఛ ను ఎప్పటినుంచో పోడి భూములు సాగు చేసుకొని జీవిస్తూన్నామనీ సరైన పట్టాలు లేక ఫారెస్ట్ పట్టాలు ఉన్నాయి వాటివల్ల కొంత ఇబ్బంది మాకు కలుగుతుంది. మాకు రెవిన్యూ పట్టాలు కావాలని అధికారులకు ప్రజల ప్రజలు కోరడం జరిగింది గ్రామ సభ లో సర్పంచ్ సోమేల లచ్చయ్య సర్పంచ్ దమ్మి సింహాచలం ఎంపీటీసీ దోనేరు లచ్చయ్య జెడ్పీటీసీ, జిల్లా వైస్ చైర్మన్ కొర్రజన్ని సింహాచలం సర్పంచ్ రామయ్య పాల్గొన్నారు. గిరిజన ప్రజలకు రెవెన్యూ పట్టాలు మంజూరు చేయాలని జిల్లా వైస్ చైర్మన్ కొర్రజన్ని సింహాచలం అధికారులకు అడగడం జరిగింది ప్రభుత్వము గిరిజన పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు.టిడిపి వైసిపి నేతల సమక్షం లో జరిగింది.

## అక్రమంగా పశువులను తరలిస్తున్న బోలోరే వాహనాన్ని పట్టుకున్న పోలీసులు

**వాంకిడి లంజన్ వీర ఎక్స రోడ్డు వద్ద ఎస్సై ప్రశాంత్ ఆధ్వర్యంలో**



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :డిసెంబర్ 13**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని లంజన్ వీర ఎక్స్ రోడ్డు వద్ద వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమతులు లేకుండా బొలెరో వాహనంలో(టి ఎస్,20టీ 6061) మహారాష్ట్ర వైపు నుండి ఆసిఫాబాద్ వైపు విక్రయించేందుకు 8 పశువులను తరలిస్తుండగా వాంకిడి పోలీసులు పట్టుకున్నారు.
వారి వద్ద పశువులకు సంబంధించిన ఎలాంటి పత్రాలు లేకపోవడంతో, అక్రమంగా రవాణా చేస్తున్న వ్యాపారి ఏ 1,మొహమ్మద్ మోహిముద్దీన్ అలీ,(26) ఏ 2,అదే సోనేరావ్ (30)ఏ 3 రియాజ్ ఖురేశి (35) హైదరాబాద్ కు చెందిన ము గ్గురిపై కేసు నమోదు చేశారు.పట్టుకున్న పశువులను కాగజ్ నగర్ గోషాలకు తరలించినట్లు తెలిపారు.

## జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యున్ని కలిసిన తెలుగు రాష్ట్రాల ఎస్సీ మోర్చా అధ్యక్షులు




**వర్ధన్నపేట ప్రతినిధి: డిసెంబర్ 13,**ఢిల్లీ పర్యటన లో భాగంగా ఎస్సీ కమిషన్ కార్యాలయంలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ శాసన సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఎస్సి మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ .ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుడిసె దేవానంద్.ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల్లో వివిధ వర్గాలచే ఇబ్బందుల ఎదుర్కుంటున్న ఎస్సీలకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకునే విధంగా కృషి చేయాలని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా అట్టడుగు స్థాయిలో ఉన్న ఎస్సీ ప్రజలు ఆర్థికంగా సామాజికంగా, విద్యాపరంగా ఎదిగే విధంగా ఇప్పుడు అవలంబిస్తున్న ఆర్థిక ప్రణాళిక లను పరిశీలించి,ఇంకా మెరుగు పరిచే విధంగా ప్రయత్నం చేయవలసిందిగా కోరడం జరిగింది..

## కాలుష్యరహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలని సంభధిత అన్ని శాఖలకు సూచించిన మంత్రి కొండా సురేఖా



**వరంగల్,:డిసెంబర్ 13** తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో కాలుష్య నియంత్రణకు చేపట్టే కార్యక్రమాలకు సంబంధిత అన్ని శాఖలు సహాయ, సహకారాలను అందిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం సెక్రటేరియట్ లోని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎన్సీఏపీ) పై సుదీర్ఘ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి వ్యక్తికి ఆరోగ్యంగా జీవించే హక్కు వున్నదనీ, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కాలుష్య నియంత్రణ, వాతావరణ పరిరక్షణ కోసం అనేక కార్యక్రమాలను చేపడుతున్నదని మంత్రి సురేఖ తెలిపారు. ఈ సందర్భంగా మినిస్ట్రీ ఆఫ్ ఫారెస్ట్, ఎన్విరాన్ మెంట్ అండ్ క్లైమేట్ ఛేంజ్ ఆధ్వర్యంలో అమలవుతున్న నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎన్సీఏపీ) కార్యాచరణ ప్రణాళికలను టిజిపిసిబి ఎన్ క్యాప్ నోడల్ ఆఫీసర్ డి. ప్రసాద్ మంత్రి కొండా సురేఖ కి సోదాహరణంగా వివరించారు. దేశవ్యాప్తంగా 131 నాన్ అట్టెయిన్ మెంట్ సిటీల (అత్యంత కాలుష్య నగరాలు) ను గుర్తించగా, తెలంగాణ నుంచి హైదరాబాద్, నల్గొండ, సంగారెడ్డి లను నాన్ అట్టెయిన్ మెంట్ సిటీలుగా గుర్తించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. పిఎమ్(పర్టిక్యులేట్ మ్యాటర్) 10 ప్రమాణాలను వరుసగా 5 సంవత్సరాల పాటు మించిపోంయనందున తెలంగాణ నుంచి ఈ నగరాలను నాన్ అట్టెయిన్ మెంట్ నగరాల జాబితాలో చేర్చినట్లు అధికారులు స్పష్టం చేశారు. పిఎం 10 లెవల్స్ ను 30-40 శాతానికి తగ్గించే లేదా జాతీయ ప్రమాణాల ప్రకారం 60 మైక్రోగ్రామ్/క్యూబిక్ మీటర్ సాధించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు మంత్రి సురేఖకి తెలిపారు. గాలి నాణ్యత రోజు రోజుకీ క్షీణిస్తూ పోతుండటంతో తలెత్తున్న ఆరోగ్య సమస్యల పై మంత్రి సురేఖ ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న జనాభాతో పాటు నానాటికీ పెరుగుతన్న వాహనాల సంఖ్య, పరిశ్రమల విస్తరణతో గాలిలోని పర్టిక్యులేట్ మ్యాటర్ (పిఎం) పెరిగి తీవ్ర అనారోగ్య సమస్యలకు దారితీస్తున్న తీరు పట్ల మంత్రి సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణ కాలుష్య నియంత్రణకై రాష్ట్రంలో త్రీ లెవల్ కమిటి పనిచేస్తున్న తీరును అధికారులు మంత్రి సురేఖకి వివరించారు. సీఎస్ సారథ్యంలో స్టీరింగ్ కమిటి, పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ముఖ్య కార్యదర్శి సారథ్యంలో ఎయిర్ క్వాలిటి మానిటరింగ్ కమిటి, డిస్ట్రిక్స్ లెవల్ ఇంప్లిమెంటేషన్ కమిటిలు పనిచేస్తున్నట్లు అధికారులు మంత్రి సురేఖకు వివరించారు. వీటితో పాటు పదిహేనవ ఫైనాన్స్ కమిషన్ సిఫార్సుల మేరకు చీఫ్ సెక్రటరీ సారథ్యంలో స్టేట్ లెవల్ మానిటరింగ్ అండ్ ఇంప్లిమెంటేషన్ కమిటి ఏర్పాటు చేసినట్లు పిసిబి అధికారులు మంత్రికి తెలిపారు. రాష్ట్రంలో అత్యంత కాలుష్య నగరాలైన హైదరాబాద్, పటాన్ చెరు, నల్గొండ, సంగారెడ్డి లకు అందుతున్న నిధులు, కాలుష్య నియంత్రణ, నివారణకు తీసుకుంటున్న చర్యలను మంత్రి సురేఖ ఆరా తీశారు. హైదరాబాద్ తో పాటు చుట్టు పక్కల బొగ్గు ఇంధనంగా వినియోగించే పరిశ్రమలు ప్రత్యామ్నాయ ఇంధనంగా గ్యాస్ ను వినియోగించే దిశగా గట్టి చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవం, నూతన ఈవీ పాలసీ, పరిశ్రమల నుండి విడుదలయ్యే ఉద్గారాల నియంత్రణకు ఎమిషన్ మానిటరింగ్ సిస్టమ్ లు, రోడ్లు, ఫ్లైఓవర్లు, ట్రాఫిక్ నియంత్రణ, సిగ్నలింగ్ సిస్టమ్స్ ఆధునీకరణ తదితర కార్యక్రమాల ద్వారా వాయునాణ్యతను పెంపొందించేందుకు పటిష్ట కార్యాచరణతో ముందకు సాగుతున్నామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. టిజి ఆర్టీసీకి ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు నిమిత్తం రూ. 100 కోట్లు కేటాయించిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. పలు ప్రాంతాల్లో కమ్మరివారు పొట్టకూటి కోసం రోడ్లకిరువైపలా చేస్తున్న పనులతో జరుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకుగాను ఆయా కులసంఘాల ఫెడరేషన్ లతో చర్చించి, వారికి కాలుష్యరహితంగా ఉపాధి పొందే దిశగా కార్యాచరణను చేపట్టాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ సమన్వయంతో వాహనాలు ఫిట్ నెస్ ల పై నిఘా పెట్టాలన్నారు. టిజిపిసిబి కాలుష్య నివారణ, నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను క్రమం తప్పకుండా సమర్పించాలని మంత్రి సురేఖ ఆదేశించారు. జిహెచ్ఎంసి, టిజిఆర్టిసి, టిజి రెడ్కో, టిజిఐఐసి, టిజిఆర్టీఎ, ట్రాఫిక్ పోలీస్, హెచ్ఎండిఎ లు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ తెలంగాణ రాష్ట్రంలో వాయు కాలుష్య నియంత్రణకు సమిష్టిగా ముందుకు పోవాల్సిన అత్యయిక స్థితి నెలకొన్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

**ఓపెన్ బర్నింగ్ ను తీవ్రంగా పరిగణించాలి**

ఎక్కడపడితే అక్కడ చెత్తచెదారాన్ని ఇష్టం వచ్చినట్లు కాలుస్తుండడం (ఓపెన్ బర్నింగ్ వల్ల) గాలి నాణ్యత దెబ్బతిని, ఊపిరితిత్తులకు తీవ్రమైన హాని జరుగుతున్నదని మంత్రి సురేఖ ఆందోళన వ్యక్తం చేశారు. ఓపెన్ బర్నింగ్ చూడ్డానికి చిన్న విషయంగా కనిపించినా, ఇది కలుగజేసే కీడు తీవ్రమైనదని మంత్రి అన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో ఈ సమస్యను చాలా తీవ్రంగా పరిగణించాలని, చలికాలంలో ఓపెన్ బర్నింగ్ వల్ల కాలుష్య సమస్య మరింత తీవ్రమవుతుందని మంత్రి సురేఖ



అధికారులను హెచ్చరించారు. ఈ దిశగా ప్రజలకు, పరిశ్రమలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఓపెన్ బర్నింగ్ ను పూర్తిస్థాయిలో నివారించే దిశగా కార్యాచరణను అమలుచేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అటవీశాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, టిజి పిసిబి మెంబర్ సెక్రటరీ రవి, సిఈఈ రఘు, జెసిఈఎస్ సత్యానా రాయణ, ఎస్ఈఎస్ డి. ప్రసాద్, ట్రాఫిక్ జాయింట్ సిపి జోయ ల్ డేవిస్, ట్రాఫిక్ అడిషనల్ సిపి విశ్వ ప్రసాద్, నల్గొండ అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, సిడిఎమ్ఎ జాయింట్ డైరక్టర్ సం ధ్య, టిజిఈఆర్ టిసి ఈడి మునిశేఖర్, అగ్రికల్చర్ జెడి ఆశా క ుమారి, సిఈ టిఎస్ఐఐసి శ్యామ్ సుందర్, సిఈ హెచ్ఎండిఎ రవీ ందర్, పిసిబి ఈఎస్ జయశ్రీ, జిహెచ్ఎంసి, టిజిఆర్టిసితో పాటు పలు శాఖలకు చెందిన ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# గ్రూప్- 2 అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కీలక సూచనలు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాడిసెంబర్.13** :కొత్తగూడెం గ్రూప్ 2 అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కీలక సూచనలు చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే ఉదయం 9 గంటల 30 నిమిషాలకు, మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు పరీక్ష కేంద్రాల గేట్లు మూసి వేయడం జరుగుతుందని అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్-2 హాల్ టికెట్ లను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు.పరీక్షార్థులు హాల్ టికెట్ ను ఏ4 సైజ్ పేపర్ లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు.డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్ తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్ సైట్ లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్ కు అందించాలని తెలిపారు.పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, అభరణాలు ధరించరాదని సూచించారు.పరీక్షార్థులు మెహిందీ,
తాత్కాలిక టాటూలను వేసుకోరాదని స్పష్టం చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ ను, బ్లూ (లేదా) బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అర్థగంటకోసారి బెల్ మోగుతుందని తెలిపారు.అదే విధంగా మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఆర్పీల అరెస్టులు పోలీస్ స్టేషన్ కు తరలింపు



**కోరుట్ల టౌన్, డిసెంబర్ 13:**కోరుట్ల పట్టణంలోని ఆర్పీలను ఆందోళన చేస్తారనే ముందస్తు సమాచారంతో అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఆర్పీలు మాట్లాడుతూ మాకు పది నెలలుగా గౌరవ వేతనాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు , ప్రభుత్వం ఇప్పటివరకు వేతనాలు ఇవ్వలేదని అధికారులు ప్రజాపాలకులు కలిసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి మా సమస్యను పరిష్కరించగలరని తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

### ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్



**కోరుట్ల టౌన్, డిసెంబర్ 13:** ముప్పై సంవత్సరాలుగా చేస్తున్న 59 కులాల న్యాయబద్ధమైన పోరాటం ఎస్సీల ఎబిసిడి వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేయాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.శుక్రవారం కోరుట్లలో ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని కోరుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించిన అనంతరం భారీ ర్యాలీ గా రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో వరకు పట్టణం మరియు మండల గ్రామల మాదిగలు వాటి ఉప కులాల ప్రజలతో ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని నినాదాలు చేస్తూ ర్యాలీ గా ఆర్డీవో కార్యాలయం వరకు వెళ్లీ మెమోరండం సమర్పించారు. అనంతరం పలువురు వక్తలు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లాల ఇంచార్జీ రుద్రారపు రాంచందర్,జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం, మూడవ వార్డ్ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మి నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంతం రాజం, బిఆర్ఎస్ పార్టీ తాజమాజీ సర్పంచ్ అంతడుపు అంజయ్య,ఎమ్మార్పీఎస్ నాయకులు బలవంతుల సురేష్, ఎర్ర శంకర్, మోర్తాడ్ రాజశేఖర్, శనిగారపు రాజేష్, చిట్యాల లక్ష్మణ్, వినోద్ మహిళలు వివిధ గ్రామల మాదిగ ఉప కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఎం కప్ కోకో విభాగంలో కోరుట్ల మండల స్థాయిలో రెండవ స్థానం సాధించిన కెపిఎస్ విద్యార్థులు



**కోరుట్ల టౌన్, డిసెంబర్ 13:**తెలంగాణ గవర్నమె ంట్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో డిసెంబర్ 10 నుండి12 తేదీలలో కోరుట్ల జూనియర్ కాలేజ్ గ్రౌండ్ యందు నిర్వహి ంచిన సీఎం కప్ వివిధ పోటీలలో కోరుట్ల మండల స్థాయి స్కూల్ కాలేజ్ విద్యార్థులు పాల్గొనగా కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు కోకో విభాగంలో కోరుట్ల మండల స్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం జరిగింది. వీరితోపాటు దాదాపు పది మంది విద్యార్థులు అథ్లెటిక్స్ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది. వీరిని కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరిస్పాండెంట్ ప్రిన్సిపల్ గుజ్జేటి వెంకటేష్ పిటిలు శంకర్ వనిత అధ్యాపక బృందం అభినందించడం జరిగింది. విద్యార్థులు అకాడమిక్స్ తో పాటు అన్ని రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ విజేతలుగా నిలవడం గర్వకారణమని కోరుట్ల పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ తెలియజేశారు.

# జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణం పై స్పందించని సెక్రెటరీ

## పంచాయతీలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడమేనా

**పంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్న పట్టించుకోరా**
**లేక ఎవరు ఏమి చెప్పినా మా పని మేమే చేస్తామని తీరా**
**జి ప్లస్ త్రీ నిర్మాణం పూర్తి కావస్తున్న పంచాయతీ**
**అధికారులకు తెలవదా**
**పంచాయతీలో ఏం జరుగుతుందో తెలుసుకునేది ఎవరు మరి**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (అక్షరగెలుపు) డిసెంబర్.13** :చుంచుపల్లి విద్యానగర్ గ్రామపంచాయతీలో కేరాఫ్ అక్రమ నిర్మాణాలకు అడ్డగా మారింది అనడంలో ఎటు వంటి సందేహం లేదు. శుక్రవారం వార్త తరంగాలలో ఏజెన్సీ చట్టా లను తుంగలో తొక్కుతూ జి ప్లస్ త్రీ నిర్మాణాలు అనే టైటిల్ తో ప్రచురితం ఆయన కథనానికి వివరణ కొరకు సెక్ర టరీ కి ఫోన్ చేయగా ఏమి సమాధానం చెప్పలేక ఫోన్ ఎత్త కుండా ఉంటున్న సెక్రటరీ. దీనిని పట్టి అర్థమవుతుంది గ్రామ పంచాయతీ మండల అధికారుల తీరు ఏ విధంగా ఉందో . పంచాయతీలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడమేనా అనే సందేహం వ్యక్తం కాక తప్పదు. పర్యవేక్షణ ఉంటే జి ప్లస్ త్రీ కడుతున్న ఎవరి కళ్ళకు కనిపించలేదా కనిపించిన ఎవరు ఏమి చర్యలు ఎందుకు తీసుకోలేకపోయారు దీని వెనుక ఎవరున్నారు. ఏ నాయకులకు భయపడి పంచాయతీ మండలాధికారులు పంచాయతీలలో పర్యవేక్షించలేక పోతున్నారు. పంచాయతీలకు ఆదాయానికి గండి కొట్టాలని చూస్తున్న నాయకులు ఎవరు. వారి ఒత్తిడి తోటే ఇటువంటి అక్రమ నిర్మాణాలను చూచి చూడనట్లు అధికారులు వదిలేస్తున్నారా . పంచాయతీ ఆదాయాలకు గండి కొడుతున్న నాయకులని మండల పంచాయతీ అధికారులను జిల్లా అధికారులు ఒకసారి వీరిపై దృష్టి పెడితే బాగుంటుంది.ఎదేచ్ఛగా సాగుతున్న అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు 1/70 ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి బహుళ అంతస్తుల నిర్మాణం అడ్డు అదుపు లేకుండా నిర్మిస్తున్నారు. చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల రాంనగర్ ఏరియాలో ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతు బహుళ అంతస్తుల నిర్మాణం కొనసాగిస్తున్నారు.1/70 యాక్ట్ చట్టం ప్రకారం బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టరాదని నిబంధనలు ఉన్నప్పటికీ, అవేమీ పట్టనట్లుగా అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తూనే ఉన్నారు.

## కల్లోజి ఆధ్వర్యంలో ఘనంగా అల్లం నారాయణ జన్మదిన వేడుకలు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 13** :టియూ డబ్ల్యూజే (టిజేఎఫ్) హెచ్ -143 యూని యన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ప్రెస్ అకాడమీ చైర్మన్, టియూడబ్ల్యూజే (టిజేఎఫ్) హెచ్ 143 యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ జన్మదిన వేడుకలు శుక్రవారం కొత్తగూడెం క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల నడుమ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోటియూడబ్ల్యూజే (టిజేఎఫ్) హెచ్ - 143 యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మహమ్మద్ షఫీ, సహాయ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు మోటమర్రి రామక్రిష్ణ, ప్రచార కార్యదర్శులు చింతలచిరంజీవి, కృష్ణంరాజు, సాక్షి బ్యూరో ఇన్చార్జి గోవింద్, సాక్షి రాము, నమస్తే తెలంగాణ వీరూ నాయక్, మన తెలంగాణ క్రాంతి, శేఖర్, ప్రజాజ్యోతి బ్యూరో అశోక్,కెరటం శామ్, రాజ్ న్యూస్ కొట్టి నవీన్, యాకుబ్ పా షా, ఈదునూరి బాలకృష్ణ, 95 న్యూస్ సూర్య పత్రిక సురేష్, సర్వేష్, శ్రీకాంత్,నాగరాజు,రాజ్ కుమార్,సురేందర్,చావ పాపారావు, నరసింహ, చాంద్,ధర్మ (అక్షరగెలుపు)కలకొని నరేష్, మొ గిలి,కోటేష్ యాదవ్,కనకరావు, కంచు శ్రీను జనంసాక్షి రమణ మరియు జిల్లా కమిటీ పాల్గొన్నారు.

## నా సేవలు గుర్తించి శాలువాతో సత్కరించిన దళిత జర్నలిస్టుల ఫోరం కి ధన్యవాదాలు

**సిపిఐ మహిళా సమైక్య జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరిష రత్నకుమారి**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 13** :కొత్తగూడెం జిల్లా దళిత జర్నలిస్టుల ఫోరం 10 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కొత్తగూ డెంలోని సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ అసోసియేషన్ కార్యాలయంలో, వార్తా తరంగాల దినపత్రిక, దళిత జర్నలి స్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్య క్షులు కాషాపోగు జాన్ ఆదేశాల మేరకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్న కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నా సేవలు గుర్తించి శాలువాతో సత్కరించి న దళిత జర్నలిస్ట్ ఫోరం వారందరికీ సిపిఐ (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) మహిళా సమాఖ్య జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ, జిల్లా నాయకులు బరిగెల భూపేష్ కుమార్, శెట్టి గోపి, కూరపాటి రవీందర్, వినోద్, నాగయ్య,దూడపాక వికాస్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16 తేదీన సీఎం కప్ జిల్లా రెజ్లింగ్ జట్టు ఎంపిక పోటీలు

### జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 13** :కొత్తగూడెం సీఎం కప్ క్రీడా పోటీల లో భాగంగా జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జిల్లా క్రీడాధికారి ఎం.పరంధామ రెడ్డి గారిపర్యవేక్షణలో ఈనెల 16వ తేదీన కొత్తగూడెంలోని ప్రగతి మైదానం లో అండర్-17 అండర్-20 బాలుర రెజ్లింగ్ జిల్లా జట్టు ఎంపిక పోటీలను నిర్వహిం చనున్నట్లు జిల్లా అమేచూర్ రెజ్లింగ్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోటీలు అండర్-17 బాలుర విభాగానికి,41-45,48,51,55,60 కేజీలు కేటగిరి గాను, అండర్-20 బాలుర విభాగంలో50-57,61,65,70,74 కేజీల కేటగిరిగా పోటీలు నిర్వహించబడును కావున క్రీడాకారులు అందరూ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని 16వ తేదీ నాడు ఉదయం 8 గంటలకు కొత్తగూడెంలోని ప్రగతి మైదానం నందు రిపోర్ట్ చేయవలసినదిగా కాశీ హుస్సేన్ తెలియజేశారు జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో ప్రతిభ కనబరిచిజిల్లా జట్టుకి ఎంపికైన క్రీడాకారులు హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియం లో జరిగే సీఎం కప్ రాష్ట్రస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటారని ఆయన వివరించారు.ఈ పోటీలలో క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

## గ్రూప్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**గ్రూప్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు**
**పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్2023 సెక్షన్ అమలు**
**జిల్లాలోని 38 పరీక్షా కేంద్రాలలో హాజరు కానున్న 13,465 మంది అభ్యర్థులు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 13** :డిసెంబర్ 15,16 తేదీలలో టి జి పి ఎస్ సి ఆధ్వర్యంలో జరగనున్న గ్రూప్ పరీక్షల నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.డిసెంబర్ 15 మరియు 16 తారీఖులలో జిల్లా వ్యాప్తంగా 38 పరీక్షా కేంద్రాలలో నిర్వహించే గ్రూప్ పరీక్షల సందర్భంగా డిసెంబర్ 15 ఉదయం 6:00 గంటల నుంచి డిసెంబర్ 16 సాయంత్రం 6:00 వరకు అంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 13,465 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని,కొత్తగూడెంలో 25 పరీక్షా కేంద్రాలు, పాల్వంచలో 13 పరీక్షా కేంద్రాలలో జరగనున్న ఈ పరీక్షల కోసం మొత్తం 300 మంది అధికారులు మరియు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో గుంపులుగా వుండరాదని,ఎలాంటి సభలు,సమావేశాలు,ర్యాలీలకు, మైకులు,డిజేలతో ఉరేగింపులు,ధర్నాలు,ప్రచారాలకు అనుమతి లేదని పేర్కొన్నారు.పరీక్షా సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్,జిరాక్స్ షాపులు,స్టేషనరీ దుకాణాలు మూసివేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు,రాజకీయ పార్టీలు,వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు.అదే విధంగా పరీక్షా సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం.. తెలుగు రాష్ట్రాల్లో వానలు కురిసే అవకాశం..!



**హైదరాబాద్:**బంగాళాఖాతంలో ఈ నెల 15 నాటి మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా శనివారం నాటికి ఉపరితల ఆవర్తనం విస్తరించే సూచనలున్నాయని.. ఆదివారానికి ఇది అల్పపీడనంగా బలపడుతుందని పేర్కొంది. అల్పపీడనంగా మారిన తర్వాత 48 గంటల్లు పశ్చిమ-వాయవ్య దిశగా పయనిస్తూ తమిళనాడు తీరానికి చేరువవుతుందని పేర్కొంది. ఈ అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 16న ఏపీలోని నెల్లూరు, ప్రకాశంతో పాటు పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. 17న కోస్తా, రాయలసీమలో పలుచోట్ల మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని.. మరికొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని చెప్పింది.ఇటీవల బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిన విషయం తెలిసిందే. ఆ తర్వాత తీవ్ర అల్పపీడనంగా మారి.. బలహీనపడింది.

# అల్లు అర్జున్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

- ముందు రేవంత్ సోదరులనే అరెస్టు చేయాలి
- బెనిఫిట్ షోలకు అనుమతిచ్చింది ఎవరు?
- తొక్కిసలాటలో రేవతి ప్రాణాలు కోల్పోవడం బాధాకరం
- దీనికి అసలు కారకులు పాలకులే
- మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు
- అల్లు అర్జున్ అరెస్టును ఎక్స్ వేదికగా ఖండించిన హరీశ్ రావు




**సిద్దిపేట :**

జాతీయ అవార్డు విజేత, నటుడు అల్లు అర్జున్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి హరీశ్ రావు వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. అసలు బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చింది ఎవరు? ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా సినిమా ప్రదర్శించింది ఎవరు? అని ప్రశ్నించారు. సినిమా కోసం వెళ్లి తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. దీనికి అసలు కారకులు, రాష్ట్ర పాలకులేనని, చర్యలు తీసుకోవలసింది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పైనేని ఆరోపించారు. రేవంత్ రెడ్డి బ్రదర్స్ వేధింపుల వల్లే చనిపోతున్నా అని సూసైడ్ లెటర్ రాసి సీఎం సొంత గ్రామం కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సాయి రెడ్డి ఆత్మహత్య చేసుకుంటే రేవంత్ బ్రదర్స్ ని ఎందుకు అరెస్టులు చేయలేదని నిలదీశారు. రేషన్ కార్డు నిబంధనల వల్లే, రుణమాఫీ కాక ఆత్మహత్య చేసుకుంటున్నామని సూసైడ్ లెటర్ రాసి మేడ్చల్ వ్యవసాయ కార్యాలయం వద్ద సురేందర్ రెడ్డి అనే రైతు ఆత్మహత్య చేసుకుంటే ఎందుకు అరెస్టు చేయరని అడిగారు. అరెస్టు చేయాల్సి వస్తే ముందు రేవంత్ రెడ్డి సోదరులను అరెస్టు చేయాలని మండిపడ్డారు. ఫార్మా సిటీ పేరుతో లగచర్ల గిరిజన బతుకులు ఛిద్రం చేశారని, దీనికి ఎవరిని అరెస్టు చేయాలని ఆరోపించారు. చట్టం అల్లు అర్జున్ విషయంలోనే కాదు ఎనుముల రేవంత్ రెడ్డి అండ్ బ్రదర్స్ విషయంలోనూ స్పందించాలని, చట్టం ఎవ్వరికీ చుట్టం కాకూడదని విమర్శించారు.

# ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాన్ని చేరేలా పని చేయాలి



- మార్చిలో ఆయిల్ ఫామ్ సాగు ఫ్యాక్టరీ ప్రారంభం
- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- కలెక్టర్ మనుచౌదరి
- కలెక్టరేట్ లో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో సమావేశం



**సిద్దిపేట :**

రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేసి వంద శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి ఆదేశించారు. సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ అధికా రులతో శుక్రవారం కలెక్ట ర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇప్పటి వరకు 12,200 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగు అవుతుందని అలాగే 2024-25 సం వత్సరానికి 4 వేల ఎకరాల లక్ష్యం పెట్టుకొని 1817 ఎకరాలు డీడీలు కట్టించగా అందులోను 1020 ఎకరాల్లో మొక్కలు నాటించినట్లు అధికారులు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మార్చి లోపు ఆయిల్ ఫాం కర్మాగారం నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. ఆయిల్ ఫాం సాగుతో కలిగే లాభాలను అధికారులు రైతులకు వివరించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు రైతుల వద్దకు వెళ్లి అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో ఆయిల్ ఫామ్ సాగు లాభాలపై పెద్దఎత్తున ప్రచారం చేయాలన్నారు. రైతులను ఎంపిక చేయడం, డీడీ కలెక్షన్లు, మార్కింగ్, డ్రిప్ ఫిట్టింగ్, మొక్కలు పెట్టడం అనే ప్రక్రియము వెనువెంటనే పూర్తి చేయాలన్నారు. పెద్ద భూ స్వాములనే కాకుండా చిన్న రైతులను కూడా ఆయిల్ ఫామ్ వైపు మళ్లించాలన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ అధికారులు సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, ఉద్యాన వన శాఖ అధికారి సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి





- మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- వ్యాపార మెళకువలు నేర్చుకోవాలి
- మున్సిపల్ కమిషనర్ ఆశ్రీత్ కుమార్
- సిద్దిపేట మహేంద్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో ఈవెంట్ మేనేజ్మెంట్, డెకరేషన్ వర్క్స్ వ్యాపారం ప్రారంభం

**సిద్దిపేట :**

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రీత్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా సిద్దిపేట పట్టణంలో సాయి తేజ స్లం సమైక్య పరిధి లోని మహేంద్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఈవెంట్ మేనేజ్మెంట్, డెకరేషన్ వర్క్స్ వ్యాపారాన్ని మున్సిపల్ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలందరూ మహిళా శక్తి పథకంలో భాగంగా బ్యాంకుల ద్వారా అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సేవల ద్వారా మంచి గుర్తింపు పొంది, మహిళలు వ్యాపార అభివృద్ధిలో మెళకువలు నేర్చుకొని మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు పడాలన్నారు. కుటుంబంలో పిల్లల చదువులకు, ఇతర అవసరాలకు ఈ బ్యాంకుల రుణాలను తీసుకున్న మహిళ సంఘాలు అవకాశాలను సద్వినియోగం చేసుకొని కుటుంబ సభ్యులకు మంచి పోషకాహారం, మంచిచదువు, ఉన్నత విలువలు పెంపు చేయాలని తెలిపారు.
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నుండి రూ.20 లక్షల రూపాయల మంజూరు పత్రాన్ని ఈవెంట్ మేనేజ్మెంట్, డెకరేషన్ దుకాణం నిర్వహిస్తున్న మహేంద్ర గ్రూపు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, టీఎంసీ సాయి కృష్ణ, సీఓలు రమ్య ,జ్యోతి, ఆర్పీలు మహిళ గ్రూప్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# చేపూరి బాలాగౌడ్ మరణం బాధాకరం

- దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి - శేఖర్ గౌడ్ కు ఓదార్పు



**సిద్దిపేట :**

బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు చెపూరి శేఖర్ గౌడ్ తండ్రి బాలాగౌడ్ (61) అనారోగ్యంతో బుధవారం మరణించిన విషయం తెలిసిందే. బాలా గౌడ్ మృతి విషయం తెలుసుకున్న శుక్రవారం దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి శుక్రవారం శేఖర్ గౌడ్ ను పరామర్శించారు. ధైర్యం కోల్పోవద్దని మనోధైర్యం అందించారు. బాలాగౌడ్ మరణం పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నట్టు చెప్పారు.

# సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి



- సిద్దిపేట బీజేఆర్ సంక్షేమ సంఘం, మాదిగ యువసేన సంఘ నాయకులు
- హైదరాబాద్ లో కమిషన్ చైర్మన్ షమీం అక్తర్ కు వినతి

**సిద్దిపేట :**

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని సిద్దిపేట అరుంధతి సంఘం, బీజేఆర్ సంక్షేమ సంఘం, మాదిగ యువసేన, జంభవ యూత్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఏకసభ్య కమిషన్ చైర్మన్ షమీం ఆక్తర్ కు వినతిపత్రం అందించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ముప్పై సంవత్సరాల మంద కృష్ణమాదిగ మాదిగ న్యాయమైన పోరాటాన్ని అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం ఇస్తారి మాదిగ,పొడిశెట్టి శ్రీనివాస్ మాదిగ,జువన్న ప్రసాద్ మాదిగ,నరేశ్,మాదిగ, యాదగిరి మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బైక్ నడిపిన తాడుతో కట్టిన నేరస్తుడు, వెనుక కూర్చొన్న పోలీస్..



**లక్నో:** చేతికి తాడు కట్టిన నేరస్తుడు బైక్ నడిపాడు.ఆ తాడు పట్టుకున్న పోలీస్ హెల్మెట్ ధరించి వెనుక కూర్చొన్నాడు. ఒక వాహన దారుడు తీసిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఆ పోలీస్‌పై దర్యాప్తు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని మెయిన్‌పురిలో ఈ సంఘటన జరిగింది. శీతాకాలంలో ఉదయం వేళ చలి నేపథ్యంలో బైక్ నడిపేందుకు నేరస్తుడ్ని ఒక పోలీస్ కానిస్టేబుల్ వినియోగించుకున్నాడు. అతడి చేతికి తాడు కట్టాడు. ఆ నేరస్తుడు బైక్ నడపగా హెల్మెట్ ధరించిన పోలీస్ కానిస్టేబుల్ తాడు పట్టుకుని వెనుక కూర్చొన్నాడు.కాగా, కారులో ప్రయాణించిన ఒక వ్యక్తి దీనిని గమనించాడు. మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేసిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో పోలీస్ చర్యను కొందరు తప్పుపట్టగా మరికొందరు సమర్థించారు.మరోవైపు ఈ విషయం పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. దీంతో ఆ పోలీస్‌ను మెయిన్‌పురిలోని భోంగావ్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్‌గా గుర్తించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారి వెల్లడించారు.

# ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి అమెజాన్ భారీ విరాళం



**హైదరాబాద్:**అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది జనవరి 20వ తేదీన అమెరికాకు 47వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయబో తు న్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ ప్రమాణ స్వీకా రోత్సవ కార్యక్రమానికి భారీగా విరాళాలు అందుతున్నాయి. ఇప్పటికే మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్.. ట్రంప్‌కు 1 మిలియన్ డాలర్లు అంటే రూ.8.3 కోట్లు విరాళంగా ఇచ్చిన విషయం తెలిసిందే.తాజాగా ఈ జాబితాలోకి ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ వచ్చి చేరింది. ట్రంప్ ప్రమాణ స్వీకార నిధికి అమెజాన్ 1 మిలియన్ డాలర్లు విరాళం ఇచ్చేందుకు సిద్ధమైంది. అంతేకాదు కంపెనీ తన ప్రైమ్ వీడియో సర్వీస్ కార్యక్రమాన్ని కూడా ప్రసారం చేయనున్నట్లు అమెజాన్ ప్రతినిధి గురువారం తెలిపారు. ఇందుకోసం అమెజాన్ మరో 1 మిలియన్ డాలర్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. వచ్చే వారం అమెజాన్ వ్యవస్థాపకులు జెఫ్ బెజోస్ .. ట్రంప్‌తో సమావేశం కానున్నట్లు తెలుస్తోంది.

# మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నందుకు.. టీచర్‌ను కత్తితో పొడిచిన స్టూడెంట్



**లక్నో:** కాలేజీకి మొబైల్ ఫోన్లు తెచ్చిన విద్యార్థుల నుంచి టీచర్ వాటిని స్వాధీనం చేసుకు న్నాడు. ఒక జూనియర్ ఇంటర్ విద్యార్థి దీనిపై కక్షగట్టాడు. మూడు రోజుల తర్వాత కత్తితో దాడి చేసి ఆ టీచర్‌ను పొడి చాడు. తీవ్రంగా గాయపడిన ఆయన మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఉత్తరప్రదేశ్‌లోని బహ్రైచ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మిహిన్‌పూర్వాలోని నవయుగ్ ఇంటర్ కాలేజీలో మొబైల్ ఫోన్లు నిషేధించారు. ఈ నేపథ్యంలో మూడు రోజుల కిందట ఇంగ్లీష్ టీచర్ రాజేంద్రప్రసాద్ క్లాస్‌లో విద్యార్థులను చెక్ చేశాడు. మొబైల్ ఫోన్లు తెచ్చిన వారి నుంచి వాటిని స్వాధీనం చేసుకున్నాడు. ఆ తర్వాత మొబైల్ ఫోన్లను ఆ విద్యార్థులకు తిరిగి ఇచ్చేశాడు.కాగా, ఉపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్ చర్యపై కొందరు విద్యార్థులు ఆగ్రహించారు. గురువారం ఒక స్టూడెంట్ క్లాస్‌లో ఆ టీచర్‌పై కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన ఆ టీచర్‌ను తొలుత స్థానిక ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం జిల్లా మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు.మరోవైపు

తనను కత్తితో పొడిచిన విద్యార్థికి మరో ఇద్దరు సహకరించినట్లు ఉపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్ ఆరోపించాడు. ఆయన కుటుంబం ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. విద్యార్థి దాడికి వినియోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. మిగతా ఇద్దరు విద్యార్థుల పాత్రపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# రాజ్యాంగం విధ్వంసానికి వాళ్లు చేయని ప్రయత్నం లేదు.. కేంద్రంపై లోక్‌సభలో ప్రియాంకాగాంధీ ఫైర్

**హైదరాబాద్:**తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీపడి లోక్‌సభకు ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు ప్రియాంకాగాంధీ.. పార్లమెంట్‌లో తన తొలి ప్రసంగంలోనే అదరగొట్టారు. లోక్‌సభలో తొలిసారి ప్రసంగించిన ఆమె కేంద్రంపై విమర్శనాస్త్రాలు సంధించారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో జరుగుతున్న ప్రత్యేక చర్చలో ప్రియాంక పాల్గొన్నారు.భారత రాజ్యాంగం దేశానికి ఒక సురక్ష కవచమని, ఆ రక్షణ కవచాన్ని బద్ధలు కొట్టేందుకు గత 10 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం చేయని ప్రయత్నం లేదని ప్రియాంకాగాంధీ ఆరోపించారు. 'రాజ్యాంగం ఒక సురక్షా కవచం. ఇది దేశ పౌరులకు రక్షణ కల్పిస్తుంది. పౌరులకు న్యాయం చేస్తుంది. అందరినీ ఐక్యంగా ఉంచుతుంది. పౌరుల హక్కులను కాపాడుతుంది. ఇలాంటి రక్షా కవచాన్ని బద్ధలు కొట్టేందుకు పాలకులు గత పదేళ్లుగా అన్ని రకాల ప్రయత్నాలు చేయడం బాధాకరం' అని ప్రియాంకాగాంధీ అన్నారు.'రాజ్యాంగం దేశ పౌరులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ భరోసా ఇస్తుంది. అలాంటి రాజ్యాంగాన్ని బద్ధలు కొట్టేందుకు పాలకులు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రైవేటీకరణతో రిజర్వేషన్‌లను బలహీనపర్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నది' అని ఆరోపించారు. కులగణన విషయంలో కేంద్ర సర్కారు అనుసరిస్తున్న వైఖరిపై కూడా ప్రియాంకాగాంధీ మండిపడ్డారు. కుల చేపట్టాలంటే గతంలో ఎందుకు చేయలేదని పాలకులు ప్రశ్నిస్తున్నారని, ప్రస్తుతం గురించి అడుగుతుంటే గతం సంగతి దేనికని ఆమె ప్రశ్నించారు.ప్రతిదానికి ప్రభుత్వం నెహ్రూ హయాం గురించి మాట్లాడుతోందని, నెహ్రూ టైమ్‌లో అదెందుకు చేయలేదు, నెహ్రూ టైమ్‌లో ఇదెందుకు చేయలేదు అంటున్నారని, అధికారంలో లేకున్నా, బతికి లేకున్నా దేశం పూర్తి బాధ్యత నెహ్రూదేనా..? అని ప్రియాంకాగాంధీ కేంద్ర సర్కారును నిలదీశారు. 'ప్రతిదానికి నెహ్రూ పేరు ఎత్తేవాళ్లు.. దేశం కోసం వాళ్లు ఏం చేస్తున్నారో చెప్పగలరా..?' అని ప్రశ్నించారు.




# తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ.. సర్వదర్శనానికి 24 గంటల సమయం



**తిరుమల :** కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తిరుమలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా 21 కంపార్టుమెంట్లలో స్వామి వారి దర్శనానికి వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులు దర్శించుకోవడానికి 24 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు వెల్లడించారు.

# 3 రోజుల్లో మరో 'అల్పపీడనం' - ఏపీకి మరోసారి వర్ష సూచన..!





**హైదరాబాద్:**గల్ఫ్ ఆఫ్ మన్నార్ దానికి అనుకుని ఉన్న కొమోరిన్ ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం... ప్రస్తుతం లక్షద్వీప్, మాల్దీవుల మీదుగా ఉందని ఐఎండీ తెలిపింది. సంబంధిత ఎగువ వాయు ఉపరితల ఆవర్తనం.. సగటు సముద్ర మట్టానికి 5.8 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉందని పేర్కొంది. ఇది రాగల 24 గంటల్లో పశ్చిమ దిశగా కదిలి బలహీనపడే అవకాశం ఉందని వివరించింది.డిసెంబర్ 14వ తేదీ నాటికి దక్షిణ అండమాన్ సముద్రంపై ఎగువ వాయు ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. తదుపరి 48 గంటల్లో అది అల్పపీడనంగా మారుతుందని పేర్కొంది. ఆ తర్వాత పశ్చిమ - వాయువ్య దిశగా తమిళనాడు తీరాల వైపు కదులుతుందని తాజా బులెటిన్ లో పేర్కొంది.తాజా వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో... ఏపీలోని ఉత్తర కోస్తాలో ఇవాళ, రేపు పొడి వాతావరణం ఉంటుందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇక దక్షిణ కోస్తాలో ఇవాళ, రేపు తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని తెలిపింది. సీమలో కూడా ఇవాళ, రేపు, ఎల్లుండి తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని వివరించింది.ఇక ఉపరితల ఆవర్తనం, అల్పపీడనం ప్రభావంతోవాతావరణంలో మరిన్ని మార్పులు అవకాశం ఉంటుంది. దీంతో ఏపీలో మరికొన్ని రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉండనుంది.

# 'ఇందిరమ్మ' ఇంటి కోసం దరఖాస్తు చేసుకోలేదా..! అయితే ఇలా చేయండి




**హైదరాబాద్:**రాష్ట్రవ్యాప్తంగా 80 లక్షల మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కూసుమంచిలో మాట్లాడిన ఆయన పేదవారు కన్న కల ఇందిరమ్మ ఇల్లు అని చెప్పుకొచ్చారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ అధికారులు వెళ్లి ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్నారని గుర్తు చేశారు.మోడల్ హౌజ్ ల నిర్మాణంరాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని మంత్రి పొంగులేటి ప్రకటించారు. 80 లక్షల మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం అభ్యర్థించారని తెలిపారు. ఎవరైతే సొంత స్థలంలో ఉంటారో వారి ఇంటి ఫోటో తీసి యాప్ లో నమోదు చేస్తామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇంటికి మొదటి విడతగా లక్ష రూపాయలు ఇస్తామన్న ఆయన రాష్ట్ర వ్యాప్తంగా 580 మోడల్ హౌజ్ లను నిర్మిస్తామని చెప్పుకొచ్చారు. సంక్రాంతి నాటికి కూసుమంచి లో మోడల్ హౌజ్ నిర్మాణం పూర్తి అవుతుందని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం లో కాంట్రాక్టర్లకు ఇళ్లు ఇస్తే కూలిపోయే పరిస్థితి ఏర్పడిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. ఎవరు ఇళ్లు వారే నిర్మించుకునే విధంగా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజాపాలన లో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని గుర్తిస్తున్నారని వివరించారు. ప్రజాపాలన లో దరఖాస్తు చేయని వారు స్పెషల్ కౌంటర్ లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తు చేసిన వారి కుటుంబ సభ్యులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు.ఇందిరమ్మ ప్రభుత్వం లో కండీషన్ లు పెట్టి ఇళ్లు ఇవ్వకుండా తప్పించుకునే ప్రభుత్వం కాదని మంత్రి స్పష్టం చేశారు. పేదవారికి భారం కాకుండా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. గ్రామాలకు సర్వేకు వచ్చే అధికారులు ఇందిరమ్మ కమిటీలను కలుపుకుని పోవాలని పిలుపునిచ్చారు. పేదవారి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు.కొనసాగుతున్న సర్వే ఇందిరమ్మ ఇళ్ల యాప్ ద్వారా ఇళ్ల పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టారు. దరఖాస్తుదారుల వివరాలను ఎంట్రీ చేసి లబ్ధిదారులను గుర్తిస్తారు. యాప్ అందుబాటులోకి రావటంతో ఇందిరమ్మ ఇళ్ల స్కీమ్ ప్రక్రియ వేగవంతం కానుంది.ఇందిరమ్మ ఇంటి కోసం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించింది. ఆయా దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి సర్వేయర్లు యాప్ లో వివరాలను నమోదు చేస్తున్నారు. ఇప్పటికే చాలా నియోజకవర్గాల్లో ఈ ప్రక్రియ మొదలైంది.ఇంటికి వచ్చే సర్వేయర్లు దరఖాస్తుదారుడి అన్ని వివరాలను సేకరిస్తారు. గతంలో ఏదైనా ఇంటి స్కీమ్ లో లబ్ధి పొందారా..? ఎలాంటి వాహనాలు ఉన్నాయి..? స్థలం ఎవరి పేరుపై ఉంది..? కుటుంబంలో ఉద్యోగస్తులు ఎవరైనా ఉన్నారా..? ఇన్ కమ్ ట్యాక్స్ చెల్లింపుతో పాటు ఇతర వివరాలను తీసుకుంటారు. దరఖాస్తుదారుడు ఇచ్చే సమాచాన్ని యాప్ లో నమోదు చేసిన తర్వాత అన్ని కోణాల్లో క్రోడీకరిస్తారు. ఇందులో ఏఐ టెక్నాలజీ కీలకంగా పని చేయనుంది. అన్నింటిని పరిశీలించిన తర్వాతే అసలైన నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేస్తారు. తొలి సంవత్సరంలో ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇండ్లను కేటాయిస్తారు. మొత్తంగా 4.5 లక్షల ఇండ్లకు ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున నిధులను విడుదల చేస్తారు. ఈ నిధులను ధపాలు వారీగా ఇస్తారు.

# హైదరాబాద్‌లో న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు 13 ముఖ్యమైన అంశాలు



**హైదరాబాద్:**హైదరాబాద్‌లో న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు విధించారు. న్యూ ఇయర్ ఈవెంట్ నిర్వాహకులకు పోలీసులు కీలక హెచ్చరికలు జారీ చేశారు. ఈవెంట్స్‌లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. వేడుకల్లో అశ్లీల నృత్యాలపై నిషేధం విధించారు. ఔట్‌డోర్‌లో రాత్రి 10 తర్వాత లౌడ్ స్పీకర్లు బ్యాన్ చేశారు. పబ్‌లు, బార్లలో మైనర్లకు అనుమతి లేదని హైదరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు.పార్టీల్లో డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని.. హైదరాబాద్ పోలీసులు వార్నింగ్ ఇచ్చారు. తాగి వాహనం నడిపితే 10 వేలు జరిమానా, 6 నెలలు జైలు శిక్ష తప్పదని స్పష్టం చేశారు. మైనర్లు వాహనం నడిపితే యజమానిపైనా కేసు నమోదు చేస్తామన్న పోలీసులు.. ర్యాష్ డ్రైవింగ్‌పై వెహికల్ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే.. చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఇవీ నిబంధనలు.. 1.హొటల్స్, పబ్, క్లబ్ నిర్వాహకులు తప్పనిసరిగా వేడుకల కోసం అనుమతులు తీసుకోవాలి. 2.ఈవెంట్స్ జరిగే ప్రాంతాల్లో ఎంట్రీ, ఎగ్జిట్స్, పార్కింగ్ పాయింట్లలో సీసీ టీవీ కెమెరాలు అమర్చాలి. 3.పరిమితికి మించి పాసెస్, టికెట్స్, కూపన్స్ ఇవ్వొద్దు. మైనర్స్‌కు పార్టీల్లో అనుయమతి లేదు. 4.మ్యూజికల్ ఈవెంట్స్ ఇండోర్‌లో మాత్రమే జరుపుకోవాలి. 5.సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్ మానిటరింగ్ చేయాలి. 6.రాత్రి 10 గంటల వరకు మ్యూజిక్ నిలిపివేయాలి. 7.సౌండ్ పొల్యూషన్ 45 డెసిబుల్స్‌కి మించి ఉండొద్దు. 8.అసభ్యకర డ్యాన్సులకు, డ్రెస్సింగ్‌ను అనుమతించరాదు. 9.డ్రగ్స్, మత్తు పదార్థాల యాక్టివిటీ చేసే నిర్వాహకులపై చర్యలు తప్పవు. 10.ఈవెంట్స్ పరిసర ప్రాంతాల్లో స్థానిక పోలీసులు, షీ టీమ్స్ నిఘా పెడ తా యి. మహిళలను వేధించే వారిని స్పాట్‌లోనే అరెస్ట్ చేస్తాం11.వెహికల్ మూవ్‌మెంట్, పార్కింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి. 12.డ్రంకెన్ కండిషన్‌లో ఉన్న వారు వెహికల్ డ్రైవ్ చేయ కూడదనే సైన్ బోర్డులు పెట్టాలి. 13.డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడే వారికి రూ.10,000 ఫైన్ లేదా 6 నెలల విధిస్తాం.

# తెలంగాణలో గణనీయంగా తగ్గుతున్న ఉష్ణోగ్రతలు.. ఈ జిల్లాలకు కోల్డ్ వేవ్ అలర్ట్



**హైదరాబాద్:**తెలంగాణలో డిసెంబర్ 12 నుండి 14 వరకు ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని.. భారత వాతావరణ శాఖ స్పష్టం చేసింది. తెలంగాణలోని కొన్ని ప్రాంతాలకు చలిగాలుల హెచ్చరికను జారీ చేసింది. ఆదిలాబాద్, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లోని పలు ప్రాంతాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. డిసెంబర్ 16 వరకు 4 నుండి 10 డిగ్రీల వరకు కనిష్ట ఉష్ణోగ్రతలకు నమోదు కావొచ్చని ఆరెజ్ హెచ్చరిక జారీ చేసింది.ఐఎండీ ప్రకారం.. రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల వరకు తగ్గుతాయి. పొడి వాతావరణం కొనసాగుతుండగా.. శీతాకాలపు చలి తీవ్ర తరం అవుతుందని ఐఎండీ అంచనా వేసింది. గురువారం, ఆదిలాబాద్‌లోని బేలాలో రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రత 7 డిగ్రీలుగా నమోదైంది. ఇటు హైదరాబాద్ సమీపంలోని బీహెచ్‌ఈఎల్ ఏరియాలో కనిష్టంగా 10.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.ఆదిలాబాద్‌లో ఉష్ణోగ్రతలు తగ్గుతూనే ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో గురువారం 7.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అంతకుముందు రోజు 9.7గా ఉంది. మైదాన ప్రాంతాలతో పోలిస్తే కొండ ప్రాంతాలు 1 నుంచి 2 డిగ్రీల వరకు చల్లగా ఉంటాయని అధికారులు స్పష్టం చేస్తున్నారు. రాబోయే 48 గంటల్లో హైదరాబాద్‌లో ఉదయం పూట పొగమంచు కురుస్తుందని అధికారులు చెబుతున్నారు. ఆకాశం మేఘావృతమైన ఉంటుందని అంచనా వేశారు.ఏపీలో స్కూళ్లు బంద్..బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని చోట్ల చిరు జల్లులు కురుస్తున్నాయి. ముఖ్యంగా తిరుపతి, చిత్తూరు జిల్లా వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాగులు వంకలు, నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.ఈ నేపథ్యంలో పరివాహక ప్రాంతాల ప్రజలు, లోతట్టు ప్రాంతాలవారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. భారీ వర్షాలకు కాళంగి రిజర్వాయర్, అరణియార్ ప్రాజెక్ట్ నుండి నీటిని విడుదల చేశారు. జిల్లాలోని మిగిలిన ప్రాజెక్టుల్లోనూ.. డ్యామ్‌లలోనూ పూర్తిస్థాయిలో నీటి నిలువ చేరుకున్నాయి. భారీ వర్షాలు.. వాగులు వంకల పొంగిపొర్లుతోన్న నేపథ్యంలో తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. ఈ జిల్లాల పరిధిలోని స్కూళ్లు, కాలేజీలు,

# షియోమీ నుంచి వైయూ7 ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ కారు.. సింగిల్ ఛార్జ్‌తో 800 కిలో మీటర్ల రేంజ్!

టెక్ కంపెనీ షియోమీ నుంచి ఎలక్ట్రిక్ కారు షియోమీ వైయూ7 ఎస్‌యూవీ వస్తోంది. వచ్చే ఏడాది నుంచి మార్కెట్‌లో ఈ కారు సందడి చేయనుంది. చైనాలో మొదట లాంచ్ అవుతుంది. ఈ ఎలక్ట్రిక్ కారు చైనా మార్కెట్లో విక్రయించే టెస్లా మోడల్ వైతో నేరుగా పోటీ పడనుంది. షియోమీ ఈ ఎలక్ట్రిక్ కారును ఇప్పట్లో భారత మార్కెట్లో లాంచ్ చేసే ఆలోచన లేదు. ఇప్పుడు ఈ కారును ఇక్కడకు తీసుకొచ్చే ఆలోచన లేదని షియోమీ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ తెలిపారు. మొదట చైనా మార్కెట్ పై దృష్టి సారించి ఆ తర్వాత ప్రపంచవ్యాప్తంగా లాంచ్ చేయనుంది.షియోమీ వైయూ7 ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ డిజైన్ గురించి చూస్తే.. ఇది గొప్ప డిజైన్‌తో వీల్స్ కలిగి ఉంటుంది. ఇది మరింత స్టైలిష్ గా కనిపిస్తుంది. వెనుక భాగంలో వైయూ7తో ఎల్‌ఈడీ టెయిల్ ల్యాంప్స్‌ను అమర్చారు. షియోమీ వైయూ7 సుమారు 5 మీటర్ల పొడవు ఉంటుంది. ఇది ప్రీమియం సెడాన్ కాగా, టాప్ ఎండ్ వేరియంట్ డ్యూయల్ మోటార్ సెటప్



ను కలిగి ఉంది. ఇందులో 101 కిలోవాట్ల పెద్ద క్విలిన్ బ్యాటరీ ప్యాక్ లభిస్తుంది.చైనాలోని రెగ్యులేటరీ ఫైలింగ్స్ ఇచ్చిన సమాచారం ప్రకారం, వైయూ 7 ఎస్‌యూవీ డ్యూయల్ మోటార్ సెటప్‌తో వస్తుంది. 299 బిహెచ్‌పీ (ముందు), 392 హెచ్‌పీ(వెనుక) ఉండి.. ఇది 691 హెచ్‌పీ కంబైన్డ్ అవుట్‌పుట్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ సెటప్ 2,405 కిలోల (కెర్బ్ వెయిట్) ఎస్‌యూవీని గరిష్టంగా గంటకు 253 కిలోమీటర్ల వేగంతో నడిపించగలదు. గరిష్టంగా గంటకు 265 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుందని చెబుతున్నారు.ఈ కారు ఒక్కసారి ఫుల్ ఛార్జ్ చేస్తే సుమారు 800 కిలోమీటర్ల రేంజ్ అందిస్తుందని తెలుస్తోంది.. డ్యూయల్ మోటార్ సెటప్‌తో ఉన్న ఈ కారు గరిష్టంగా 600 బిహెచ్‌పీ శక్తిని ఉత్పత్తి చేస్తుంది. వైయూ7 ఎంట్రీ లెవల్ ఆర్ డబ్ల్యూడీ వేరియంట్ ఎల్ఎఫ్‌పీ-కెమిస్ట్రీ బ్యాటరీని ఉపయోగిస్తుంది. టూ వీల్ డ్రైవ్ వెర్షన్ అందుబాటులోకి వస్తే అదే యూనిట్ను షియోమీ యూ7లో వాడుకోవచ్చు. భారత్ విషయానికి వస్తే బీవైడీతో ఇది పోటీ పడగలదు. షియోమీ నుండి వచ్చిన ఈ ఎలక్ట్రిక్ కారు రేంజ్, పవర్‌తో అద్భుతమైన డిజైన్ ను కలిగి ఉంది. భారత మార్కెట్‌లోకి ఎప్పుడు వస్తుందో చూడాలిక.

# టీమిండియాను భయపెడుతోన్న గబ్బా స్టేడియం టెస్ట్ రికార్డులు ఏడు మ్యాచుల్లో ఒకటే గెలుపు



బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా, ఆస్ట్రేలియా మధ్య మూడు టెస్ట్ మ్యాచ్ శనివారం నుంచి మొదలుకాబోతుంది. ఈ మూడో టెస్ట్‌కు గబ్బా స్టేడియం ఆతిథ్యం ఇవ్వబోతున్నది. తొలి టెస్ట్‌లో అద్భుత ప్రదర్శనతో అదరగొట్టిన టీమిండియా రెండో టెస్ట్‌లో మాత్రం తేలిపోయింది.బ్యాటర్లు విఫలం కావడంతో...బ్యాటర్లు దారుణంగా విఫలం కావడంతో పది వికెట్ల తేడాతో చిత్తుగా ఓడిపోయింది. ఈ ఓటమికి సీనియర్ ప్లేయర్లు రోహిత్ వర్మ, విరాట్ కోహ్లి కారణమంటూ పలువురు మాజీ క్రికెటర్లతో పాటు అభిమానులు విమర్శలు గుప్పిస్తోన్నారు. బ్యాటింగ్ లైనప్‌లో మార్పులు చేయాలని పేర్కొంటున్నారు. ఈ విమర్శల నేపథ్యంలో మూడో టెస్ట్‌లో టీమిండియా తుది జట్టులో పలు మార్పులు చేయబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఒక్కటే గెలుపు...గబ్బా పిచ్ రికార్డులు టీమిండియాను భయపెడు తోన్నాయి. ఇప్పటివరకు ఈ వేదికపై టీమిండియా ఏడు టెస్ట్ మ్యాచ్‌లు ఆడింది. ఐదింటిలో ఓడిపోగా...ఒక్క మ్యాచ్‌లో మాత్రమే విజయాన్ని అందుకున్నది. ఓ టెస్ట్ మ్యాచ్ డ్రాగా ముగిసింది. 2021లో జరిగిన మ్యాచ్‌లో మాత్రమే ఆస్ట్రేలియాను భారత జట్టు ఓడించింది.ఈ మ్యాచ్‌లో రిషబ్ పంత్, శార్ధూల్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్ వీరోచిత బ్యాటింగ్‌తో టీమిండియా గెలుపు బాట పట్టింది. గబ్బా పిచ్‌పై టీమిండియాకు ఇదే ఏకైక విజయం కావడం గమనార్హం. ఈ మ్యాచ్‌కు అజింక్య రహానే కెప్టెన్‌గా వ్యవహరించాడు.ఈ పిచ్‌పై టీమిండియా అత్యధిక స్కోరు 409 (2003లో) పరుగులు కాగా...అత్యల్ప స్కోరు 58 రన్స్ కావడం గమనార్హం.ఈ గబ్బా పిచ్‌పై అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన క్రికెటర్‌గా సౌరభ్ గంగూలీ నిలిచాడు. 2003లో జరిగిన టెస్ట్‌లో 196 బాల్స్‌లో 144 రన్స్ చేశాడు.హయ్యెస్ట్ యావరేజ్ రిషబ్ పంత్ (112)సెంచరీలు చేసింది వీళ్లేగబ్బా పిచ్‌పై ఇప్పటివరకు నలుగురు టీమిండియా క్రికెటర్లు మాత్రమే సెంచరీ చేశారు. సౌరభ్ గంగూలీ, మురళీ విజయ్, జై సింహా, సునీల్ గవాస్కర్ మాత్రమే శతకాలు నమోదు చేశారు.గబ్బా పిచ్‌పై టెస్టుల్లో అత్యధిక సిక్సులను (రెండేసి) శుభ్‌మన్ గిల్, శార్ధూల్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్, ఉమేష్ యాదవ్ కొట్టారు.గబ్బా పిచ్‌పై టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన టీమిండియా బౌలర్‌గా ఎర్రపల్లి ప్రసన్న నిలిచాడు. రెండు టెస్టుల్లో 8 వికెట్లు తీశాడు. అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన (ఇన్నింగ్స్‌లో) కూడా ప్రసన్న పేరు మీదనే ఉంది. 1968లో జరిగిన టెస్ట్‌లో 104 పరుగులు ఇచ్చి ఆరు వికెట్లు తీసుకున్నాడు. ఆ టెస్ట్‌లో మొత్తం ఎనిమిది వికెట్లు తీశాడు ప్రసన్న.ధోనీ రికార్డ్ఈ పిచ్‌పై ఐదు వికెట్ల ప్రదర్శనను సిరాజ్, మదన్‌లాల్, జహీర్ ఖాన్, బిషన్ సింగ్ బేడీ, ఎర్రపల్లి ప్రసన్న మాత్రమే సాధించారు.గబ్బా పిచ్‌పై ఒక్క మ్యాచ్‌లో అత్యధిక మందిని ఔట్ చేసిన టీమిండియా క్రికెటర్‌గా ధోనీ పేరిట రికార్డ్ ఉంది.గబ్బా పిచ్‌పై హయ్యెస్ట్ పార్టనర్‌షిప్ రికార్డ్ వీవీఎస్ లక్ష్మణ్, గంగూలీ పేరిట ఉంది. 2003 డిసెంబర్‌లో జరిగిన టెస్ట్‌లో ఐదో వికెట్‌కు 146 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించారు.గబ్బా పిచ్‌పై సచిన్ టెండూల్కర్, రోహిత్ శర్మ, రహానే, ఛటేశ్వర్ పుజారా ఎర్రపల్లి ప్రసన్న, బిషన్ సింగ్ బేడీ, ఆడారు.

# బోర్డర్ గవాస్కర్ టెస్ట్ సిరీస్.. గబ్బా టెస్ట్‌కు ఆస్ట్రేలియా జట్టు ఇదే..

ఐదు టెస్ట్ మ్యాచుల సిరీస్‌లో భాగంగా భారత్ ఆస్ట్రేలియా మధ్య శనివారం మూడో టెస్ట్ జరుగనున్నది. బ్రిస్బేన్‌లోని గబ్బా వేదికగా జరిగే మ్యాచ్ కోసం క్రికెట్ ఆస్ట్రేలియా జట్టును ప్రకటించింది. రెండు టెస్ట్‌కు గాయం కారణంగా దూరమైన జోష్ హేజిల్‌వుడ్ మళ్లీ తిరిగి జట్టులోకి వచ్చాడు. హేజిల్‌వుడ్‌ను జట్టులోకి తీసుకోవడంతో స్కాట్ బోలాండ్‌ను పక్కన పెట్టింది. అడిలైడ్ డే-నైట్ టెస్టులో హేజిల్‌వుడ్ స్థానంలో బోలాండ్‌కు తుది జట్టులో స్థానం కల్పించిన విషయం తెలిసిందే.కెప్టెన్ పాట్ కమిన్స్ మాట్లాడుతూ బోలాండ్ అడిలైడ్‌లో అద్భుత ప్రదర్శన చేశాడని గుర్తు చేశారు. గబ్బా టెస్ట్‌కు ఉస్మాన్ ఖవాజా, నాథన్ మెక్‌స్వీనీ, మార్నస్ లాబుషాగ్నే, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ కారీ (వికెట్ కీపర్), పాట్ కమిన్స్ (కెప్టెన్), మిచెల్ స్టార్క్, నాథన్ లియాన్, జోష్ హేజిల్‌వుడ్‌ను క్రికెట్ ఆస్ట్రేలియా ఎంపిక చేసింది. దురదృష్టవశాత్తు అతను గత 18 నెలల్లో బెంచ్‌పైనే ఎక్కువ




సమయం గడిపాడని పేర్కొన్నారు. తుదిజట్టులో స్థానం దొరికినప్పుడల్లా రాణించాడన్నాడు. ఎంసీజీలో నాల్గో టెస్ట్‌కు అతను ఆడే అవకాశం ఉందని చెప్పాడు. శనివారం ప్రారంభమయ్యే టెస్ట్ సందర్భంగా క్యూరేటర్ డేవిడ్ సాండూర్స్కీ మాట్లాడుతూ మ్యాచ్ కోసం భిన్నమైన పిచ్‌ను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. సాధారణంగా సీజన్ ప్రారంభంలో పిచ్‌లు కొంచెం కొత్తగా ఉంటాయని.. అదే సమయంలో ఎక్కువ వేగం, బౌన్స్ కలిగి ఉంటాయన్నారు. సాధారణంగా ప్రతిసారీ ఇలాంటి పిచ్‌నే సిద్ధం చేస్తామన్నారు. ఇక్కడి పిచ్‌పై వేగంతో పాటు బౌన్స్‌ను రాబట్టవచ్చని పేర్కొన్నారు. గబ్బాకు మంచి చరిత్రే ఉన్నది. పేస్, బౌన్స్‌కు స్వర్గధామం కాగా.. పిచ్‌పై బ్యాటింగ్ చేయాలంటే ఆసిస్ ప్లేయర్లు సైతం జంకుతారు. ఈ పిచ్‌పై ఎన్నో లో-స్కోరింగ్ మ్యాచులు నమోదైయ్యాయి. ఇప్పటి వరకు గబ్బా వేదిక టీమిండియా ఏడు టెస్ట్‌లు ఆడింది. ఇందులో ఐదింట ఓడిపోగా.. ఒక్కసారి విజయాన్ని నమోదు చేసింది. మరో టెస్ట్ డ్రాగా ముగిసింది. 2021లో జరిగిన మ్యాచ్‌లో మాత్రమే ఆస్ట్రేలియాను భారత జట్టు ఓడించింది.

# తెలుగోడా..తమిళోడా.. చెస్ చాంపియన్ గుకేశ్‌పై స్టాలిన్, చంద్రబాబు ట్వీట్లు.. ఆన్‌లైన్‌లో రచ్చ రచ్చ

**హైదరాబాద్:** దొమ్మరాజు గుకేశ్ పూర్వీకులు ఎవరు.. అతను తెలుగోడా లేక తమిళోడా.. ప్రపంచ చెస్ చాంపియన్ గుకేశ్ .. పూర్వీకుల అంశంపై ప్రస్తుతం ఆన్‌లైన్ తెగ రచ్చ సాగుతోంది. 18 ఏళ్ల పిన్న వయసులోనే.. ప్రపంచ చెస్ చాంపియన్‌గా అవతరించిన గుకేశ్‌ను సొంతం చేసుకునేందుకు తెలుగు, తమిళ రాష్ట్రాలు పోటీపడుతున్నాయి. విశ్వవిజేతగా నిలిచి గుకేశ్ తమవాడే అంటూ తమిళులు, కాదు మావాడే అంటూ తెలుగు ప్రజలు సోషల్ మీడియాలో వార్ కొనసాగిస్తున్నారు. ఆ ఫైట్‌కు ఆజ్యం పోసింది తమిళనాడు సీఎం స్టాలిన్, ఏపీ సీఎం చంద్రబాబు. ఆ ఇద్దరూ పెట్టిన ట్వీట్లు .. చర్చనీయాంశమయ్యాయి.గుకేశ్‌కు చెస్ టైటిల్ కన్ఫర్మ్ కాగానే.. గురువారం రాత్రి 7.25 నిమిషాలకు సీఎం



స్టాలిన్ ఓ ట్వీట్ చేశారు. గుకేశ్ అసాధారణ ప్రతిబను కనబరిచినట్లు చెప్పారు. దీంతో చెన్నై మరోసారి ప్రపంచ చెస్ రాజధానిగా ఖ్యాతిగాంచిందన్నారు. మరో చాంపియన్ ఇక్కడే పుట్టినట్లు పేర్కొన్నారు. తమిళనాడు గర్వంగా ఉందన్నారు. గుకేశ్ మెడలో గోల్డ్ మెడల్ వేస్తున్న ఓ పాత ఫోటోను కూడా సీఎం స్టాలిన్ తన ట్వీట్‌లో షేర్ చేశారు.ఇక కొన్ని నిమిషాల తేడాలోనే ఏపీ సీఎం చంద్రబాబు కూడా ఓ ట్వీట్ చేశారు. తెలుగు కుర్రోడికి హృదయపూర్వక అభినందనలు చెబుతున్నట్లు సీఎం చంద్రబాబు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. యావత్ దేశం ఈ ఘనతను సెలబ్రేట్ చేసుకుంటోందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు నమోదు చేయాలని చంద్రబాబు ఆకాంక్షించారు.గుకేశ్ పేరెంట్స్ తెలుగువాళ్లు. కానీ చెన్నైలో పుట్టి, పెరిగాడు. తల్లితండ్రులు ఇద్దరూ వైద్యులే.

# బ్రిస్బేన్‌లో విరుష్క జంట సందడి.. లంచ్‌ను ఆస్వాదిస్తూ..



స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ కోసం విరాట్ అక్కడికి వెళ్లారు. భార్య అనుష్క శర్మ పిల్లలు వామిక, అకాయ్‌తో కలిసి బ్రిస్బేన్ ఉంటున్నారు. ఈ సందర్భంగా ఖాళీ సమయంలో ఫ్యామిలీతో విరాట్ టైమ్ స్పెండ్ చేస్తున్నారు.తాజాగా ఈ జంట బ్రిస్బేన్‌లోని బ్లూయీస్ వరల్డ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా టేస్టీ లంచ్‌ను ఆస్వాదించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను అనుష్క శర్మ ఇన్‌స్టా వేదికగా షేర్ చేసింది. శాండ్‌విచ్, ఫ్రెంచ్ ఫ్రైస్ తింటున్న ఫొటోలను పంచుకుంది. ఈ ఫొటోలకు 'బెస్ట్ డే ఎవర్' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఈ ఫొటోల్లో విరుష్క జంట నవ్వులు చిందిస్తూ కనిపించింది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.ఆస్ట్రేలియా వేదికగా జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో భారత జట్టు పాల్గొంటోన్న విషయం తెలిసిందే. ఆస్ట్రేలియాతో మూడో టెస్టు కోసం భారత్ సన్నాహాలు మొదలుపెట్టింది. అడిలైడ్ డే అండ్ నైట్ టెస్టులో భారీ ఓటమి తర్వాత టీమ్ఇండియా సిరీస్‌లో మళ్లీ పుంజుకునేందుకు పట్టుదలతో కనిపిస్తున్నది. బ్రిస్బేన్ వేదికగా ఈనెల 14 నుంచి మొదలయ్యే మూడో టెస్టు కోసం అడిలైడ్‌లో ప్రాక్టీస్ మొదలుపెట్టింది. విరాట్‌కోహ్లీ, యశస్వి జైస్వాల్, కెప్టెన్ రోహిత్‌శర్మ, రిషబ్ పంత్, ఆకాశ్‌దీప్‌సింగ్, యశ్ దయాల్, హర్షిత్‌రానా తదితర ఆటగాళ్లు స్టేడియంలో తీవ్రంగా శ్రమిస్తున్నారు.

## బోలాండ్ ఔట్.. మళ్లీ జట్టులోకి హేజిల్‌వుడ్



**బ్రిస్బేన్:** భారత్‌తో జరిగే మూడవ టెస్టుకు చెందిన తుది జట్టును ఇవాళ ఆస్ట్రేలియా ప్రకటించింది. అడిలైడ్‌లో జరిగిన రెండో టెస్టులో ఆడిన ఫాస్ట్ బౌలర్ స్కాట్ బోలాండ్‌ను పక్కనపెట్టేశారు. మూడవ టెస్టుకు బోలాండ్ స్థానంలో తిరిగి హేజిల్‌వుడ్ తీసుకున్నారు. ఫస్ట్ టెస్టులో ఆడిన హేజిల్‌వుడ్.. వెన్ను గాయం వల్ల రెండో టెస్టుకు దూరం అయ్యాడు. బ్రిస్బేన్ టెస్టులో హేజిల్‌వుడ్ రాణిస్తాడని ఆసీస్ కెప్టెన్ కమ్మిన్స్ తెలిపాడు. గాయం తీవ్రం కావొద్దు అన్న కారణంతోనే.. హేజిల్‌వుడ్‌ను రెండో టెస్టులో ఆడించలేదని కమ్మిన్స్ పేర్కొన్నాడు. రెండో టెస్టులో బోలాండ్ అయిదు వికెట్లు తీసుకున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో అతను కోహ్లీని ఔట్ చేసిన విషయం తెలిసిందే.

## చరిత్ర సృష్టించిన ఆమిర్ జంగూ.. తొలి వన్డేలోనే సెంచరీ కొట్టేశాడు



**సెయింట్ కిట్స్:** అరంగేట్రం చేసిన వన్డేల్లోనే సెంచరీ కొట్టేశాడు విండీస్ బ్యాటర్ ఆమిర్ జంగూ. సెయింట్ కిట్స్ అండ్ నెవిస్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో.. 83 బంతుల్లో 104 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. దీంతో మూడవ వన్డేలో 4 వికెట్ల తేడాతో విజయం నమోదు చేసి సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది వెస్టిండీస్. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 321 రన్స్ చేసింది. బంగ్లా బ్యాటర్లలో సౌమ్యా సర్కార్ 73, హసన్ మీర్జా 77, మొహమదుల్లా 84, జాకిర్ అలీ 62 రన్స్ చేశారు. ఆ తర్వాత భారీ టార్గెట్‌తో ఛేజింగ్‌కు దిగిన వెస్టిండీస్ మరో నాలుగు ఓవర్లు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని అందుకున్నది. విండీస్ బ్యాటర్లలో కీసీ కార్టీ 95, ఆమిర్ జంగూ 104, గుడకేశ్ మోటి 44 రన్స్ చేశారు.46 ఏళ్ల తర్వాత అరంగేట్రం వన్డేలో సెంచరీ చేసిన విండీస్ క్రికెటర్‌గా జంగూ నిలిచాడు. గతంలో డెస్మండ్ హేన్స్ ఆ రికార్డు క్రియేట్ చేశాడు. 19 78 ఫిబ్రవరిలో హేన్స్ 136 బంతుల్లో 148 రన్స్ చేశాడు. జంగూ తన ఇన్నింగ్స్‌లో ఆరు ఫోర్లు, నాలుగు భారీ సిక్సర్లు బాదాడు. 86 పరుగులకు 4 వికెట్లు కోల్పోయిన దశలో కార్టీతో జత కలిసిన జంగూ అయిదో వికెట్‌కు 132 రన్స్ జోడించారు. ఆదివారం నుంచి రెండు జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానున్నది. ఫస్ట్ మ్యాచ్ సెయింట్ విన్సెంట్‌లో జరగనున్నది.

## పాకిస్థాన్ కోచ్‌గా జేసన్ గిలెస్పీ రాజీనామా.. తాత్కాలిక కోచ్‌గా అకిబ్ జావెద్




**లాహోర్:** పాకిస్థాన్ టెస్టు జట్టు కోచ్ పదవికి జేసన్ గిలెస్పీ రాజీనామా చేశారు. ఆ దేశానికి చెందిన మాజీ పేస్ బౌలర్ అకిబ్ జావెద్.. టెస్టులకు తాత్కాలిక కోచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఆస్ట్రేలియా మాజీ బౌలర్ గిలెస్పీ స్థానంలో జావెద్ విధులు నిర్వర్తించనున్నారు. దక్షిణాఫ్రికాతో జరిగే రెండు టెస్టులకు అకిబ్ జావెద్ కోచ్‌గా వ్యవహరించనున్నారు. డిసెంబర్ 26వ తేదీ నుంచి సౌతాఫ్రికాతో పాకిస్థాన్ తొలి టెస్టు ఆడనున్నది.వాస్తవానికి గిలెస్పీ కాంట్రాక్టు 2026 వరకు ఉన్నది. కానీ ఇటీవల పాకిస్థాన్ క్రికెట్ బోర్డు, గిలెస్పీ మధ్య సయోధ్య కుదరడం లేదు. టిమ్ నీల్సన్ కాంట్రాక్టును పొడిగించేందుకు పీసీబీ నిరాకరించింది. దీంతో గిలెస్పీ తప్పుకున్నట్లు స్పష్టమవుతోంది. గిలెస్పీ కంటే ముందు.. టెస్టు కోచ్‌గా ఉన్న గ్యారీ క్రిస్టన్ కూడా ఆ పోస్టు నుంచి తప్పుకున్నాడు. పాక్ క్రికెట్ బోర్డుతో వైరుధ్యాల కారణంగానే క్రిస్టన్ కూడా వైదొలిగాడు.అకిబ్ జావెద్‌ను సీనియర్ సెలెక్టర్‌గా నియమించడంతో.. పీసీబీతో పనిచేస్తున్న విదేశీ కోచ్‌లు ఒక్కొక్కరిగా తప్పుకుంటున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అల్లు అర్జున్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో వాడీవేడిగా వాదనలు.. తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ





తనపై నమోదైన కేసు కొట్టేయాలంటూ అల్లు అర్జున్ వేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. తొక్కిసలాట ఘటనలో తన క్లైంట్‌కు ఎలాంటి సంబంధం లేదని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదించారు. బెనిఫిట్ షోలకు సంబంధించిన సమాచారాన్ని ముందుగానే ఇచ్చామని తెలిపారు. దీంతో అక్నాలెడ్జ్‌మెంట్ తీసుకున్నారా..? అని కోర్టు ప్రశ్నించింది. బందోబస్తు కోసం డిసెంబర్ 2నే లేఖ రాసినట్లు అడ్వొకేట్ తెలిపారు. ఈమేరకు చిక్కడపల్లి ఏసీపీ సంతకం చేసిన కాపీని బన్ని తరఫు న్యాయవాది కోర్టుకు అందజేశారు.మరోవైపు ఈ కేసులో ఇప్పటిదాకా ఏడుగురిని అరెస్ట్ చేశామని, అల్లు అర్జున్‌ను కూడా రిమాండ్ చేశామని విచారణ సందర్భంగా జీపీ కోర్టుకు తెలిపారు. అల్లు అర్జున్‌కు క్వాష్ కానీ, బెయిల్ కానీ ఇవ్వొద్దని జీపీ వాదనలు వినిపించారు. అరెస్ట్ తర్వాత్ క్వాష్ ఎలా చేస్తారని ప్రశ్నించారు. దీనిపై కౌంటర్ దాఖలు చేస్తామని చెప్పారు. హీరో, హీరోయిన్లను థియేటర్‌కు పిలవొద్దని యాజమాన్యానికి పోలీసులు లేఖ రాసినట్లు కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. విచారణను సోమవారానికి వాయిదా వేయాలని కోరారు. ప్రస్తుతం హైకోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. హైకోర్టు తీర్పు వచ్చాకే నాంపల్లి కోర్టు రిమాండ్‌పై ఉంది.

# రేణుకాస్వామి హత్య కేసు.. కన్నడ నటుడు దర్శన్‌కు బిగ్ రిలీఫ్



రేణుకాస్వామి హత్యకేసులో పాపులర్ కన్నడ స్టార్ యాక్టర్ దర్శన్అతడి స్నేహితురాలు నటి పవిత్రగౌడతోపాటు 16 మందిని అరెస్ట్ చేయగా.. వీరంతా జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ కేసులో దర్శన్‌కు భారీ ఉపశమనం లభించింది. కర్ణాటక హైకోర్టు దర్శన్‌కు రెగ్యులర్ బెయిల్ మంజూర్ చేసింది. ఈ కేసులో దర్శన్‌తోపాటు పవిత్ర గౌడ సహా ఆరుగురికి బెయిల్ మంజూరు చేసింది.అక్టోబర్ 30న వెన్నెముక సర్జరీ నిమిత్తం దర్శన్‌కు హైకోర్టు ఆరు వారాలపాటు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈ మేరకు ప్రస్తుతం దర్శన్ బెయిల్‌పై బయట ఉన్నాడు. అయితే తాజాగా రెగ్యులర్ బెయిల్ ఇవ్వడంతో భారీ ఊరట లభించినట్లైంది.కేసు విచారణ.. వివరాలు..తన స్నేహితురాలు పవిత్ర గౌడకు సంబంధించిన అసభ్యకర ఫొటోలు పంపించాడన్న ఆరోపణల్లో రేణుకాస్వామిని బెంగళూరుకు 250 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిత్రదుర్గకు తీసుకెళ్లి దర్శన్ అండ్ టీం దారుణంగా హత్య (2024 జూన్ 8న) చేసిందని పోలీసుల విచారణలో తేలింది. పవిత్ర గౌడకు అసభ్యకరమైన సందేశాలు పంపాడన్న కారణంతో రేణుకా స్వామిని దారుణంగా కొట్టి, కరెంటు షాక్‌లు కొట్టినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. శరీరంపై అనేక గాయాలను కూడా గుర్తించారు.

హత్య అనంతరం రేణుకా స్వామి మృతదేహాన్ని కామాక్షి పాల్య పీఎస్ పరిధిలోని సుమనహల్లి రోడ్ సైడ్ డంప్‌లో పడేశారు. మృతదేహాన్ని చూసిన ఓ సెక్యూరిటీ గార్డ్ పోలీసులకు సమాచారమందించారు.

రేణుకాస్వామితల,ముఖం, డెడ్‌బాడీపై గాయాలు గుర్తించారు. మొత్తం 3,991 పేజీలతో ఉన్న ఛార్జిషీట్‌లో ఏ1గా హీరోయిన్ పవిత్ర గౌడ, ఏ2గా హీరో దర్శన్ పేర్లను పేర్కొన్నారు.

# అల్లు అర్జున్‌కు బెయిలా? జైలా..? నాంపల్లి కోర్టుకు పుష్పరాజ్..!



టాలీవుడ్ స్టార్ నటుడు అల్లు అర్జున్‌ను పోలీసులు నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట వ్యవహారంలో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అనంతరం తర్వాత గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి నాంపల్లి కోర్టుకు తరలించారు. నటుడిని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. ప్రస్తుతం కేసుపై మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. ఇప్పటికే అల్లు అర్జున్‌ను అరెస్ట్‌ని సవాల్ చేస్తూ హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఇంతకు ముందే క్వాష్ పిటిషన్ దాఖలు చేశామని, దీన్ని అత్యవసరంగా విచారించాలని అల్లు అర్జున్ తరఫు న్యాయవాదులు కోరారు. అయితే, మధ్యాహ్నం చెబితే ఎలా? అంటూ హైకోర్టు పిటిషన్‌ను అత్యవసరంగా విచారించేందుకు నిరాకరించింది. విచారణను సాయంత్రం 4 గంటలకు వాయిదా వేసింది.ప్రస్తుతం అల్లు అర్జున్ అరెస్ట్ వ్యవహారం సర్వత్రా చర్చ సాగుతున్నది. ఆయనకు కోర్టు బెయిల్ ఇస్తుందా? లేదా? జైలుకు వెళ్లాల్సి వస్తుందా? మరికొద్ది సేపట్లో తేలనున్నది. ఈ నెల 4న ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని సంధ్య థియేటర్‌లో పుష్ప-2 బెనిఫిట్ షో సందర్భంగా వచ్చారు. ఆ సమయంలోనే ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది. ఈ క్రమంలో రేవతి అనే మహిళ మృతి చెందింది. ఆమె కుమారుడు గాయాలకు గురయ్యాడు. ఘటనలో మృతురాలి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు అల్లు అర్జున్‌తోపాటు పలువురిపై కేసులు నమోదు చేశారు. ఇప్పటికే ఈ వ్యవహారంలో ముగ్గురిని అరెస్టు చేశారు. అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారు. అల్లు అర్జున్‌పై బీఎన్ఎస్ 118 (1), బీఎన్ఎస్ 105, రెడ్‌విత్ 3/5 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే.

# మోహన్ బాబుకు షాక్.. ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా.!



టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబు తెలంగాణ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. జల్‌పల్లిలో ఉన్న తన నివాసంలో జర్నలిస్టుపై దాడి ఘటనకు సంబంధించి ఆయనపై పహాడీ షరీఫ్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో మొదట మోహన్ బాబుపై 118(1) బీఎన్ఎస్ సెక్షన్ కింద కేసు నమోదయ్యింది. అనంతరం లీగల్ ఒపీనియన్ తీసుకున్న పహాడీ షరీఫ్ పోలీసులు గురువారం నాడు 109 సెక్షన్ కింద హత్యాయత్నం కేసు కూడా నమోదు చేశారు.అయితే ఈ కేసుకు సంబంధించి హైకోర్టులో మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేసిన విషయం తెలిసిందే. పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా ఆదేశాలు ఇవ్వాలని ఈ పిటిషన్‌లో పేర్కొన్నాడు. కాగా.. ఈ పిటిషన్‌ను నేడు విచారించిన ధర్మాసనం పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా, అరెస్టు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలన్న మోహన్ బాబు అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. అలాగే ఈ పిటిషన్‌కు సంబంధించి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

# సడెన్‌గా ఓటీటీలోకి వచ్చిన లేటెస్ట్ తెలుగు యాక్షన్ థ్రిల్లర్ మూవీ నాలుగు భాషల్లో స్ట్రీమింగ్

విశ్వక్‌సేన్ మెకానిక్ రాకీ మూవీ సడెన్‌గా ఓటీటీలోకి వచ్చింది. ఎలాంటి ముందస్తు అనౌన్స్‌మెంట్ లేకుండా శుక్రవారం నుంచి ఈ యాక్షన్ థ్రిల్లర్ మూవీ అమెజాన్ ప్రైమ్ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ఈ మూవీ రిలీజైంది. నవంబర్ 22న థియేటర్లలో రిలీజైన ఈ మూవీ సరిగ్గా ఇరవై రోజుల్లోనే ఓటీటీలోకి రావడం ఆసక్తికరంగా మారింది.మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్...మెకానిక్ రాకీ మూవీలో విశ్వక్‌సేన్‌కు జోడీగా మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించింది. సర్‌ప్రైజింగ్ రోల్‌లో శ్రద్ధా శ్రీనాథ్ కనిపించింది. ఈ మూవీతో రవితేజ ముళ్లపూడి డైరెక్టర్‌గా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఈ మూవీలో నరేష్, సునీల్, హైపర్ ఆది కీలక పాత్రల్లో కనిపించారు. ఎస్ఆర్‌టీ బ్యానర్‌పై రామ్ తాళ్లూరి ప్రొడ్యూస్ చేసిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద యావరేజ్‌గా నిలిచింది.రాకీ లైఫ్‌లోకి ఇద్దరు అమ్మాయిలు...బీటెక్‌ను అనుకోకుండా మధ్యలోనే ఆపేస్తాడు రాకేష్ అలియాస్



రాకీ (విశ్వక్‌సేన్) . మలక్‌పేటలో తండ్రి (నరేష్) నిర్వహించే ఆర్‌కే గ్యారేజెస్‌లో మెకానిక్‌గా పనిచేస్తూనే డ్రైవింగ్ పాఠాలు నేర్పుతుంటాడు. రాకీ గ్యారేజీ స్థలాన్ని రంకిరెడ్డి (సునీల్) అనే రౌడీ ఆక్రమించుకోవాలని చూస్తాడు.రంకిరెడ్డి నుంచి తన స్థలాన్ని కాపాడుకోవడానికి రాకీకి యాభై లక్షలు కావాల్సివస్తుంది. అదే టైమ్‌లో రాకీ లైఫ్‌లోకి మాయ (శ్రద్ధా శ్రీనాథ్) తో పాటు కాలేజీ రోజుల్లో అతడిని ప్రేమించినప్రియ (మీనాక్షి చౌదరి) ఎంట్రీ ఇస్తారు. వారిద్దరి రాకతో రాకీ జీవితం ఎలాంటి మలుపులు తిరిగింది?ప్రియకు రాకీ దూరమవ్వడానికి కారణం ఏమిటి? రాకీకి దక్కాల్సిన ఓ ఇన్సూరెన్స్ సొమ్ములో నామినీగా మరొకరు పేరు ఎందుకు ఉంది? ఆ పాలసీ ఎవరిది? రాకీ జీవితంలోకి మాయ ఎందుకొచ్చింది?రంకిరెడ్డి నుంచి తన గ్యారేజీని రాకీ కాపాడుకున్నాడా? లేదా? అన్నదే ఈ మూవీ కథ.మూడు సినిమాలు...


ఈ ఏడాది మెకానిక్ రాకీతో పాటు గామి, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలు చేశాడు విశ్వక్‌సేన్. గామి బాక్సాఫీస్ వద్ద చక్కటి వసూళ్లను రాబట్టగా...గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి, మెకానిక్ రాకీ యావరేజ్‌గా నిలిచాయి.ప్రస్తుతం లైలా, ఫంకీ సినిమాలు చేస్తోన్నాడు విశ్వక్ సేన్. వచ్చే ఏడాది ఈ రెండు సినిమాలు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. బాలకృష్ణ డాకు మహారాజ్‌లో విశ్వక్‌సేన్ గెస్ట్ రోల్‌లో నటించినట్లు ప్రచారం జరుగుతోంది.

# రెజీనా కసాండ్రా బర్త్ డే స్పెషల్.. సన్నీడియోల్ టీం జాట్




బాలీవుడ్ స్టార్ యాక్టర్ సన్నీడియోల్ హీరోగా నటిస్తోన్న చిత్రం జాట్ టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వం వహిస్తున్నాడు. ఎస్‌డీజీఎం రాబోతున్న ఈ చిత్రానని మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.ఈ చిత్రంలో రెజీనా కసాంద్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ఇవాళ పుట్టినరోజు జరుపుకుంటున్న రెజీనాకు శుభాకాంక్షలు తెలియజేశారు మేకర్స్. ఆకుపచ్చ ఫ్లోరల్ డిజైన్ చీరలో చిరునవ్వులు చిందిస్తున్న రెజీనాలుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే మాస్ ఫీస్ట్ లోడింగ్ అంటూ లాంచ్ చేసిన టీజర్ స్టన్నింగ్ యాక్షన్ పార్ట్‌తో సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. ఈ చిత్రంలో బీటౌన్ స్టార్ యాక్టర్ రణ్‌దీప్ హుడా విలన్‌గా నటిస్తున్నాడు.ఈ చిత్రానికి టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ సినిమాకు రిషి పంజాబి సినిమాటోగ్రాఫర్ కాగా.. అవినాష్ కొల్ల ప్రొడక్షన్ డిజైనర్. ఈ సినిమాతో గోపీచంద్ మలినేని బీటౌన్ డెబ్యూ ఇస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.

# వెంకటేశ్ బర్త్ డే స్పెషల్.. ఇంప్రెసివ్‌గా సంక్రాంతికి వస్తున్నాం మీను సాంగ్ ప్రోమో



క్లాస్, మాస్, కామెడీ, ఫ్యామిలీ.. ఇలా అన్ని జోనర్లలో సినిమాలు చేస్తూ కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్ తనదైన కామిక్ స్టైల్ ఆఫ్ యాక్షన్‌తో ఎంటర్‌టైన్ చేసే వెంకీమామ పుట్టినరోజు నేడు.ఈ సందర్భంగా ఇండస్ట్రీ ప్రముఖులు, అభిమానులు, మూవీ లవర్స్, ఫాలోవర్లు వెంకీ మామకు బర్త్ డే విషెస్ తెలియజేస్తున్నారు. తాజాగా అనిల్ రావిపూడి టీం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ సంక్రాంతికి వస్తున్నాం నుంచి మీను సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. మీనాక్షి చౌదరి గురించి ఈ పాట ఉండబోతున్నట్టు ప్రోమో చెబుతోంది. సాంగ్‌లో వెంకీ పోలీసాఫీసర్‌గా సూపర్ స్టైలిష్‌గా కనిపిస్తూ ఘర్షణ సినిమాను మరోసారి గుర్తుకు తెస్తున్నాడు.ఇప్పటికే గోదారి గట్టు మీద రామసిలకవే.. ఓ.. గోరింటాకెట్టుకున్న సందమామవే అంటూ సాగే ఫస్ట్ సింగిల్‌కు నెట్టింట సూపర్ రెస్పాన్స్ వస్తోంది. భాస్కర భట్ల రాసిన ఈ పాటను రమణ గోగుల, మధుప్రియ పాడగా.. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించాడు.ఈ మూవీ 2025 సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రంలో పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే, కోలీవుడ్ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ట్రయాంగిల్ క్రైమ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861